# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.


పాఠకులకు

ఉగాది మరియు శ్రీరామ నవమి

శుభాకాంక్షలు



హనుమత్సమేత సీతాలక్ష్మణసహిత శ్రీ రామచంద్రమూర్తికి
త్యాగరాజానుగ్రహ వందేహం॥

BEST WISHES FOR UGADI & SRI RAMA NAVAMI TO OUR READERS

[redacted]

Bulk Rate
US Postage
[redacted]

APRIL 1998

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

**On other days by appointment only**

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

***On Other Days By Appointment Only***




~~1096~~/~~997~~ 0198/1298

## From the President

**April 1998**

నమస్తే.

మార్చి 21వ తేదీన త్రిమూర్తిదినోత్సవం దైవసన్నిధిలో దిగ్విజయంగా జరిగింది. దాదాపు 400 మంది సంగీతప్రియులు విచ్చేశారు. అందరికీ సరిపడేలా భోజనం సమకూర్చడంలో సాయపడినవారికీ, వండిన తల్లులందరికీ తె.క.స. కృతజ్ఞతలు తెల్పుచున్నది. వచ్చినవాళ్ళల్లో సగం శాతం కార్యక్రమం మొదటినుంచీ తుదివరకు వుండడం విశేషమే. ముఖ్యంగా 10-12 మంది తెలుగు యువతరం రావడం హర్షించదగ్గవిషయం. ఆనాడు శారదాదేవి ముద్దుబిడ్డ మన సీమంతినిగారు ఆర్ద్రత మార్దవం సమంగా మేళవించి అపూర్వంగా గానం చేశారు.

రానున్న తె.క.స. కార్యక్రమములలో "పెళ్ళిపందిరి" కి స్థానం ఇవ్వవలసిందిగా కొంతమంది కోరుతున్నారు. ఇది సముచితమే కానీ, దీనివలన రాగల పరిణామాల గురించి కార్యవర్గం చర్చలు జరుపుతున్నది. ఈ విషయమై మీ అందరి అభిప్రాయం కూడా తెలియజేయగలరు. ఉగాది కార్యక్రమం చూడవచ్చినవారందరూ కూడ మీ అభిప్రాయములను తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

ఈ నెల సారస్వత సమూహం ఏప్రిల్ 25వ తేదీన వేమూరి రామనాథం గారింట 4 గంటలకు సమావేశం కానున్నది. సాహిత్యాభిమానులందరూ ఆహ్వానితులే!

*నవతకూ, యువతకూ ఓ కవిత -*
*యువతరం - ఓ నవతరం // భావావేశ పూరితం భావి తరం*
*తరం తరం - నిరంతరం // అంతరం సమానాంతరం*
*అర్థరహిత మభ్యంతరం // మధ్యంతరమే మరి గత్యంతరం*

Janani Krishna
President, TFAS

### Entree Donation: A Major Problem??

Several people commented that the entree donation for TFAS functions is expensive. Here is a typical breakdown of expenses for any given program.

| | |
|---|---|
| Venue Reservation: | $1400.00 |
| Audio System Rental: | $ 375.00 |
| Printing Of Flyers and Postage | $ 225.00 |
| Tickets printing etc. | $ 100.00 |
| Coffee & Paper Products | $ 200.00 |
| Total | $2300.00 + |

With an average attendance of about 400 persons we have to charge a minimum of $5.75 per person to take care of the above expenses. **Food is Extra.** We cannot get any caterer for less than $5.00/head. A minimum of $10.75/per person is required for the total expenses. If less number of people attend, the expenses per head goes up. There are terrible shortage of food volunteers. Please think about it and respond...... Janani.

Andhra Jyothi Group of Magazines are going Internet. You can access them at URL add.
**www: andhrajyoti.com**

**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 Taylor Run, Holmdel, NJ 07733
(732) 957-0404
తెలుగు కళా సమితి

### MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________

ADDRESS: __________
Number Street Apartment No.
City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Rao P. Potharlanka, 30 Conduit Street, Succusaunna, NJ 07876.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

### MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. *US post office do not redirect bulk mail.* When it is returned to us, it costs $0.50 each time. *Please send us your new address everytime you move promptly.*

Effective Date: __________

Name: __________

**New Adress**: Street: __________

City, State, Zip: __________

Phone & E -Mail: __________

**Old Address**: Street: __________

City, State, Zip: __________

Mail to: TFAS, C/O Murali Kolli, 23 Sagamore Av. Suffern, NY 10901. **Your cooperation is well appreciated.**

**Board of Trustees**
**1998 & 1999**

*President*
Dr. Mrs. Janani K. Krishna
10 Taylor Run
Holmdel, NJ 07733
P: (732) 957-0404
F: (732) 264-1102
sjkbkrish@worldnet.att.net

*Vice President*
Dr. Rama K. Narra
P: (732) 828-8268
F: (732) 828-9222
narrark@aol.com

*Secretary*
Dr. K. Srinivas Rao
76-22, 265th St.
New Hyde Park, NY 11040
P: (718) 347-9070
F: (718) 343-3429
rao@lij.edu

*Treasurer*
Mr. Rao. P. Potharlanka
P: (973) 927-5605
rao@nac.net

**Committees**

*Annual Events*
Dr. Satyam M. Upadrashta
P: (732) 329-0908
satyam_m._upadrashta
@ccmail.bms.com

*Membership Services*
Dr. Murali R. Kolli
P: (914) 357-1196
mrkolli@aol.com

*Special Programs*
Mr. Dwarkanath Polepalle
P: (718) 969-4460

*Community Affairs:*
Mrs. Seetha Avatapalli
P: (609) 275-2802

*Youth Affairs:*
Dr. Prem Nandiwada
P: (732) 536-6375

***Advisor:***
Mr. Venkaiah Dama
P: (718) 762-7173
F: (718) 359-7384

***Year 2001 Coordinator***
Dr.Rama K. Jonnada
P: (973) 267-1764
F: (973) 455-0874

# తెలుగు జ్యోతి

**********************************
సంపుటి: 15 ఏప్రిల్ 1998 సంచిక: 4
**********************************

**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**10 Taylor Run, Holmdel, NJ 07733**

తెలుగు కళా సమితి

**Editor, Telugu Jyothi**
Dr.Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (732) 463-0876
F: (732) 463-1221
Kidambi1@aol.com

**Associate Editor**
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (973) 334-4586
F: (973) 334-9086
murtypbhavaraju
@worldnet.att.net

***Telugu Jyothi Committee:***
Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr. Bose Bethanapalli, Mrs. Bharati Bhavaraju, Mr. Ramakrishna Chalikonda, Dr. Janani Krishna, Mrs. Suprabha Pavuluri, Mr. Diwakar Peri, Mr. Raghava Ponnaluri, Mr.Rao Potharlanka, Mrs.Prabha Raghunath, Dr. D. Srinivasa Rao, Dr.K.Srinivasa Rao, Dr. K.V. Rao, Dr. P. Venugopala Rao, Mr. U. Anantha Sudhakar, Dr. Sathyam Upadrashta.

## మామాట

మళ్ళీ ఒక ఉగాది వచ్చింది. మళ్ళీ జీవితం వేపపూవు పచ్చడిలాగ ఉప్పు, పులుపు, కారం, తీపి, వగరు, చేదు కలిసిన ఆరు రుచుల మిశ్రమం. మళ్ళీ ఒడుదుడుకులు, ఉద్యోగవిధులు, కుటుంబ వ్యవహారాలు వగైరాలేగాక ఆరోగ్యాలు కూడా జాగ్రత్తగా చూసుకోవాలి. వీటికితోడు తె.క.స ఉగాది సంరంభాలు, దీపావళి ఉత్సవాలు, వనవిహారాలు, నృత్యసంగీతకార్యక్రమాలు, పాఠశాలల్లో పీటీఏ సమావేశాలు, క్రీడలు, ఆటలు – వీటికని పిల్లలకని కారు ఛోదకం. పైవన్నీ మన కర్తృత్వంలో ఉన్నవి. అయితే మన ప్రమేయంలేకుండా మనల్ని నడిపించే అతీతశక్తి మరొకటున్నది. అది మనకు కనపడకుండా మనలను నడిపిస్తుంది కాబట్టి దానిని గుప్పెట్లో పెట్టుకోవడమెలా అనేది ప్రశ్న. ప్రత్యక్షంగా మనకు కనపడదు కాబట్టి, పరోక్షంగా ఎన్నో యేళ్ళ పదుగురి అనుభవాలను బట్టి దాని ఆకారాన్ని, కదలికలను అంచనా వేసుకొని జీవన విధానాలను రూపొందించుకోవచ్చు. మనిషికో పరిధి నేర్పాటుచేసే స్మృతే సంస్కృతి. సంస్కృతిలో యిమిడివున్నవి వేషము, భాష, పలుకు, నృత్యము, గీతము, పార్శ్యము, నడవడిక. పదిమంది మనుషు లొకచోట చేరితే అది సంఘం. అంటే సంఘంలో ఉండాలంటే సంస్కృతిని పాటించాలి. సంస్కృతిని మరచిపోవడమంటే దారం తెగిన గాలిపటంలా అతీతశక్తుల వలయంలో చిక్కుకోవడమన్నమాట. సమసిపోవడమన్నమాట.

ఈ సంచికలో అమెరికాలో తెలుగుభాష ఎలా నేర్చుకోవాలని గవరసాన సత్యనారాయణగారు గొప్పగా వ్రాశారు. మరి కార్యాచరణో! ....చూద్దాం. ఇందిరాదేవి గారు ఆరు పేజీల నాటికలో, నవీనాంధ్రలోకంలోనీ నాయికలనందర్నీ రప్పించి, గత వంద యాభై సంవత్సరాల తెలుగు సంఘంలో వచ్చిన, తెచ్చిన మార్పులను ఉన్నతంగా చిత్రించారు. మన చరిత్రను తెలుసుకోవడం వల్ల మన సంస్కృతి అర్థమవుతుంది. ఇవన్నీ పుస్తకాలు (ముఖ్యంగా తెలుగుజ్యోతి.....హా!హా!హా!☺☺☺) చదవడం వల్ల తెలుస్తుందని దూసి ధర్మారావుగారన్నారు. వీటన్నిటితోపాటు పర్యావరణ రక్షణకూడా సంస్కృతిలో భాగమని వేమూరి రామనాథం గారంటున్నారు. మరి మీరేమంటారు?

ఇట్లు తమనేస్తం........ కిడాంబి రఘునాథ్.

## విషయసూచిక

From thePresident & Application Form ........ 3
మామాట ........ 4
ఉగాది కార్యక్రమం ........ 5
సంగీతమూర్తిత్రయ దినోత్సవం..... సమీక్ష ........ 7
ఉగాది..... మల్లాది మంగతాయారు ........ 7
ఇలనాటి కలికి ఉత్తర...గేయం..... సాయిలక్ష్మి ........ 8
బహుధాన్య.....పద్యకవిత... వేమూరి వెంకటరామనాథం ........ 9
బహుధాన్యలక్ష్మి.... పాట... చల్లా సత్యవతి ........ 9
స్వార్థపరుడు..... గేయం..... రాజ్యలక్ష్మి రంగారావు ........ 9
నైరూప్యం..... గేయం..... శారదాపూర్ణ శొంఠి ........ 9
20 questions of the month... Bharati Kalasapudi ........ 11
శిక్ష..... బహుమతి కథ... పంతుల విజయలక్ష్మి ........ 13-15
Messenger.... Poem... Markandeswara Rao ........ 15
నవలా దర్పణం... సాహిత్యరూపకం... ఒగేటి ఇందిరాదేవి ........ 16-21
పుస్తకాలు..... గేయం..... దూసి ధర్మారావు ........ 25
మెఱుపులు..... వేమూరి వేంకటరామనాథం ........ 27-29
New Year Glow ... Poem... Bulusu Laxman ........ 29
డిసిప్లిన్.... కథ... రాధికా నోరి ........ 31 – 33
ఇల్లాలు.... పద్యకవిత...... శేషం సుప్రసన్నాచార్యులు ........ 33
అమెరికాలో తెలుగు .... వ్యాసం... గవరసాన సత్యనారాయణ ........ 35 – 37
ఉత్తరాలు ........ 37
సినిమాలో స్త్రీ పాత్రలు.. బహుమతి వ్యాసం... దంతాల పెల్లి ఉమాలక్ష్మి... 38
ఈ శతాబ్దపు సంగీత సామ్రాజ్ఞి... దూసి ధర్మారావు ........ 39
Matrimonials ........ 40
Yaksha ... Quiz.... Sai Sivanand Tunuguntla ........ 40
పడతి... గేయం.... సుప్రభ ........ 41
Spring... Poem... Suprabha ........ 41
Answers to 20 Questions ........ 42

Inside full page: $300; Half Page: $175; Quarter Page: $100; Business Card: $50 per year. Please call the editor for cover page ads. Our year is usually from January to December, but we can prorate the rates for part year.

******************************************

The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.

******************************************

We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

******************************************

తెలుగు కళా సమితి

సమర్పించు

బహుధాన్య ఉగాది ఉత్సవం

ఏప్రిల్ 04, 1998, శనివారం

న్యూబ్రన్స్విక్ ఉన్నత పాఠశాల,

1125 లివింగ్‌స్టన్ అవెన్యూ, న్యూబ్రన్స్విక్, న్యూజెర్సీ 08901

విందు

*సాయంత్రం 05.00 నుండి 06.15 వరకు ఠంఛనుగా*

కార్యక్రమం

*సాయంత్రం 06.30 గంటలకు ఠంఛనుగా*

కార్యక్రమ సంధాతలు – చి. కాశీనాధుని శంకర్, శ్రీమతి పురాణం ప్రభ

- ఆహ్వానము – డా. ఉపద్రష్ట సత్యం
- చతుర్వేద శాంతి పఠనం – చి. కాశీనాధుని శ్రీకర్, చి. కాశీనాధుని శంకర్
- నృత్యం – కుమారిలు గరిమెళ్ళ మనస్విని, అషిక మెహతా, పల్లతుమడమ్ లిజ్‌బెత్, పల్లతుమడమ్ నిజ్‌మెరీ
  నృత్య నిర్దేశకత్వం – శ్రీమతి బీనా మీనన్
- లలిత సంగీతం – డా. శ్రీకొండ శాస్త్రి
- జానపదనృత్యం – కుమారిలు ప్రీతిక రావ్, కొల్లూరి రంజిత్, జొన్నలగడ్డ అజంత, పాలిత్ ప్రియ, రీనా రావ్, దీపిక రావ్, కొల్లూరి సంగీత్
  నృత్య నిర్దేశకత్వం – శ్రీమతి దేవులపల్లి సుధ
- లలిత సంగీతం – డా. బండ్లమూడి లక్ష్మి
- భరతనాట్యం – కుమారిలు సుమిత్ర మటాయ్, ఆతి రేణుక, భావిక కపాడియా, గజ్జర్ సీమ
  నృత్య నిర్దేశకత్వం – శ్రీమతి సుధ దేవులపల్లి
- లలిత సంగీతం – డా. శ్రీకొండ శాస్త్రి
- కూచిపూడి నృత్యం – కుమారిలు మానికొండ కారుణ్య, అక్కపెద్ది శిరీష, పమిడిముక్కల గీత
  నృత్య నిర్దేశకత్వం – శ్రీమతి ఇందిర శ్రీరామ్
- తెలుగు కళాసమితి చే స్థానిక ప్రతిభావంతుల పురస్కారం – డా. జొన్నాడ రామకృష్ణ చే
- తె.క.స. ట్రస్టీల పరిచయం
- లలిత సంగీతం – డా. బండ్లమూడి లక్ష్మి
- భరతనాట్యం – కుమారి పల్లవి మూర్తి
- పద్యపఠనం – డా. వేమూరి వేంకట రామనాధం
- సితార్‌వాయిద్యం – శ్రీ గోటూరు రఘు
  తబల – శ్రీ పెమ్మరాజు రామ్
- వందనసమర్పణ – డా. కే. శ్రీనివాసరావు
- నాటిక – "కలహాల కాపురం"
  రచన – శ్రీ శుకమంచి కోటేశ్వరరావు
  నాటికీకరణ – డా. జనని కృష్ణ
  నటీనటవర్గం – శ్రీ చిట్టి శర్మ, శ్రీ చిలుముల శాంతి కుమార్ శ్రీమతి మంజు భార్గవ
- జాతీయగీతం
- కార్యక్రమ ముగింపు

లాజిస్టిక్ కంప్యూటర్ శిక్షణాకేంద్రం వారి సౌజన్యంతో

# Telugu Fine Arts Society

**presents**

## Bahudhanya Ugadi Celebrations

APRIL 04, 1998, SATURDAY

NEW BRUNSWICK HIGH SCHOOL

1125 LIVINGSTON AVE. NEW BRUNSWICK, NJ 08901

Dinner

***05.00 PM to 06.15 PM Sharp***

Program

***Starts at 06.30 PM Sharp***

MCs - Ms. Prabha Puranam and Mr. Sankar Kasinadhuni

- **Welcome:** Dr. Satyam Upadrashta
- **Invocation: Vedic Rendering:** Masters Srikar & Sankar Kasinadhuni
- **Dance:** Ms.Manaswini Garimella, Ms. Ashika Mehta, Ms. Lizbeth Pallathumadom, Ms. Nizmary Pallathumadom
  **Choreography:** Ms. Bina Menon
- **Light Music:** Dr. Sastry Srikonda
- **Folk Dance:** Ms. Preethika Rao, Ms. Ranjith Kolluri, Ms. Ajantha Jonnalagadda, Ms. Priya Palit, Ms. Reena Rao, Ms. Deepika Rao & Ms. Sangeeth Kolluri
  **Directed by :** Ms. Sudha Devulapalli
- **Light Music:** Dr. Lakshmi Bandlamudi
- **Dance: Bharatanatyam Style**
  Ms. Sumitra Mattai, Ms. Renuka Ati, Ms. Bhavika Kapadia., Ms. Seema Gajjar
  **Choreography:** Ms. Sudha Devulapalli
- **Light Music:** Dr. Sastry Srikonda
- **Dance: Kuchipudi Style**
  Ms. Karunya Manikonda, Ms. Sirisha Akkapeddi, Ms. Geeta Pamidimukkala
  **Choreography:** Ms. Indira Sreeram
- **TFAS Recognition of a Community Member** by Dr. Rama K. Jonnada
- **Introduction of TFAS Board of Trustees**
- **Light Music:** Dr. Lakshmi Bandlamudi
- **Dance: Bharatanatyam:** Ms. Pallavi Moorthy
- **Poetry Recital:** Dr. V. V. Ramanadham
- **Sitar:** Mr. Raghu Goturu
  **Tabla:** Mr. Ram Pemmaraju
- **Vote of Thanks:** Dr. K. Srinivasa Rao
- **Drama: "Kalahaala Kaapuram"**
  **Written by:** Mr. Sukamanchi Koteswara Rao,
  **Dramatization:** Dr. Janani Krishna
  **Cast:** Mr. Sarma Chitti, Mr. Shanthi Kumar Chilumula, Ms. Manju Bhargava
- **National Anthem**
- **End of Program**

**Sponsored by: Logistic Computer Training**



Sri Venkateswara

# Hindu Temple and Cultural Society Of USA, Inc.
## Sri Venkateswara Temple (Balaji Mandir)
## & Community Center

780 Old Farm Road, Bridgewater, NJ 08807
Telephone: **(908) 725-4477**



Sri Venkateswara

Inauguration of the newly built traditional temple in Bridgewater, New Jersey. Participate in this once in a life-time event

**Maha Kumbhabhishekam Celebrations (Vigraha Pratisthapana of all Deities)**

**Tuesday June 2 to Sunday June 7, 1998**

***Under the guidance of*** : His Holiness Sri Sri Sri Tridandi Chinna Srimannarayana Ramanuja Jeeyar Swamiji, Agama Vidwan Sri Muthukrishna Gurukkal and Sri Ganapati Sthapati - India

| | *Program =>* | Sri Venkateswara & Parivar | Sri Siva & Parivar |
|---|---|---|---|
| June 2 TUE | 4:30 PM | Vishwaksena Puja,<br>Kalasa Sthapanam | |
| June 3 WED | 6:00 AM<br>4:30 PM | Raksha Bandanam, Agni Pathistha<br>Adi Vasa Homam, Jaladi Vasam | Vigneswara Puja, Ganapati Homam<br>Nayanonmeelanam, Dasa Darshanam |
| June 4 THU | 6:00 AM<br>4:30 PM | Pradhana Murti Homam, Ksheeradi Vasam<br>Pradhana Devata Homam, Dhanyadi Vasam | Navagraha Homam, Jaladi Vasam<br>Vastu Shanti, Dhanyadi Vasam |
| June 5 FRI | 6:00 AM<br>4:30 PM<br>7:00 PM | Mangalaasasanam, Karmanga Snapanam<br>Shanti/Sudarshana/Pancha Sukta Homams<br>*Cultural:* Ustad Imrat Khan Sitar | Teertha Sangrahanam, Alankaram<br>Kalasa Sthapanam, 1st Kala Puja |
| June 6 SAT | 6:00 AM<br>4:30 PM<br>7:30 PM | Pradhana Devata & other Homams<br>Sayanadi Vasam, Vastu Homam<br>*Cultural:* **Srinivasa Kalyanam**: Kuchipudi Dance Ballet - Vempati Chinna Satyam Troupe | 2nd Kala Puja, Moola Mantradi Homam<br>Sayanadi Vasam, 3rd Kala Puja, Homam,<br>Sikhara Prathistha |
| June 7 SUN | 6:00 AM<br><br>**Muhurtham**<br>**8:35 - 9:00 AM**<br>4:00 PM<br>**6:00 PM** | Shodasa / Tattva Nyasa / Prana Prathistha<br>Homams, Kalasa, Yantra Prathistha<br>Prana Pratistha<br>**Maha Kumbhabhishekam** Puja & Prasadam<br>*Cultural:* Trichur Ramachndran Carnatic Vocal<br>**Dignitaries Reception** | Bimbha Suddhi, 4th Kala Puja, Visesha<br>Veda Mantradi Homam, Poornahuti<br>Moolasthana Pravesham<br>**Maha Kumbhabhishekam**, Puja & Prasadam |

**Directions:**
1. From NY City: Take GW Bridge or Lincoln/Holland Tunnel to NJTpk South. Take Exit 14 to 78W. Take Exit 29 to 287N. On 287 N take Exit 22A for 202/206S. Pass 4 lights and make a right on Old Farm Road. Temple is on the left.
2. From Route 80: Take 287S to Exit 22 (Pluckemin), at stop sign keep right and follow jug handle U turn to 202/206S. Pass 5 lights and turn right on Old Farm Road. Temple is on the left.
3. From PA & South Jersey: Take US 1N (or NJTpk North to Exit 10) to 287N. Take 22W. Take 202/206 N. Pass 4 lights and take left on Old Farm Road. Temple is on the left.

**Note: Remote Parking Only. Bus Transportation to the temple will be provided.**

**Deities include:** Venkateswara, Sri Devi, Bhu Devi, Maha Ganapati, Siva, Parvathi, Subrahmanya, Ayyappa, Satyanarayana, Durga Mata, Saraswathi, Mahalakshmi, Lakshmi Narayana, Radha Krishna, Sita, Rama, Lakshmana, Hanuman and Navagrahas

Mar 29 SUN Ugadi -Telugu/Kannada/Marati New Year
April 5 SUN Sri Rama Navami - Sita Rama Kalyanam
9-12 Religious; 2PM Variety Cultural Program
April 14 TUE Tamil New Year

| Temple Contact | Numbers: | |
|---|---|---|
| Administration: | Prasadarao Yarlagadda | 908-665-9685 |
| | Subbarao Vallabhaneni | 201-337-6283 |
| | Naidu Bonthu | 973-473-3978 |
| Religious: | S. Yegnasubramanian | 609-530-0299 |
| | S.S. Iyer | 732-238-1119 |
| Fund Raising: | Sreenath Kakarla | 732-940-4186 |
| Cultural: | Sankararao Polepalle | 732-264-7422 |
| Public Relations: | Krishna S. Vanguri | 732-249-5664 |
| Souvenir Ads: | Sekhar Vemparala | 201-288-0719 |
| Hospitality | M. Bhupathi | 732-494-4379 |

**HALL RENTAL:** HTCS facilities can be rented for weddings, private or cultural or community functions. Call Temple.

## సంగీత మూర్తి త్రయ దినోత్సవము – మార్చి 21, 1998

గత 15 సంవత్సరములనుండి క్రమం తప్పకుండా మన సంఘం నిర్వహిస్తున్నది ఈ సంప్రదాయ సంగీత ప్రభ. ఈ సంవత్సరం న్యూజెర్సీ వేంకటేశ్వరదేవాలయముతో కలిసి ఈ ఉత్సవం ఏర్పరచబడింది. దేవాలయపూజారి లక్ష్మీనారాయణ్ 8.40 సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తికి, సంగీత త్రిమూర్తులు సర్వశ్రీ త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితార్‌లకు నీరాజనంతో సభ ప్రారంభమైంది. దేవాలయం తరఫున శ్రీ మల్లెల రమణమూర్తి గారు సభికులనాహ్వానించారు. సుమారు 50 మంది కళాకారులు వేదిక మీద ముందుగా దీక్షితులవారి వాతాపి గణపతింభజేహం తోనూ, ఆ తరువాత త్యాగయ్య వారి పంచరత్నములు, జగదానందకారక, కనకనరుచిరా, సాధించెనే, దుడుకుగల, ఎందరో మహానుభావులతోనూ, ఆ తరువాత శ్యామశాస్త్రులవారి స్వరజతితోనూ బృందగానకీర్తనలతోనూ సభ పులకితమైంది. కార్యక్రమసంధాన కర్తలు కుమారి కల్లూరి పావని, శ్రీమతి కాచెర్లకోట నిర్మల గారలు ఆ రోజుటి నిబంధనలను, కార్యక్రమ విధానాన్ని వివరించి శ్రీమతి కళ్యాణి రమణి గాన బృందాన్ని త్యాగరాజులు ఉత్సవ సంప్రదాయకీర్తనలను పాడవలసిందిగా ఆహ్వానించారు. ఆ పైన కుమారిలు పోలేపల్లి లావణ్య మరియు పవిత్ర సుందర్, శ్రీమతి రంజని స్వామిబృందం (దీక్షతార్ కృతులు), కుమారి శ్వేత శ్రీనివాసన్, కుమారి అల్లాది శ్రేయ, శ్రీమతి పద్మ శ్రీనివాసన్ బృందం (శ్యామశాస్త్రి కీర్తనలు), శ్రీమతి సరోజా రామకృష్ణన్, శ్రీమతి ప్రభ రఘునాథ్ బృందం (త్యాగరాజుల దివ్యనామసంకీర్తనలు), శ్రీమతి భవాని ప్రకాశ్ బృందం (దీక్షితులు నవావర్ణ కీర్తనలు), శ్రీమతులు భాను రంగనాథన్, మైథిలి శ్రీనివాసన్, కొల్లూరి గిరిజ గారలు, కార్యక్రమములో పాల్గొన్నారు.

మధ్యాహ్నం ఒంటిగంటకు 44 మంది అన్నదాతలు, అన్నపూర్ణలు ఏర్పరిచిన మధ్యాహ్నపు విందులో సుమారు 375మంది పాల్గొన్నారు.

తరువాత ఒకటిన్నర గంటలకు శ్రీమతి శశి బలిజ (దీక్షితార్ కృతులు). శ్రీ పి.పి. కాంతన్, శ్రీమతి సరోజిని తనబాలసింగం బృందం (త్యాగరాజులవారి కీర్తనలు), శ్రీమతి కామేశ్వరి అనంతరామన్, శ్రీమతి రాజీ అనంతన్ బృందం (దీక్షితార్ కృతులు), శ్రీమతి వత్సలా రాజగోపాలన్ బృందం (శ్యామశాస్త్రి కృతులు), శ్రీమతి కౌతా సీమంతిని బృందం (త్యాగరాజ కృతులు)లతో బృందగాన కార్యక్రమం ముగిసింది. మొత్తం 125 మంది కళాకారులు ఇందులో పాల్గొన్నారు.

ఆ తరువాత మూడున్నరగంటలకు శ్రీమతి కౌతాసీమంతిని గారి గాత్ర కచ్చేరీ,– శ్రీ కే.యస్. మణి వాయులీనంపై, డా. సురేశ్ రామచంద్రన్ మృదంగంపై, శ్రీ కుమార్ కాంతన్ కంజీర పై సహకారం – ఎంతో సుమధురంగా జరిగింది.

అనంతరం శ్రీ తాతాచార్యులవారి ఆశీర్వచనంతో, వేంకటేశ్వరస్వామి దేవాలయ కమీటీ చైర్మన్ శ్రీ యార్లగడ్డ ప్రసాదరావు గారు కళాకారులను సత్కరించారు. తెలుగు కళాసమితి తరఫున ట్రస్టీ డా. ఉపద్రష్ట సత్యనారాయణమూర్తి వందన సమర్పణ గావించారు. శ్రీయుతులు చలికొండ రామకృష్ణ, అనంతరామన్, డా. తాడేపల్లి దాస్ గార్ల శబ్దనిర్వాకం బాగుందని ప్రశంసించారు.

ఆనవాయితీగా శ్రీమతి ప్రభ రఘునాథ్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ఈ ఉత్సవానికి 400 పైగా విచ్చేసిన ఆహూతులలో తెలుగువారు పదిశాతంకన్నా ఎక్కువలేకపోవడం శోచనీయమైన విషయం. 16–17 శతాబ్దులలో తంజావూరు ప్రాంతంలో తెలుగువారయిన త్యాగరాజస్వామి ఎన్నో వందల కృతులను సుమధుర తెలుగుభాషలో రచించారు. శ్రామశాస్త్రులు, ముత్తుస్వామి దీక్షితార్ తెలుగులోను , సంస్కృతములోనూ రచనలు గావించారు. వీటిని పరిరక్షించడం ప్రతి తెలుగువారి విధి. ఇటువంటి కార్యక్రమములకు హాజరై, మన ముందుతరములవారికి మన సంస్కృతిని విస్తరింపజేయడానికి పూనుకోవడం మన ధర్మం.......

.కి.ర.✿

## Ugadi - March 29, 1998

Ugadi is the beginning of a new year for Telugu Community. Our almanac is based on Lunar movement where as the western almanac is based on Solar movement. As such both the new yeardays do not coincide. The New Year begins when Sun approaches the "Mesha Rasi" or zodiac sign "Aries". We follow 60 year cycle and each year has a name beginning with Prabhava. This year the name is "Bahudhanya". Telugu Calendar has 12 months and the first month is called "Chaitram". Each month has two cycles based on the movement of the moon. The first fifteen days ending with the Full Moon Day is called "Suddha Paksham" and the second half is called "Shukla Paksham" which ends with New Moon Day. Each day of the cycle is given a name and the first day is "Padyami". Moon is associated with 27 star constellations and each day one star is closer to the moon. Each of these stars is given a name starting with "Ashwini". Therefore Ugadi day is: "Chaitra Suddha Padyami on which day the moon is closer to "Ashwini".

On the morning of Ugadi, we eat "Vepapuvvu Pachchadi" - a mixture of bitter flowers from Neem tree + brown Sugar + Sour Mangoes + hot pepper + etc. It signifies that life is mixed with several tastes with good and bad happenings and one should be ready to face each of them with wisdom, courage and patience.

On this day, people wish each other best wishes and visit temple along relatives and friends. After offering prayers to God, they listen to the forecasts - "Panchanga Sravanam" -. for the year, related by a priest or a guru.New ventures are started on this day. After enjoying a delicious meal, people attend several celebrations and poetic rendering meets.

## ఉగాది

### మల్లాది మంగతాయారు, Madras, India

ఏ సంవత్సరంలోనైనా తొలి(ఆది) రోజును 'సంవత్సరాది' అంటారు...అది పండుగ దినం...దానికే 'ఉగాది', 'యుగాది' అని కూడా పేర్లు. సంవత్సరంలో మొదటిరోజు శుభంగా సంతోషంగా గడిపినట్లయితే ఆ సంవత్సరమంతా శుభప్రదంగానే ఉంటుందని జనానికి నమ్మకముంది అందుకనే ఆ రోజు ఎంతో సంబరంగా పండుగ జరుపుకోవడం పరిపాటి.

సూర్యుడు మేషరాశిలో ప్రవేశించే రోజే 'సంవత్సరాది'. ప్రభవాది అరవై సంవత్సరాలున్నాయి కదా. వాటిలో మొదటినెల చైత్రం. చైత్ర శుద్ధపాడ్యమినే 'ఉగాది' అంటున్నాం. ఈ పాడ్యమి అశ్వినీ నక్షత్రంతో కూడి వుంటుంది.

ఉగాదినాడు వేకువనే లేచి తలంటి స్నానంచేసి క్రొత్తబట్టలు కట్టుకుని 'వేపపూవు పచ్చడి' తినాలి. దాన్నే ఉగాది పచ్చడి అంటారు.

మానవజీవితం మంచిచెడుల కూడలి. వచ్చిపోయే వైషమ్యాలకు ఆవేదన చెందకుండా, ఆ మంచి చెడుల మిశ్రమాన్ని సహనంతో అనుభవించాలన్న అంతరార్థాన్ని 'ఉగాది పచ్చడి' సూచనప్రాయంగా అందిస్తోంది. ఉప్పు, పులుపు, తీపి, కారం, చేదు, వగరు అనే ఆరు రుచుల్నీ నిత్య జీవితంలో హెచ్చుతగ్గులు పాటించక అభిమానంతో చవిచూచి నట్లే, మానవులంతా ఏ పొరపొచ్చాలు లేకుండా సమైక్యతాభావంతో జీవించాలని ఉగాదిపచ్చడి మనకిచ్చేసందేశం.

ఆవాళ ఇరుగుపొరుగు, హితులు, సన్నిహితులు, ఆప్తులు, ఆత్మీయులు అంతా సంతోషంగా పలకరించుకుంటారు. నూతనసంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటారు.క్రొత్తపనులు ప్రారంభిస్తారు. ఊళ్ళో పలు చోట్ల పండుగ సమావేశాలు, సమ్మేళనాలు, కవితా గోష్టులు, వేడుకలు జరుపుకుంటారు. పంచాంగశ్రవణానికి తప్పక హాజరవుతారు. ఆ యేడాది తమ రాశిఫలం ఎలావుందో– అంటే ఆదాయవ్యయాలు, లాభనష్టాలు, రాజపూజ్యావమానాలు వివరాలు వగైరాలు తెల్సుకునేందుకు ప్రతివారు ఉబలాటపడతారు.

******

## ఇలనాటి కలికి ఉత్తర

("బహుధాన్య" సంవత్సర ఉగాది గేయం)

ఉగాది తూగుటూయలలో ఊహాగానాంతో
ఊగుతున్నది ఇలనాటి కలికి ఉత్తర
వేచియున్నది ఈనాటి నాయకుల ఉత్తరీయములకు.
అలనాటి యుద్ధవీరులేమో వీరు విరాటమున, భారతమ్మున?"

ఇలనాటి భారత(దేశ)మును ముక్కలుగ జేసిరి ఉత్తరమున
అస్మదీయులు, తస్మదీయులని మహమ్మదీయులని,
దాక్షిణ్యములేని జయులు ఏలిరి దక్షిణమున
ద్రవిడజాతి విజయమ్మునకు తలవొంపుగ,
పాగాలలోనున్నవారు వీరులేరి పశ్చిమమున
జాగాకే పోరాడిరి బంగారు గోతినున్న బాంబులతో,
తలలు బోడో (డు) లేని తలపులు బోడులాయని ప్రాక్కున
బోడోలు జేసిరి సామీ అస్సామున తమ జాగా కే, తీసిపోక.
"అలనాటి యుద్ధవీరులేమో వీరు విరాటమున, భారతమ్మున?"

బారుల కూర్చుని నాయకులు పార్టీలు జేసిరి. మెడలులేగాక
తల "కోటి" పంచిపెట్టిరి పార్టీ పేరన.
వీరు లాంటి బిరుదులతో నాయకులు నక్సలైటుల, టెర్రరిస్టుల
బుర్రలిస్టులతో గలసి, ఇతరులకా బిరుదులు తగవని,
కాలుకాలుదువ్విరి, జుట్టుజుట్టు పట్టిరి జట్లుజట్లుగా.
చెమటలో తడిసిరి. సరిగంచు ఉత్తరీయములు దులిపిరి.
తమకంతో మెత్తగా తడిసినవాటితో గొంతులు కోసిరి.
దోచిరి ధనధాన్యాలను, తగులపెట్టిరి మడిమాన్యాలను,
అబ్బలను, అమ్మలను, అక్కలను చిన్నబుచ్చిరి.
భారతమ్మ కొంగున దాచలేక సిగ్గుతో చితికిపోయె. తలవొంచె.
"అలనాటి యుద్ధవీరులేమో వీరు విరాటమున, భారతమ్మున?"

ఇంటి దొంగ నీశ్వరుడైన పట్టలేరని,
పొరుగింటివారు జేరిరి పసిడి పొన్నుగర్రలతో,
బారులుగా బారులు, పిజ్జల గుడిసేలు చాలనె.
చిక్కనులే నాయకులని చికెను ఫ్రై, మెక(క్) డక్కులను,
మెక్కించిరి, పిచ్చెక్కించిరి, "రమ్మ"నె బాంబు స్టెన్‌గన్నులకై.
తోలుబొమ్మలుగ జేసి గన్నాటల, సినీ బొమ్మలతో
సందడి జేసిరి. కంపు(టర్) బొమ్మలతొ సృష్టించిరి
అర్థానందం. ఆరాటముగా, ఆత్రముగా,
తామసమున పంచుకొన్నరు, నంజుకొన్నరు వారితో
నాయకులు.
"అలనాటి యుద్ధవీరులేమో వీరు విరాటమున, భారతమ్మున?"

వేచియున్నది కలికి ఉత్తర ఉగాది ఊయలలో
భృహదన్నలకై, మహావీరులకై, మరియు కల్యాణవతారుడకై,
మలినమైన ఉత్తరీయములను, జ్ఞానసంద్రమున శుచిజేసి
భారతమ్మకు ధ్యానయోగమున కట్టబెట్టుటకు,
"బహుధాన్య" ధనరాసుల, జ్ఞానయోగలక్ష్మి నిలయమై వర్ధిల్ల.

-- "సాయిలక్ష్మి"

--West Chester, Ohio


Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

(732)
(~~908~~) 821-0873

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

## బహుధాన్య

ఏమమ్మ, అష్టలక్ష్ముల
లో ముద్దుల ధాన్యలక్ష్మిలో గల తళుకుల్
నీ మోముకద్ది పంపెను
మా ముచ్చటకై విధాత మధు సంధ్యలలో.

గంజికి లేక, కృశించిన
పంజరములవోలె, దుమ్ము పట్టిన కనులన్
గింజుకొను వారి నోటికి
గింజలనందించుమమ్మ కేలెత్తి సదా.

బహుళ శ్రేయస్సు వినా
బహుధాన్య మనస్కులైన ప్రజనెల్లర ధీ
మహితుల చేయంగలవా,
బహుధాన్యా, నీవియత్ ప్రభాసంగతితో.

అహి బుసగా దేశమ్మున
కహితమ్ముగ రేగియున్న యవనీతి సెగల్,
బహుధాన్యా, చూతువు నీ
విహారమున ఫాల్గుణాంత వేదనవోలెన్.

ఢిల్లీ గద్దెకిటీవల
ముల్లాసము గొల్పె మల్లయుద్ధములెన్నో;
తల్లీ, నీ చూపుల నె
న్నాళ్ళకు నొక్కటిగ ప్రహసనము రేగునొకో.

తుదిలేని కాల పురుషుని
యెదలో నొక రక్తనాళ మీవమ్మా, మా
బ్రదుకులు మఱింత క్రుంగని
విధముగ నాశీస్సులీయవే బహుధాన్యా.

ఎన్ని యుగాదులు వచ్చెనొ,
చన్నవొ తమ క్రౌంజిపుళ్ళ సంజలతోడన్;
వెన్నవలె యెడద హత్తిన
యిన్నిముసము తిరిగి క్రొత్తదే యేటేటన్.

– వేమూరి వేంకట రామనాథం,
**Piscataway, N.J.**

## బహుధాన్యలక్ష్మి

బహుధాన్యలక్ష్మీ దయచేయుమమ్మా
ధన ధాన్యంబులను కురిపించుమమ్మా
అపురూపమైన మా అనురాగవల్లీ
అభివందనములివే అందుకోగదమ్మా!!

మధుమాసలక్ష్మీ అరుదెంచెనమ్మా
మన కోర్కెలెన్నో చివురించగా
ఎలమావి పైనున్న మన కోకిలమ్మ
మధుగీతికలతోను మురిపించెనమ్మా !!

చైత్రమాసలక్ష్మి మా చెంత నిలచెనమ్మా
చిత్రమై వెలుగేటి శ్రీరామనవమిగా
విరులన్ని చేర్చి మది ప్రియుని తలచి
వరమాల కూర్చె వధువు జానకమ్మ !!

– చల్లా సత్యవతి
**Matawan, NJ**

## స్వార్థపరుడు

భవసాగరంలోతు ఎవరికి తెలుసు?
బుడబుడమని, మునుగుతూ తేలుతూ
ఒడ్డుచేరాలని, ఈదటం తప్పితే!

బాదరబందీల ముడుల గట్టితనం, ఎవరికి తెలుసు?
బేలగా, బలంగా లాగుతూ, అవి తెగిపోయి
ఊపిరి పీల్చుకునే రోజు వస్తుందని
ఎదురుచూడటం తప్పితే

నానా యాతనలకు బందీ అయి, వాటికి చక్కగా
అనురాగాల ప్రేమ ముసుగులు వేసి
అవి తొలగి, చీకటిపోయి,
వెలుగులు చూస్తామని తప్పితే!

భగవాన్! నువ్వెంత స్వార్థపరుడవో నీకు తెలుసా?
తెలియకపోతే తెలుసుకో!
నీ ఆనందం కోసం, మమ్మల్ని ఆటబొమ్మలుగాచేసి
ఆడుతున్నావని
ఎప్పుడు ఈ ఆటకు విడిది? చెప్పు! చెప్పు ప్రభూ!

– రాజ్యలక్ష్మి రంగారావు
Madras, India

## నైరూప్యం

భావమునకు వ్యభిచారమేల
లేదేల మర్యాద ఎద రాగాలలోన
చొచ్చుకు పోయెను లోనిక
రమ్య కంకణీ కణిరవముల
జపాశోణ మహా సంధ్యలో
ప్రపంచ గీతి గమనాలలో
ప్రచండ బాధాగీతిక
తడబడి లోనిక పోదు
తడబడి బయల్వెడలదు
అశిక్షితను వివశమ్మై
విలవిల లాడెను కోరిక
నాకానికి మెట్లు కట్టి
నిలకడ నెరుగక భూమిని
అమిత తృష్ణతో చిత్తము
ఎంత దూరమేగినదో
విశ్వాంతర వీధులలో
ద్వారము కాచిన తారలను
తనరాకను వడిసెట్టుచు
వింతలు ఏమని నవ్వుచు
కనుసైగల మురిపించుచు
ప్రశ్నించుచు సాగెనహో
నవ్వుకొన్న ఆ కన్నెలు
పువ్వుల రవ్వలు జల్లుచు
విటుడవు నీ మాటల
మాయల పడబోమని సైగల
అధరబింబ మధుధారల
విలోల నేత్రాంచలముల
నీ వింతల నవతలనిక
పడబోమని గేలిచేసి
ముందుకు మార్గము చూపెను
వియద్ధామ గోళమ్ముల
చెలిమిచేసి చిందులేసి
కారుకాంతి నిటునింపుచు
చెట్టాపట్టగ శశితో
పరిభ్రమించుచు నిశితో
ఆటల పాటల తేలెను
బాహిరిల్లి ప్రణయగీతి
పొంగిపొంగి కడలిరీతి
అంతలోనె వికాసమ్ము
మీలనమ్ము ఒక క్షణమున
"ఎంత దూరమేగితి"నని
కిస కిస నవ్విన చుక్కల
బేలతనము ప్రశ్నించగ
గోల చేసి రవ్వ చేసి
కెరటములెరుగని జలధిని
బడతివిలే నీవనుచు
"ఆవల ఏమున్నద"న్న
నా ప్రశ్నకు బిత్తర పడి
"నీలినీడ లనంతాలు"
"సృష్టి జీవ రహస్యాలు"
"శిఖావితాన కాంతిచయము"
అన్న జాబు ప్రతిధ్వనించె
అవని ధూళి దేహధూళి
పొగలవి గుండెల క్రమ్మగ
ఎడదలోన పాలుకాగి
మీగడ పొంగులు పట్టెను
కెరటాలీ అంబుధిలో
లేవు కదా పొంగుటకో
విరుగుటకో వెనుతిరుగుటకో
ఆరోహణలో చెలిమిని
వివాది స్వరముల బలిమిని
అవరోహణలో కలిమిని
ఆర్జించిన ఆ భావము
చిత్తపు వీధుల దిగబడ
లింగభేదమది మరచి
**చప్పున తా చల్లారెను**
లోకమ్మది రవ్వంతలు
విశ్వమ్మో గోరంతలు
ఏమున్నవి లేవింతలు
పురపుర గొను పుంతలు
ఎరుగరాని "ఇదంతలు"

– డా. శారదాపూర్ణ శొంఠి



EIGHTY YEARS IN STANDING

(FPO # 201)

**Available in All Stores on Oak Tree Road, Iselin & Edison and others in Piscataway and South Plainfield.**




For dealership enquiries, please contact:

VRS International, Inc.
15 Lenox Street
Edison, NJ 08817
Phone: (732) 819-0773, Fax: (732) 985-4799

0498/0399

**Telugu Jyothi's 20 Questions of the Month**

Bharathi Kalasapudi, New Hyde Park, NY

# Andhra Pradesh - Rivers

1. How many medium and major level rivers are in India?
2. How many medium and major level rivers in Andhra Pradesh?
3. What is the origin of Godavari?
4. Where does the Godavari enter Andhra?
5. How far does the Godavari travel before joining the sea?
6. Where is origin of Krishna?
7. How far does Krishna travel?
8. What states does the Krishna travel through?
9. Where does Krishna join Andhra Pradesh?
10. What is the Telugu Ganga Project?
11. Where is the Prakasam barage?
12. Where is Divi Seema?
13. What is the origin of Tungabhadra and where does it join Andhra Pradesh?
14. Which river's banks is the Vijayanagar empire built on and when?
15. What is the origin of Penna River and where does it join Andhra?
16. Where does the Penna join the sea?
17. What are Jayamangala, Chitravati, Kunderu, Papagni and Sagileru?
18. What is the origin of Vamsadhara and how long is it?
19. Wher edoes teh Vamsadhara join Andhra
20. What is the origin of Nagavali and where does it join AP?

**(Answers on P. 42)**




**NU DESIGNS**

*"where creativity blooms"*

Parsippany, NJ

(973) 884-0885



***Professional Decorating Service for Weddings, Parties & Special Events***

■ **Wedding Mandaps** ■ **Custom decorations & Backdrops** ■ **Exclusive Arches**
■ **Creative Aisle Props, Aisle Runner** ■ **Elegant fresh floral centerpieces**
■ **Hall decorations** ■ **Wedding garlands**
■ **Gajara, Corsages & Boutonnieres** ■ **Dance Stage Decorations**

❑ ***Banquet Hall Facilities, Catering** with Unbeatable Wedding Mandap & Reception Package* ❑

❖❖❖❖❖❖❖❖❖❖❖❖

*****Specialized Decorations & Favors for Birthdays, Sweet 16, Showers & Anniversaries*****

**"Unique Parties, Plus..."** Offering Largest Selection Of Balloons (Including, of latest summer movies), Balloon Columns & Arches, Sensational Centerpieces, Custom Printing on balloons, Balloon Drops, Novel Theme Decorations, Hand-crafted Cake Top Decorations for all occasions & Decoration Rentals.

*Experienced Designer & Decorator to guide you in making your special event, really Special!*
Call Malini Chandrasekhar at (973) 884-0885 for a personalized consultation.


03980299

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA





GOLF VACATIONS

**DOMESTIC & INTERNATIONAL AIR TICKETS**

**AMTRAK TICKETS & VACATIONS**

**HOTEL & CAR RESERVATIONS**

**VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE**

**DREAM CRUISES TO FIT EVERY BUDGET**

SKI PACKAGES



**VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES**

**SPECIAL GROUP RATES**

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

**FOR YOUR CONVENIENCE WE ARE OPEN**

| MONDAY THROUGH FRIDAY<br>9AM – 6PM | THURSDAY 9AM-- 8PM<br>SATURDAY 10AM – 5PM |
|---|---|

**1329 PRINCE RODGERS AVENUE**
**(ACROSS BRIDGEWATER COMMONS)**
**BRIDGEWATER**
**NEW JERSEY 08807**

**PHONE: (908) 722 8300    FAX: (908) 722 1990**

---

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొద్దంను సంప్రదించండి.

0198/1298

ఆంధ్రజ్యోతి, తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) రాజాలక్ష్మి ఫౌండేషన్ మద్రాసు వారి కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ.



- పంతుల విజయలక్ష్మి

“మీకసలు బుద్ధి లేదు” పెళ్ళయ్యాక, ఈ పాతికేళ్ళలోను జగదాంబ, భర్తగురించి తనకున్న ఈ అభిప్రాయాన్ని ఎన్ని వేలసార్లు స్పష్టంచేసిందో!

భీమశంకరం ఎప్పటిలాగే మారుమాట్లాడలేదు. భార్య టిఫెన్ ప్లేటు తెచ్చి, టీపాయ్‌మీద చప్పుడు చేస్తూ పెట్టింది. రాత్రినుంచి ఆ ఇంట్లో ఒక విచిత్రమైన విషయం గురించి చర్చ జరుగుతోంది. సునందవల్లి ఏదో పుస్తకం చేత్తో పట్టుకుని కూర్చుని వుంది. కళ్లు పుస్తకంలోని పేజీలమీదే వున్నా, ఆమె తల్లిదండ్రుల ఆందోళన గమనిస్తూనే వుంది.

తల్లి దొరికిన అవకాశాన్ని వదులుకోకుండా తండ్రిని దులపరించేస్తూనే వుంది. తండ్రి పది మాటలకో మాటగా వుండుండి జవాబు లిస్తున్నాడు.

“తలెత్తుకుని రేపు ఆఫీసు కెలా వెళ్ళడం?...” భీమశంకరానికి ఏమీ పాలుపోవడం లేదు.

“ఏమొచ్చిందిటా? ఆఫీసుకు తలెత్తుకుని వెళ్ళలేకపోవడానికి మీవల్ల ఏం ఘోరం ఇప్పుడు జరిగిపోయిందనీ.. ఆవి డెరోలవాకులు చెవాకులు వాగివుంటె, ఆ నిందా రొష్టూ ఆవిడవి... మీకేం మధ్యన...” జగదాంబ భర్త ముందు నుంచి టిఫెన్ ప్లేటు తీసెయ్యబోతూ ఆగిపోయింది. పెట్టిన ఇడ్లీలు అలావే వున్నాయి. ఒకటో అరో ముక్క కొరికి వదిలేశాడు. టిఫెన్ మింగుడుపడినట్టు లేదు.

“ఇలా వదిలేశారేం?” భర్తని నిలదీసింది జగదాంబ.

“సయించలేదే”

“అయ్యో, రామ! ఇది మరీ బాగుంది. ఉరితాడు సరదాగా పీకకి తగిలించుకోవడం... ఆ తర్వాత ఊపి రాడక విలవిలలాడిపోవడం.. ఇలా వుంది మీ వరస... చాదస్తాలు ఒదకండి. ఇప్పడేం జరిగిపోలేదు. ఆ రెండిడ్లీలు తినండి” అంది జగదాంబ కోపంగా.

కష్టంమీద ఏదో తిన్నాననిపించాడు భీమశంకరం. ప్లేట్లో చెయ్యి కదుక్కుని సునందవల్లి వేపు చూస్తూ అడిగేడు “అయితే నువ్వసలు స్టూడియోలోకే వెళ్ళలేదంటావు. అక్కడేం జరిగిందో తెలీదంటావు. అవునా?”

అంతేమరి అన్నట్టుగా తలూపింది సునందవల్లి. “లోపలికి వెళ్ళక, మరెక్కడికి అఘోరించేవే? నిన్నసలు ఆవిడ వెంట పంపించింది దేనికని...” కోపంగా అరుస్తూ అంది జగదాంబ.

సునందవల్లి మాట్లాడలేద. ఆమె తీరు జగదాంబకీ భీమశంకరానికీ కోపం తెప్పిస్తోంది.

“అసలా రోజు ఏం జరిగిందే?” జగదాంబ బతిమాలే ధోరణిలో అడిగింది.

సునందవల్లి మాట్లాడకపోవడంతో “ఏం జరిగిదంటే మాట్లాడవేం?” పరుషంగా అడిగేడు భీమశంకరం.

తల్లీ తండ్రీ తనవలా నిలదీయడం మరి సహించలేకపోయింది సునందవల్లి.

“ఆరోజేం జరిగిందా? భూమి బద్దలైంది... ఆకాశం కూలి నెత్తిమీద

వడింది. నరేవా!" అంటూ వినవిసా తవ గదిలోకి వెళ్ళిపోయింది.

కూతురు ఇలా ఆకుకీ పోకకీ అందకుండా తిక్కగా జవాబిచ్చేసరికి ఆ దంపతులు చేష్టలు దక్కి వుండిపోయేరు. కాసేపు ఇద్దరిలో ఎవరూ మాట్లాడలేదు.

మరి కాస్సేపటికి భీమశంకరం గొంతు పెగుల్చుకుని అన్నాడు. "అమ్మ వట్ల నీ ధోరణి కాస్త నజావుగా వుంటే, ఇవాళ మనకీ టెన్షన్ వుండేది కాదు కదా..."

అంతే!

ఆలా అనేసేడే కాని, అసలు తమ ఆలా అనగలగడం తనకే ఆశ్చర్యంగా వుంది భీమశంకరానికి.

ఆ మాటలతో ఆ ఇంట్లో ఓ పెద్ద తుఫాను మొదలయింది. జగదాంబ ఇల్లూ వాకిలీ ఎగిరిపోయేలా కేకలెయ్యడం ప్రారంభించింది. అత్తగారిని, భీమశంకరాన్ని ముందు ఏడుతరాల వారినీ తిడుతూ ఏడుపులూ పెడబొబ్బలు పెట్టసాగింది.

మధ్య మధ్యలో భీమశంకరం కూడా కలుగజేసుకుని ఓ మాట విసురుతూ వుండడంతో ఆ గొడవ మరింత పెద్దదయింది.

సునందవల్లి తన గదిలోనుంచి వాళ్ల కేకలు, వాదనలూ వింటూ నవ్వుకుంది.

* * *



ఈ గొడవంతటికీ మూల కారణం ఆ ఇంట్లో దాదాపు నాలుగు నెలల కిందట జరిగిన ఓ సంఘటన.

ఆరోజు భీమశంకరం ఆఫీసు కొలీగ్ రామ్మూర్తి వచ్చి ఓ విషయం చెప్పేడు.

ఆంధ్రదేశంలో ప్రఖ్యాతిపొందిన ఓ టీవీ ఛానల్‌వాళ్ళు వారం వారం నిర్వహించే 'మీతో మేము' కార్యక్రమంలో ఈసారి కేవలం వృద్ధులతో ఓ కార్యక్రమం నిర్వహించబోతున్నారట.

వృద్ధుల మనోభావాలు, వారి సమస్యలు అందులో చర్చకు వస్తాయట. ఆ టీవీ ఛానల్‌వారు ప్రసారం చేస్తున్న ఈ కార్యక్రమానికి మంచి జనాదరణ వుంది. సంఘంలో వుండే రకరకాల వ్యక్తుల అభిప్రాయాలు నిష్కర్షగా అందులో వెల్లడి అవుతూ వుంటాయి. కేవలం వృద్ధులతో తీసే ఆ కార్యక్రమం రెండు ఎపిసోడ్స్‌లో వుంటుందని, భీమశంకరం అంగీకరిస్తే, అతని తల్లి అన్నపూర్ణమ్మగారు అందులో పాల్గొనేలా చేయించగలననీ చెప్పాడు రామ్మూర్తి.

భీమశంకరం మరో ఆలోచన లేకుండా అందుకు అంగీకరించేడు. ఆ ఏర్పాట్లేవో చూడమన్నాడు. తల్లితో ఆ విషయం చెప్తే, 'నాకెందుకు నాయనా ఆలాంటివన్నీ' అందే తప్ప గట్టిగా వారించలేదు. కొడుకూ కోడలు చెప్పేదాన్ని కాదనగలిగే స్వాతంత్ర్యం ఆవిడా ఇంట్లో ఎప్పుడో పోగొట్టుకుంది.

ఆ తర్వాత రామ్మూర్తి చకచకా పనిచేశాడు. అన్నపూర్ణమ్మగారు కూడా తక్కిన వృద్ధులతోపాటు ఆ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం వచ్చింది.

జగదాంబకిదంతా నచ్చలేదు. ఎంతో ప్రాచుర్యం వున్న టీవీ ఛానెల్లో– బుల్లి తెరమీద అత్తగారు కనిపించడం– అంతేకాక కాస్సేపే()దో మాట్లాడే అవకాశం లభించడం ఆమె సహించలేకపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండా భర్త ఇందుకు అంగీకరించినందుకు భర్తమీద విరుచుకుపడింది.

"ముసిలాడికి దసరా పండుగని, చాలా బాగుంది సంబరం... మరింకేం, ఏ బ్యూటీ పార్లర్‌కో తీసికెళ్ళి మీ అమ్మగారికి షోకులు మేకప్పూ చేయించి మరీ స్టూడియోకి తీసుకెళ్ళండి... అఖిలాంధ్ర ప్రేక్షకులూ ఆవిడ అందచందాలని చూసి తరిస్తారు..." అంది వెటకారంగామా, ఉక్రోషంగామా.

భీమశంకరానికి గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది. భార్యని సమాధానపర్చడం కోసం తన చర్యని సమర్థించుకోడానికి పాయింట్లు వెతుక్కున్నాడు.

"అలా యిదైపోతావెందుకే...! దీని వల్ల మనకి చెడిపోయేదేమీ లేదు... పైపెచ్చు- అమ్మ టీవీలో ఫలానా కార్యక్రమంలో కనిపించే ఏర్పాట్లు చేశామని, చూడవలసిందనీ బంధువులందరికీ ఉత్తరాలు రాద్దాం. దీంతో అమ్మని మనం ఎంత అపురూపంగా చూసుకుంటున్నామో అందరికీ తెలుస్తుంది. బంధువుల్లోను, ఆఫీసులో స్నేహితుల్లోనూ మనకి కొద్దో గొప్పో మంచి పేరే వస్తుంది..." అని తన ఆలోచన బయటపెట్టాడు భీమశంకరం. తల్లి పట్ల బాధ్యత వహించాల్సిన కొడుకుగా- తన ఆలోచనలోని వికృతత్వం, అసహజత్వం అతనికా సమయంలో స్ఫురించనే లేదు.

జగదాంబ అయిష్టంగానే తలూపింది. తన ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేని అన్నపూర్ణమ్మగారు ఆ టీవీ కార్యక్రమంలో పాల్గొనడం ఖరారైపోయింది. ఎపిసోడ్ షూటింగ్‌నాడు సునందవల్లి నాయనమ్మని స్టూడియోకి తీసుకెళ్లడానికి నిశ్చయమైపోయింది.

తల్లినీ కూతుర్నీ టీవీ స్టూడియోకి ఆటోలో పంపించి, తల్లి పాల్గొనే కార్యక్రమం టీవీలో త్వరలో రాబోతోందని, వివరాలు తర్వాత తెలియజేస్తానని బంధువర్గానికి సగర్వంగా ఉత్తరాలు రాసి పడేశాడు భీమశంకరం.

* * *

మరో నాలుగునెలల తర్వాత టీవీలో 'మీతో మేము' కార్యక్రమం ప్రసారమవుతూ వుంటే, టీవీ ముందు కూర్చున్నారు జగదాంబ, భీమశంకరం. ఆ కార్యక్రమం అంతా వృద్ధులతోనే వుంటుందని అప్పటికే టీవీ ప్రకటనల ద్వారా ప్రచారం విస్తృతంగా జరిగింది. బంధువులనుంచి, స్నేహితుల నుంచి తనకందబోయే అభినందనల్ని తలచుకుంటూ టీవీ చూస్తున్నాడు భీమశంకరం. జగదాంబ నోటికి జడిసి తల్లికి పాతకాలపు పౌరాణిక సినిమా కూడా చూపించి ఎరగడు తను. తనూ, భార్యా తల్లిని సరిగా చూసుకోవడం లేదని బంధువుల్లో కొందరికి అప్పుడే అనుమానం పొడసూపి వుంది. ఒకరిద్దరు నర్మగర్భంగా మాటలు దొర్లించేరు కూడా. 'ఈ టీవీ కార్యక్రమంతో వాళ్ల నోళ్ళు దెబ్బకు మూసుకునిపోతాయి' అనుకుంటూ కార్యక్రమం చూడసాగేడు.

దాదాపు పాతికమంది మహిళలూ, పురుషులూ కనిపిస్తున్నారు తెరమీద. అంతా వయసు మళ్ళినవాళ్లే. ప్రశ్నలూ, సమాధానాలు- రసవత్తరంగా సాగుతోంది కార్యక్రమం. ఎక్కడా తన తల్లి కనిపించలేదు. బహుశా రెండో ఎపిసోడ్‌లో కనిపిస్తుందేమో... మళ్లీ వారం వరకు ఆగాలి...



## నా గురించి నేను

1952లో భీమునిపట్నంలో పుట్టాను. తెలుగులో బి.ఎ.చేశాను. శ్రీవారు శ్రీ జోగారావు కథారచయిత. వారి కథలన్నీ ముందుగా చదివేది నేనే. ఆ సరదాతోనే కలంపట్టి, వారి సూచనలతో ఒకటో అరో కథలు రాసేను. ఆంధ్రజ్యోతి, ప్రభ, భూమి, కలువబాలల్లో నా రచనలు వచ్చేయి.

ఆర్థిక కారణాల వల్ల విచ్ఛిన్నమవుతున్న మానవ సంబంధాలను గురించి కథలు రాయడం నాకిష్టం. 'నేటి కథలో' నా రచనలు వేస్తూ శ్రీ కా.రా. మాష్టారు వ్యక్తిగతంగా ఉత్తరాలలో సూచనలిస్తూ ఆలోచింపచేశారు. విజయనగరం జిల్లా రచయితల సంఘంలో సాధారణ సభ్యురాలిని. నా కథకు బహుమతినిచ్చి ప్రోత్సహించిన ఆంధ్రజ్యోతి సంపాదకులకు, న్యాయనిర్ణేతలకు ధన్యవాదాలు.

ఇరవై నిమిషాల కార్యక్రమం మధ్యలో ప్రకటనల కోసం కొద్దిపాటి విరామంతో కొనసాగింది. అందులో పాల్గొన్న వృద్ధులంతా ఎంతో ఉల్లాసంగా మాట్లాడుతున్నారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వ్యక్తి ఓ సుప్రసిద్ధ సినిమా కారెక్టర్ యాక్టర్. ప్రశ్నలు వేసి, జవాబులు రాబడుతున్నాడు. వృద్ధులంతా తమ బాల్యం గురించి, పిల్లల చదువులూ, ఉద్యోగాల గురించి సరదాగా మాట్లాడుతున్నారు.

అప్పుడు జరిగిందది! భీమశంకరం అప్పటివరకు కలలోనైనా ఊహించని విషయం...

ఓ వృద్ధురాలు, తన వంతు వచ్చినపుడు- ఏడుస్తూ మాట్లాడడం ప్రారంభించింది. తనకి ముగ్గురు కొడుకులనీ, ఎవరూ తనని సరిగా చూసుకోవడం లేదని... తన ప్రస్తుత పరిస్థితి చెప్పుకోలేనంత దుర్భరంగా వుందని... కనీసం వృద్ధుల ఆశ్రమంలో దేనిలోనయినా చేర్పించమని ప్రాధేయపడినా కొడుకులూ, కోడళ్ళూ వినిపించుకోవడం లేదనీ- కన్నీరు మున్నీరుగా విలపిస్తూ మాట్లాడింది ఆమె.

చిన్నతెర మీద ఆమె మాటలు వింటూ భీమశంకరం, జగదాంబ నీరు కారిపోయేరు. తల్లి టీవీలో కనిపిస్తే అందరిలో తనకి గొప్పగా వుంటుందని ఊహించాడే తప్ప- ఇలా కూడా జరిగే అవకాశం వుందని భీమశంకరానికింతవరకు తట్టనే లేదు! పై వారం ప్రసారమయే ఎపిసోడ్‌లో తల్లి కూడా ఇలాగే మాట్లాడితే తమ పరువేం కావాలి! అందరిలో తలెత్తుకుని తిరగగలడా! ఈ ఆలోచన వచ్చేక సిగ్గుతో భయంతో కంపించిపోయేడతను.

ఆ రోజునుంచి ఆ దంపతులకు సరైన నిద్రాహారాలు లేవు. 'మీ నాన్నమ్మ టీవీ షూటింగ్‌లో ఏం మాట్లాడిందే' అని ఎంతగా గుచ్చి గుచ్చి అడిగినా సునందవల్లి పెంకిగా సమాధానం చెప్పకపోవడంతో వాళ్ళ ఆందోళన రెట్టింపయింది.

తల్లినే నేరుగా అడిగేద్దామా అనిపించింది భీమశంకరానికి. కాని ఆవిడ రెండు నెలల క్రితమే తమ్ముడి దగ్గరకు వెళ్ళిపోయింది. ఓ ఆర్నెల్లు అక్కడా, ఆర్నెల్లు తనదగ్గరా అని అమ్మని వాటాలు వేసుకున్నారాయె!

తన బంధువులూ, స్నేహితులూ అందరూ రాబోయే వారం కూడా టీవీలో తప్పనిసరిగా ఆ కార్యక్రమం చూస్తారు... ఆవిడ ఏం మాట్లాడిందో! తలచుకుంటేనే వెన్ను జలదరిస్తోంది భీమశంకరానికి. జగదాంబ ఓవైపు తిట్టిపోస్తోందతన్ని.

విపరీతమైన టెన్షన్‌తో ఎలాగో ఆ వారం గడిచింది వారికి. తర్వాత వారం ఆ కార్యక్రమం ప్రసారమయే వేళకి చెప్పలేనంత భయాందోళనలతో టీవీముందు చేరారు దంపతులిద్దరూ. టీవీలో కార్యక్రమం మొదలయిందో లేదో- కరెంటు పోయింది. మళ్ళీ ఎప్పటికో కాని కరెంటు రాలేదు. ఈలోగా ఆ కార్యక్రమం పూర్తయింది. భీమశంకరానికి, జగదాంబకీ ఊపిరి స్తంభించిపోయినట్టయింది. వాళ్ళ ఆందోళనకీ, వ్యధకీ అంతులేదు. సర్వశక్తులూ ఉడిగిపోయినట్టు వుండిపోయేరు. చాలా సేపటికి కానీ తేరుకోలేదు.

ఆ తర్వాత మళ్ళీ ఇంట్లో ఘర్షణ మొదలయింది. కేకలు, పరస్పర నిందారోపణలు, అరచుకోవడాలతో ఇల్లు దద్దరిల్లిపోయింది.

ఎంత బతిమాలినా, ఎన్ని విధాల అడిగినా సునందవల్లి నోరు విప్పలేదు. ఏమీ చెప్పకుండానే తన గదిలోకి వెళ్ళిపోయింది. ఆ దంపతుల ముఖాల్లో కత్తివేటుకి నెత్తురు చుక్క లేదు.

గదిలో కూర్చున్న సునందవల్లికి- తల్లిదండ్రుల ఘర్షణ చెవిన పడుతూనే వుంది. తనలో తను నవ్వుకుంది- 'ఇవాళో రేపో- ఏం జరిగిందో అమ్మకి నాన్నకి తెలీకుండా పోదు.. కనీసం అంతవరకయినా వాళ్ళనా మనోవ్యధ అనుభవించనీ- నాయనమ్మ పట్ల రోజూ వాళ్ళు చూపే అనాదరణకి వాళ్లకీపాటి శిక్ష సమంజసమే!' కసిగా అనుకుంది.

ఆరోజు నాయనమ్మ తనతో అన్న మాటలు గుర్తొచ్చేసి సునందవల్లికి. "ఆ టీవీ వాళ్ళ దగ్గరికి వెళ్లొద్దే సునందా.. వాళ్ళేవేవో అడుగుతారు... నిజం చెప్పడానికి ధైర్యం చాలదు. అబద్ధమాడాలంటే నోరు రాదు.. మనం అక్కడికి వెళ్ళలేదన్న సంగతి మీ అమ్మా నాన్నలకు చెప్పొద్దు.. తర్వాత ఎలగో తెలిస్తే తెలుస్తుంది.. మీ నాన్న ఫ్రెండు రామ్మూర్తి లేడూ- అతన్ని కూడా ఈ విషయం దాచిపెట్టమని నువ్వే అడుగు- ఏం" అంది నాయనమ్మ.

ఆరోజు ఆ మనవరాలూ, నాయనమ్మా అసలు టీవీ స్టూడియోకే వెళ్లలేదని- చాలా సేపటివరకు బిర్లామందిర్‌లోనే గడిపి వచ్చేరని- జగదాంబకీ, భీమశంకరానికీ ఇప్పట్లో తెలిసే అవకాశం లేదు!

*

MESSENGER

Stands he, head erect
looking ahead
with eyes wide and bright
and turbaned head
and staff: The scepter
divine in one hand
as the upper garment
covers the bust
and with one end around the arm
a lungi around the loin
all in saffron attire
with stout body
thunders the philosophy
of humanity: the thought and soul
of Hindu Dharma ancient
all over the world;
sees God, the supreme's
existence in all matter,
a form of himself also- the energy
bright, brighter, brightest
subtle, subtler, subtlest-
a worthy son of Bharat,
Narendra called and known
Swamy Vivekananda world wide-
the messenger of Ramakrishna!
The light of philosophy of dharma
brightening the dark corners of
the minds of people around the world.

- KONAKANCHI
MARKANDESWARA RO
— BUDD LAKE, NJ

# నవలాదర్పణం –(సాహిత్యరూపకం)

– ఒగేటి ఇందిరాదేవి, Hyderabad, AP

**తెరలో– బృందగానం**

జయమహో జయమహో అప్పరాయకీర్తికీ
దిగ్విజయము శ్రీ కందుకూరి తీవ్రదీక్షకీ

శాశ్వత యశస్సుగల్గు ఉన్నవ మాలపల్లికీ
భారతీయదృష్టియై వరలు ధర్మరక్షకీ
వేయిపడగల ఏకవీర రచనా సవ్యసాచి
విశ్వనాథ సంప్రదాయదృష్టికీ ॥జయమహో॥

వచనధానుష్కుడౌ చలం నవీనసృష్టికీ
జయము జయము నండూరివారి ఎంకికీ
జయము విశ్వనాథవారి కిన్నెరసానికీ
అరెరే మరతుమా? అడివోరి చినవాడికీ ॥ జయమహో॥

మణిలాంటి రచయితమునిమాణిక్యమువారికీ
శరత్‌టాగూరుల ఆర్ద్రచిత్తవర్ణిత స్త్రీమూర్తికీ
వరవిక్రయ అభిశంసనుడా కాళ్ళకూరికీ
మహామానవతావిదిత నవలాకారులందరికీ ॥జయమహో॥

*మధురవాణి:* ఇవాళ మహానుభావుడైన గురజాడ అప్పారావు గారి జన్మదినం. నేను ఆయన మానసికపుత్రికను మధురవాణిని. శతాధికవత్సర సంశోభితమైన ఆధునిక ఆంధ్ర నాటక నవలా సాహిత్యంలో నేనొక మణిపూసని ... ఎవరో వస్తున్నట్లుంది .. ఎవరది?..

*రుక్మిణి :* నేను రుక్మిణిని మధురవాణీ!

*మధురవాణి :* ఒహో నువ్వా! యుగకర్త కందుకూరి వీరేశలింగంగారు రచించిన రాజశేఖరచరిత్రలో సృష్టించబడిన రుక్మిణివి కదూ!

*రుక్మిణి :* ఔను.నిప్లవ విస్ఫులింగం, సామాన్యునిమూఢవిశ్వాసతరుగజ ప్రౌఢకీర్తి వీరేశలింగంగారు. ఆయన నవలాజాతను. .. ఆ... ఎవరు వారు?

*అరుంధతి :*(కొంగు కప్పుకుని వస్తుంది) నేనమ్మా అరుంధతిని. మిమ్మల్ని చూసి చాలాకాలమైనదని వచ్చితిని.

*రాజేశ్వరి :* (వస్తూ) నేనూ అందుకే వచ్చాను, విశ్వనాథ సత్యనారాయణగారి వేయిపడగల అరుంధతీ!

*జ్యోతి :* చలంగారి మైదానంలో రాజేశ్వరివి కదూ! ఆహా! ఇవాళ సుదినం ఇంతమందిమి కలిశాం.

*అరుంధతి :* ఉన్నవ లక్ష్మీనారాయణగారి మాలపల్లి నవలలోని జ్యోతివికదూ. స్వతంత్రసంగ్రామాన్నీ గాంధీజీ ఆశయాల్నీ సర్వమానవత్వాన్నీ అద్భుతంగా చిత్రించిన నవల మాలపల్లి. మాలపల్లెను మునిపల్లెగా మార్చాలనుకున్న సంగదాసు, ధనికస్వామ్యం కోరలుపీకిన వెంకటదాసు పాత్రలను మరచిపోలేము.

*కిన్నెరసాని:* ఎవరమ్మా మీరంతా?

*రాజేశ్వరి :* అదేం ప్రశ్న. అసలు నువ్వెరివో చెప్పకుండానే మేమెవరమో చెప్పమంటున్నావు! గడుసుదానివే!

*కిన్నెరసాని :* నా మొహం. నాకేంతెలుసు గడుసుతనం. ఏదో ఆగోదారమ్మ చలవవల్లగాని.. జనం అప్పుడే నన్ను మరచిపోయారే!

*జ్యోతి :* పరవళ్ళు తొక్కుతున్నావు వానాకాలంలో వాగుకిమల్లే – ఆ అర్థమైంది. నువ్వు కిన్నెరసానివి. విశ్వనాథవారి సజీవసృష్టివి. నవచైతన్యమూర్తివి.

*పార్వతి :* వెలది కిన్నెరసాని వయ్యారముగవచ్చె
నేటి మనసఖికి నిండుదనమును గూర్చె

*జ్యోతి :* ఒర్నాయనో! నువ్వెరివమ్మా – కవిత్వం చెప్తూ వచ్చావు? నీ కట్టూ బొట్టూ చూస్తుంటే తెలుగు వనితలా లేవే?

*మధురవాణి :* ఆ.. నాకు తెలిసింది. ఈవిడ శరశ్చంద్రుడు సృష్టించిన నాయిక.

*రాజేశ్వరి :* బాగానే కనిపెట్టావు మధురవాణీ! కాని ఈమె కిరణ్మయా? లలితా? పార్వతా?

*రుక్మిణి :* పార్వతి. పార్వతే. తెలుగువాళ్ళకు బాగా దగ్గర.

*కిన్నెరసాని :* స్వాగతం బెంగాలీనాయికకు.

*పార్వతి :* ఏదో సినిమా తియ్యబట్టిగాని . లేకపోతే అసలు గుర్తుండేదాన్నికాదేమో!

*జ్యోతి :* అయితే ఇక్కడ గురజాడవారి మధురవాణీ, విశ్వనాథవారి అరుంధతీ, కిన్నెరసాని, చలంగారి రాజేశ్వరి, శరత్ పార్వతీ, కందుకూరి రుక్మిణీ, ఉన్నవవారి జ్యోతి కలిశాం. బాగుంది.

*మధురవాణి :* గురజాడవారి జన్మదినాన – అదీ విశేషం.

*అరుంధతి :* తాంబూలాలిచ్చేశాను. తన్నుకచావండి.

*పార్వతి :* ఆ..ఆ.. అరుంధతీ... మరీ..

*మధురవాణి :* కన్యాశుల్కంలోని భాషే అంత. తెలుగువారినోట నానే మాటలే రాశాడాయన. అగ్నిహోత్రావధాన్ల తీవ్రత అది పైగా.

*జ్యోతి :* పెద్దకూతురు బుచ్చమ్మ ఎలాగూ బాలవితంతువు. అయినా కాస్త జాలికూడా లేకుండా చిన్న కూతురు పసిపిల్ల సుబ్బిని ముడుకాళ్ళ ముసలివాడైన లుబ్ధావధాన్లకిచ్చి పెళ్ళిచెయ్యటానికి తాంబూలాలిచ్చేశాను, తన్నుకుచావమంటాడు అగ్నిహోత్రావధాన్లు కన్యాశుల్కం మీద ఆశతో. అవునా మధురవాణీ!

*మధురవాణి :* శృంగారనైషధాదాది గ్రంథాలను చదువుకున్నదానివి. రామదాసయోగీంద్రుడి కూతురువి. మహానుభావులైన వెంకటదాసు, సంగదాసు చెల్లెలివి. నువ్వు తప్పుచెప్తావా జ్యోతీ!

*రుక్మిణి :* నీ సామర్థ్యం మాత్రం సామాన్యమా మధురవాణీ! సహృదయురాలివి. రసజ్ఞుల్ని చిటికెనవేలుమీద ఆడించగలదానివి. నువ్వులేకపోతే కన్యాశుల్కంలో మెరు పేదీ?

*మధురవాణి :* అంతమాటంటే గిరీశంగారు దెబ్బలాటకి రాగలరు రుక్మిణీ!

*కిన్నెరసాని :* ఏమిచే హద్దీ!

*రాజేశ్వరి :* సరే! కిన్నెరసానీ! పిచ్చి గిరీశమే ఏం ఖర్మ – రామప్పంతులూ, కరటకశాస్త్రి, అగ్నిహోత్రావధాన్లు, లుబ్ధావధాన్లు, వెంకటేశం, బుచ్చమ్మా, మీనాక్షీ, ఆఖరికి పూటకూళ్ళమ్మ అందరూ ముఖ్యులేలే – కాకపోతే, నీసాటి ఏరి అంతే.

*పార్వతి :* రాజేశ్వరీ! స్వేచ్ఛా ప్రవృత్తిగల ధీరవనితవు నువ్వు. అసలు చలంగారు తలపుకొస్తే స్త్రీ స్వేచ్ఛ మదిలో మెదులుతుంది. ఆడవాళ్ళ ఆశాకిరణం

చలం – ఆయన చెప్పిన ఆ మాటలు ఏవీ? విందాం.

*రాజేశ్వరి :* చలంగారి మానసపుత్రికల్లో నేను ముఖ్యురాలినైనందుకు ఎప్పుడూ గర్విస్తూంటాను. ఆ మాటలివి. వినండి.
" అభాగినులైన స్త్రీలకి ఈశ్వరాశీర్వాదాలు."

*పార్వతి :* బాగా చెప్పారు చలంగారు. మా వాళ్ళకు ఈ మాటలు తెలిసివుంటే ఎంత బావుండేది. నా నిండుజీవితం విషాదాంతం అయ్యేదికాదుగదా! దేవదాసు నాకు దూరమైపోయేవాడే కాదు. అవతలివారి అమాయకత్వానికీ మాటపట్టింపుకీ మధ్య నేను బలైపోయినాను.

*కిన్నెరసాని :* ప్చ్. ఏంచేస్తాం. పార్వతీ! నా బతుకుచూడు. అత్తవారింట్లో అష్టకష్టాలు పడ్డాను. కట్టుకున్నవాడయినా నా బాగోగులు పట్టించుకోకపోయె. నా బతుకు నిజంగానే కరిగి కన్నీటి ప్రవాహాన్ని అయిపోయింది.

*రాజేశ్వరి :* తరువాతేమైంది కిన్నెరసానీ!

*కిన్నెరసాని :* పైకి అంతా పెద్దమనుషులే– మనసులో ఏముందో చెప్పలేం. అంత గొప్పవాడు ఆ సముద్రుడికి నాపైన మనసట. తనకిది తగునా అని!

*రుక్మిణి :* ఎంత భయపడ్డావో పాపం.

*కిన్నెరసాని :* పెద్దముత్తైదువ గోదావరీనది నాపాటు చూసింది. నీకేం భయంలేదని ధ్యైర్యం చెప్పి నన్ను ఆదరించి కాపాడింది.

*రాజేశ్వరి :* ఏమైతేనేం. ఒక తెలుగింటి పడుచు బతుకు నీరైపోయింది. ఈ మొగుళ్ళున్నారు చూశారూ. వాళ్ళు మనల్ని అర్థంచేసుకోలేరు. మా ఆయన మటుకు – తలంటిపోసుకుని చక్కగా తయారైతే బావున్నానని మెచ్చుకునేవాడుకాదు. మొన్న కొనుక్కువచ్చిన కుంకుడుకాయలన్నీ అవగొట్టేశావా! అనేసేవాడు. ఆయనంత సరసుడు కనుకనే అమీర్ నిష్కల్మషహృదయాన్నీ రసైక ప్రవృత్తినీ మనసారా ఇష్టపడి అతనితో మైదానంలోకి వెళ్ళిపోయాను. పురుషాధిక్యసమాజంలో నానాబాధలు పడుతున్న ఆధునికస్త్రీలకు కాస్త స్ఫూర్తినీ తెగువనూ ఇచ్చాననుకుంటున్నాను.

*అరుంధతి :* నిన్ను సృష్టించిన చలంగారు తిరువణ్ణామలై రమణస్థాన్‌కి వెళ్ళిపోయి శేషజీవితం అంతా అక్కడే గడపడం ఈశ్వరసంకల్పం.

*రాజేశ్వరి :* ఆమాట నేనొప్పుకోను. చివరికాయన తన శక్తివంతమైన అభిప్రాయాలు మార్చుకున్నట్లు ఎక్కడా లేదు.

*అరుంధతి :* నేనేం అనందే!

*రుక్మిణి :* వీరేశలింగంగారు మూఢాచారాలతో నిండిన అప్పటి మన సంఘాన్ని తూర్పారబట్టారు. ప్రత్యేకించి అభాగ్యులైన స్త్రీలపాలిటి మహాత్ముడు. పసిపిల్లలకి పెళ్ళిళ్ళు చేయాటాన్ని నిరసించారు. మంచి బట్టలూ, బొట్టూకాటుకా, పూలూగాజులూ, ఆభరణాలూ అలంకరించుకుని ఇంటికి కళగా వెలిగే స్త్రీకి భర్తపోతే గుండుగీయించి, విరూపనుచేసి తెల్లచీరకట్టించిన దుర్మార్గపు వ్యవస్థమీదే వీరేశలింగంగారి తిరుగుబాటు. వితంతువివాహాలుచేసి సంఘంనుంచి వెలివేయబడిన ఆదర్శపురుషుడాయన. గద్యతిక్కన. తెలుగులో దాదాపు మొదటి నవలకూడా ఆయనే రాశారు. దానిపేరే రాజశేఖరచరిత్ర. అందులోనేవుంది నా పాత్ర. నా భర్త చిన్నతనంలోనే విద్యార్జనకోసం ఒక స్నేహితుడితో కలిసి ఇంట్లో చెప్పకుండా వెళ్ళిపోయాడు. కొన్నాళ్ళకి అతని స్నేహితుడువచ్చి నా భర్త మార్గమధ్యంలో మరణించాడని ఋజువులతోసహా చెప్పాడు. అప్పుడు నాకు పధ్నాలుగేళ్ళు. చుట్టాలూ, ఇరుగూపొరుగువాళ్ళు నాకు వితంతువేషం వెయ్యాల్సిందే అని పట్టుబట్టారు. ఒకచెంప భర్తపోయి ఏడుస్తుంటే విరూపను చెయ్యమంటూ వీళ్ళగోల ఒకటి. నా తండ్రిగారు మటుకు నావేషం మార్చనని పట్టుబట్టారు. మేము ధనవంతులం కావటంచేత ఊరుకున్నారేమోకాని అందరూ – లేకపోతేనా!

*పార్వతి :* ఆకాలంలో అదెంత ఘనకార్యమమ్మా రుక్మిణీ! మీ నాన్నగారిచేత వీరేశలింగంగారు చాలా సాహసం చేయించారు. మావేపు అదో ఘోరం. చచ్చిపోయిన మొగుడితో పాటు పసిపిల్లల్ని కూడా సతీసహగమనం పేరిట చితిలో తగులబెట్టేవాళ్ళు అలంకరించిమరీ. అట్లా అలంకారం చేస్తుంటే మురిసిపోయి ఒక పన్నెండేళ్ళ పసిపిల్లను తీసుకొచ్చి చితిలో తగులబెడుతూంటే ఆ పిల్ల హృదయవిదారకంగా ఏడుస్తూంటే చూశాడట రాజా రామమోహనరాయ్ మహాశయుడు.ఆయన విపరీతంగా బాధపడి స్త్రీలకోసం తీవ్రవిప్లవం చేపట్టాడు. కేశవచంద్రసేనుడూ ఆయనబాటలోనే నడిచిన పుణ్యాత్ముడు. తెలుగుదేశంలో వీరేశలింగంగారూ, గురజాడ అప్పారావుగారూలాంటి మహనీయులూ అదేకోవకి చెందుతారు.

*మధురవాణి :* గొప్పవిషయంం ఏమిటంటే గురజాడవారు బాధని హాస్యంలో పొదిగారు. కన్యాశుల్కం చదువుతుంటే బాధకలుగుతుందో నవ్వొస్తుందో అసలు పాఠకుడేమౌతాడోననిపిస్తుంది. ఇక విశ్వనాథవారో. ఆయనలాంటి కవి వెయ్యేళ్ళదాకా పుట్టడేమో!

*అరుంధతి :* విశ్వనాథసత్యనారాయణగారు సంప్రదాయవాది. అందుకే నన్ను పాతపద్ధతుల్లోనించీ ముంచితీసినట్లు చిత్రించారు. మా పుట్టింటివాళ్ళు పల్నాటివారు. వారికీ మా అత్తగారూ వాళ్లనిన పడదు. పుట్టింట్లో నాకూ అవే భావాలు నూరిపోశారు. పుణ్యాత్మురాలు ఆ రాజలక్ష్మమ్మగారు వచ్చి ఆరోజు నాకు జడవెయ్యకపోతే అసలు నేనేమయ్యేపోయేదానినో! ఆవిడ చతురోక్తులు విన్నాకనేకదా నేను నాభర్తని విశ్వసించడం మొదలెట్టాను.

*మధురవాణి :* సరే, నీభర్త పేరేమిటమ్మా!

*అరుంధతి :* ఆడవారు భర్త పేరు చెప్పుట ఏమిటి! కలికాలముగాక.

*రాజేశ్వరి :* ఏం చెప్పక? సీతా దమయంతీ ద్రౌపదీ అంతా మొగుళ్ళను పేరుపెట్టి పిలిచేవారుగా. నువ్వుమటుకు పెళ్ళిలో పేర్లుచెప్పించేటప్పుడు ఆయనపేరు చెప్పలా! ఆధునికులంతా మొగుళ్ళని ముద్దుపేరుతో పిలుస్తారుట.

*పార్వతి :* మిమ్మల్నిదర్నీ సృష్టించిన మానసజనకుల విలక్షణత్వమే మీలోనూ కనపడుతుంది.

*జ్యోతి :* అది సహజమేగా. అరుంధతిభర్త ధర్మారావు మొన్నమొన్నటిదాకా ఆంధ్రదేశములో అందరికీ సుపరిచితుడే.

*కిన్నెరసాని :* మొన్నమొన్నటిదాకా అంటున్నావు!

*జ్యోతి :* నిజమే మరి. ఇప్పుడెవరు చదువుతున్నారు వేయిపడగలూ, మాలపల్లిలాంటి నవలలు. ఎవరికి సరిగా అర్థం అవుతాయి. వేయిపడగలులోని సాంప్రదాయపద్ధతీ వద్దు, మాలపల్లిలోని స్వరాజ్యపోరాటమూ ఇప్పుడక్కర్లేదు అని కదా నవీనుల వాదన.

*రాజేశ్వరి :* చలంగారి పుస్తకాలకి ఆ బాధలేదనుకుంటాను. కొన్నివర్గాలవాళ్ళూ స్త్రీ అభ్యుదయవాదులూ చలం సాహిత్యాన్ని శ్రద్ధాసక్తులతో చదువుతారు.

*కిన్నెరసాని:* ఆ మాటకొస్తే విశ్వనాథవారి సాహిత్యాన్ని శ్రద్ధాభక్తులతో చదివేవాళ్ళూ లేకపోలేదు రాజేశ్వరీ!

*రాజేశ్వరి :* ఛాందసవాదంతో ఇప్పుడు పనిలేదమ్మా! అదంతా అవుట్‌డేటెడ్.

*అరుంధతి :* అయినా మైదానం పద్ధతే మంచిదంటావు!

*పార్వతి :* శరత్ సాహిత్యాన్ని తెలుగువాళ్ళు ఇదివరకు చాలా అభిమానించేవాళ్ళు. బెంగాలీపాత్రలు తెలుగువై పోయినై అనవచ్చు.

*మధురవాణి :* ఇప్పటి పరిస్థితి వేరుగదా! పూర్వ సాహిత్యం పరిణామశీలమైనది. అదేదో దృశ్యయంత్రం. దానిపేరు దూరదర్శనం గాబోలు. వచ్చిందట! దాన్లో బొమ్మలు కనిపిస్తాయిట. వూరికే మీటనొక్కితేచాలుట! ఇంక మనుషులకు పుస్తకాలు చదవటానికి ఎక్కడ కుదురుతుంది!

*రుక్మిణి :* అంతేకాదు. చవకబారు సాహిత్యం ఎక్కువైందిట. వ్యాపారనవలలువెలువడుతున్నాయట. పైగా పారిశ్రామికీకరణంవల్ల పెరిగిన యాంత్రిక జీవితంతో, దూరదర్శనంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారుట ప్రజలు.

*కిన్నెరసాని :* వ్యాపారనవలలేమిటమ్మా! చోద్యం కాకపోతే. విశ్వశ్రేయః కావ్యమ్ అంటారుగా.

*జ్యోతి :* నిజంగా అమాయకురాలివే కిన్నెరసానీ! ఏనాటి మాటలు చెపుతున్నావు. అయ్యో!

*రుక్మిణి :* ఉండండుండండి. మధురవాణికో ప్రశ్న. బైరాగి ఎవరికి ఉప్పుదేశం చేస్తున్నాడు?

*మధురవాణి :* శిష్యురాలికి తప్ప ఇంకెవరికి ఉప్పుదేశం చేస్తాడు బైరాగి?

*రాజేశ్వరి :* ఉప్పుదేశమంటే చిన్నముద్దు కావాలంటాడు కాబోలు!

*రుక్మిణి :* ఎదురుప్రశ్నతో సమాధానమన్నమాట మధురవాణీ!

*జ్యోతి :* మధురవాణీ! నువ్వు గిరీశం దగ్గర ఇంగ్లీషు నేర్చుకున్నావనుకుంటాను.

*మధురవాణి :* మరే.. అదో కథ.. ఒకరకంగా గిరీశంగారు సమర్థులే.

*రాజేశ్వరి :* డామిట్! కథ అడ్డంగా తిరిగింది గానీ....

*జ్యోతి :* ఎంత అడ్డంగా తిరిగితే మటుకు, ట్రై అండ్ ట్రై అన్నాడు కాళిదాసు. ప్రయత్నించు మరియు ప్రయత్నించు అన్నాడు షేక్స్పియర్

*కిన్నెరసాని :* అయితే మటుకు కుప్పుసామయ్యర్ మేడ్డిఫికల్టీ చదుకోవాల్సిందే.

*రుక్మిణి :* అప్పుడేగదా సురేంద్రనాథ్‌బెనర్జీ అంతవాళ్ళని చెయ్యటం..

*రాజేశ్వరి :* ఇంతకీ మీ దగ్గర కాపర్స్ ఏమైనా ఉన్నాయా?

*జ్యోతి :* నీ దగరున్నవన్నీ హవానా చుట్టలకి ఖర్చుపెట్టేశావా ఏం!

*కిన్నెరసాని :* చుట్టలేమిటి, సిగార్స్ అనవోయ్.

*అరుంధతి :* ఇంతకీ నీకు కాపర్స్ దేనికిట! కాశీ మిఠాయికా?

*మధురవాణి :* ఏ వస్తువయినా సొంతడబ్బెట్టి కొనుక్కోవటమేమిటి? శిష్యుడు వేంకటేశం లేకపోతే...ఇంకా.....

*పార్వతి :* (మధ్యలో అందుకుని) పూటకూళ్ళమ్మో ఎవరో తెస్తారు.

*అరుంధతి :* అమ్మో! పార్వతి గడుసరే!

*కిన్నెరసాని :* ఎవరో తెచ్చేది నిజమేగానీ డాన్సింగర్ల్‌తో ఇంకో ఫోటో దిగడానికేమో కాపర్స్..

*రుక్మిణి :* మీకు తెలియదు. పూటకూళ్ళమ్మ బాకీ తీర్చడానికేమో!

*పార్వతి :* ఇంతకీ ప్రపంచములో ఏమేమి ఉన్నవి?

*కిన్నెరసాని :* (నవ్వుతూ) చేగోడిలు

*పార్వతి :* ఇంకేమి వున్నవి?

*రుక్మిణి :* ఆవులు

*అరుంధతి :* అదుగో ప్లీడరు సౌజన్యారావుపంతులుగారు వచ్చుచున్నారు.

*మధురవాణి :* ఏం ఆటపట్టిస్తున్నారర్రా . ఇంక ఆపరా!

*పార్వతి :* రసపట్టులో ఆపితే ఎలా బ్యూటీ ఫెయిలైపోదూ!

*అరుంధతి :* గురజాడవారి విశిష్టసృష్టిని పదే పదే తలచుకుని మురిసిపోవుట రసజ్ఞుల లక్షణము.

*పార్వతి :* తెలిసిందా మధురవాణీ! మేమంతా రసజ్ఞులం –

*రాజేశ్వరి :* పిల్లా... అగ్గిపుల్ల...

*అరుంధతి :* మధురవాణి అగ్గిపుల్ల తెస్తుందిగాని మరి నువ్వు చుట్ట ... అదే రామప్పంతులులాగా...

*కాంతం :* (మధ్యలో హడావిడిగా ప్రవేశించి) అమ్మయ్య వచ్చేశా ..

*కిన్నెరసాని :* ఎవరది? కాంతం కాదుకదా!

*కాంతం :* కాకపోవటమేమిటి! అక్షరాలా కాంతాన్నే. ఇంట్లో పనంతా తెముల్చుకుని రాధాయికి స్నానం చేయించి కిష్టుడికి అన్నం పెట్టి ఆయనకి కథలు రాసుకోవడానికి కలంకాయితాలూ యిచ్చి నేను చక్కా వచ్చేసరికి ఈ అవరైంది. నే వస్తూంటే కమల ఎదురైంది. తనని కూడా తీసుకొచ్చా.

*మధురవాణి :* మంచిపని చేశావు కాంతం. మునిమాణిక్యం నరసింహారావుగారు కాంతం కథలు, కాంతం కైఫీయతు అంటూ ఎంత చక్కటి కథలు రాశారమ్మా. తెలుగుసాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయావు కాంతం. నీపేరుతోనే పుస్తకాలు రాయబడటం ఎంతదృష్టం.

*కాంతం :* గురజాడవారు కనపడితే మధురవాణి అని కన్యాశుల్కం పేరు మార్చెయ్యమని చెప్తాలే!

*రాజేశ్వరి :* అఖ్ఖర్లేదు కాంతం. కన్యాశుల్కం అని పేరుంటే మాత్రమే జ్వాజ్వలమానప్రతిభతో మధువాణి కళ్ళముందు సాక్షాత్కరిస్తుంది.

*కాంతం :* ఆ.. ఏదో మారుమూల దిగువ మధ్యతరగతి ఇల్లాల్ని. నిజానికి నా మీద కథలు రాయాల్సినంత గొప్పదాన్నేంకాదు.

*మధురవాణి :* సంసారజీవితమాధుర్యం– అందులోని ఒడిదుడుకులు తెలుగుతనం ఉట్టిపడేలా నీపేరు మీద ఎంత బాగా రాశారు మునిమాణిక్యంవారు. ఏమిటో కొంతమందికి అదృష్టం ఉండదు.

*అరుంధతి :* నీకు మాత్రం అదృష్టానికేం తక్కువైందమ్మా?

*మధురవాణి :* (నిరుత్సాహంగా) నిజమే నాకేం తక్కువ? నా ఇంటికొచ్చేవాడు పబ్లిగ్గా వస్తాడు. నేను మగనాల్నికాదుగా...

*కిన్నెరసాని :* మాకు అత్తవారింట్లో అసలు స్వతంత్రం ఉండేదికాదు. కన్యాశుల్కానికి కలికితురాయివి నువ్వు మధురవాణీ! నీకెంత చాకచక్యం. ఎంత మానవత్వం. పసిపిల్ల సుబ్బిని లుబ్ధావధాన్లబారినుండి కాపాడావు.

*మధురవాణి :* పుత్తడిబొమ్మ పూర్ణమ్మగతి ఏ అమ్మాయికీ పట్టకూడదు.

*పార్వతి :* పూర్ణమ్మకథనికూడా గురజాడవారే రాసినట్లున్నారు!

*మధురవాణి :* అవును.

పూజారింటను పుట్టెను చిన్నది పుత్తడిబొమ్మ పూర్ణమ్మా –
కాసుకులోనై తల్లీదండ్రి నెనరూ న్యాయం విడనాడి
పూర్ణమ్మను ఒక ముదుసలి మొగుడికి వేస్రీ!
ఆటలపాటలతోటి బాలికలు మొగుడు తాతయని గేలింప
ఆటలపాటల కలియక దుర్గను చేరి పూర్ణమ్మ దుఃఖించు
కొన్నాళ్ళకు పతిగొనిపోవచ్చెను
కన్నులకాంతులు కలువలు చేరెను దుర్గనుచేరెను పూర్ణమ్మ.

*కాంతం :* అయ్యో పాపం. బంగారుతల్లి పూర్ణమ్మ ఎంతపని చేసింది. తండ్రి దురాశకి తను బలైపోయింది. ఆత్మాహుతి చేసుకుంది పాపం పసిది. ఆ కాలం గత్యంతరంలేకుండా ఆడవాళ్ళనట్లా చెండుకుతిన్న మూఢాచారమయం. అందుకే మహానుభావులంతా నిరసించారు. అట్లాంటి పరిస్థితుల్లోనే

కరటకశాస్త్రి తన శిష్యుడికి ఆడవేషం వేయించేసి నీ దగ్గరకు తీసుకురావటం, నువ్వు ఉదాత్తహృదయంతో కథను పకడ్బందీగా నిర్వహించటం – అద్భుతం మధురవాణీ! అందుకే నిన్ను మణిదీపం అంటాను.

*ఎంకి :* (ప్రవేశించి) ఇంగ్లీషు మాట్లాడుకోరా ఇంక ఎవరూ?

*అరుంధతి :* ఎవరు ఎంకా? నండూరివారి ఎంకి వచ్చిందా?

*పార్వతి :* ఆ.. ఆవిడలాగేవుంది. పైగా ఇంగ్లీషంటే చాలా ఇష్టంలా వుంది.

*ఎంకి :* ఎంకి మీకు గుర్తున్నందుకు శానా సంతోసం. నాకు ఇంగ్లీషురాదుగదా! అందుకే ఎవురన్నా మాట్టాడుకుంటుంటే ఇందావని –

*జ్యోతి :* అలాగే ఎంకీ! ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్‌స్టార్ హౌఐవండర్ వాట్ యూ ఆర్?

*రుక్మిణి :* దేర్ వజ్ ఎ వైట్ మాన్ యిన్ ది టెంట్....

(అంతా నవ్వుకుంటారు.)

*కమల :* థాంక్స్ టు ది అన్సోన్.

*శారద :* థాంక్స్‌కాదు దాసోహంకదా కమలా!

*రాజేశ్వరి :* దాసోహం టు ది గుడ్‌నెస్ అంటే ఏం పోయిందో గిరీశానికి..

*రుక్మిణి :* బావుంది. అసలు గిరీశం పాత్ర స్వభావానికే ఎసరు పెడుతున్నారే. ప్రస్తుతం తను ఆధారపడుతున్న అజ్ఞాతశక్తి, మంచితనమూ రెండు ఒకటేనని, మంచితనానికి లొంగిపోగలిగితే తనకు విజయం చేకూరుతుందనీ గ్రహిస్తే అతను గిరీశం ఎందుకవుతాడు?

*అరుంధతి :* బాగాచెప్పావుగానీ ఎన్నాళ్ళయింది చీకట్లోంచి వెలుతురులోకి ఉరికి!

*పార్వతి :* ఎన్నాళ్ళైతేనేం! టూ రిపెంటెన్స్‌కు ట్వంటీఫోర్ అవర్సు చాలదా!

(అందరూ నవ్వుతారు)

*జ్యోతి :* పూరిచెర్లు చెప్పినట్లు పేషన్స్ వుంటేగాని లోకంలో నెగ్గలేం.

*మధురవాణి :* నిడివిమీద బంగారాన్ని ఇత్తడిని లోకం పర్చేస్తుంది.

*కిన్నెరసాని :* వీడి తస్సాగొయ్యా! వీడి బాణాలు పువ్వులటోయి!

*ఎంకి :* ఏందో మాటలు, ఇయ్యన్నీ గిరీశంగోరివేనట్టుందే...

*అరుంధతి :* గిరీశ ప్రసక్తి తేకుండా మధురవాణేకాదు, కన్యాశుల్కంలో ఏ పాత్ర అయినా ఎట్లా వుంటుంది?

(ఇంతలో రుద్రమదేవి ప్రవేశిస్తుంది. అంతా నుంచుని....)

వీరరుద్రమదేవి విజయావతారం
శత్రుమర్దనకేళి భద్రావతారం
రణచండనోర్దండు కదనప్రచండ
బాహువిక్రమస్ఫూర్తి చలమర్తిగండ
రాజగండరగండ జగనొబ్బగండ
సాహసభీమాంక సంగరపార్థ! ॥వీర॥

వీరరుద్రమదేవి విజయావతారం
భద్రకాళీదేవి రౌద్రావతారం
అర్ధనారీశ్వరీ లీలావతారం
అది కాకతిలక్ష్మి ఆంధ్రప్రతాపం
పరమశైవాచార పాశుపతపీఠం ॥వీర॥

కాకతీశ్వరభావ నూత్నచైతన్యం
శ్రీ స్వయంభూస్వామి అభయవరదానం
మహిళామహాశక్తి మహితా విహారం
సకలకళాపూర్ణ శిల్పమణిహారం... ॥వీర॥

*మధురవాణి :* అడవి బాపిరాజుగారి గోనగన్నారెడ్డిలో రుద్రమదేవివి కదా.. నీకిదే మాస్వాగతం.

*జ్యోతి :* అడవి బాపిరాజుగారు నీ చరిత్రని ఎట్లా చిత్రించారో వినన్ కుతూహలంబయ్యెడిన్.

*రుద్రమదేవి :* కాకతీయసింహాసనానికి వారసులు లేకపోవడంతో నా తండ్రి గణపతిదేవ చక్రవర్తి కుమార్తెనైన నాకు యుద్ధవిద్యలన్నీ నేర్పించారు. పుట్టినప్పుడే నన్ను పుత్రునిగా ప్రకటించారు. స్త్రీ రాజ్యంచేసే పరిస్థితులు అప్పుడులేవు మరి. మా సవతితల్లులు నారాంబ పేరాంబలు. వారి సోదరుడు జాయప సేనానికి ముమ్మడాంబ అనే కుమార్తె ఉండేది. యుక్తవయస్సురాగానే పురుషుడిగా చెలామణి అవుతున్న నాకు ముమ్మడాంబనిచ్చి పెళ్ళికూడా చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నేను స్త్రీనని లోకానికి తెలియకూడదని మా తండ్రి తాపత్రయం.

*జ్యోతి :* బావుంది ఈపెళ్ళి. అ.. అప్పుడేమైంది రుద్రమాంబా!

*రుద్రమదేవి :* విషయమంతా ముమ్మడమ్మకు చెప్పాను. పరిస్థితులు చక్కబడ్డాక తనగురించి ఆలోచిస్తానన్నాను. నేను స్త్రీనని తెలిసి చాలామంది పరరాజులు ఈర్ష్యపడ్డారు. సామంతరాజులు తిరగబడ్డారు. యాదవరాజు నాచేత కాళ్ళు పట్టించుకుంటానన్నాడు. రాజగురువైన విశ్వేశ్వరదేశికులు అండగా నిలిచారు. ఇంతలో గోన బుద్ధారెడ్డి అనే సామంతరాజుకుమారుడు గోనగన్నారెడ్డి శ్రీశైలారణ్యప్రాంతంలో రహస్యస్థావరం ఏర్పరచుకుని గజదొంగగా మారిపోయినాడు.

*అరుంధతి :* ఎట్లెట్లు? గోనగన్నారెడ్డి గజదొంగా మారినాడా?

*రుద్రమదేవి :* అదే మాకర్థముకాని విషయము.

*మధురవాణి :* సార్వభౌములకర్థంకాని విషయాలుంటాయా?

*రుద్రమదేవి :* మధురవాణీ గట్టిదేనే.. నీ ఊహ నిజమే.. మహామాత్యులూ మేమూ కలిసే గన్నారెడ్డిని గజదొంగగా చేశాం. ఆయన వేయికళ్ళతో పరికించి చాలామంది శత్రురాజులను లొంగదీసి మాకు మహోపకారం చేశాడు. అందుకే గన్నారెడ్డిని 'రుద్రదేవ దక్షిణ భుజాదండ' అనే బిరుదుతో సత్కరించాం. అతని రాజ్యానికి పట్టాభిషిక్తుడూ అయినాడు.

*పార్వతి :* గన్నారెడ్డి ఇతరబిరుదులు కూడా ఈ విషయాన్నే సూచిస్తున్నాయిగదా!

*రుద్రమదేవి:* అవును. ఉప్పలసోముణ్ణి, వందిభూపాలుడ్ని, మేడిపల్లి కాచయనాయకుణ్ణి అట్లాంటి చాలామందిని, స్త్రీనాయకత్వం పనికిరాదనే వాళ్ళని సరిమార్చాడు గన్నారెడ్డి. ఇంకొందరిని రకరకాలుగా లొంగదీశాడు. ఆ వీరుణ్ణి అన్నాంబిక ప్రేమించింది. అన్నాంబిక ఆదవోని రాకుమార్తె. ఆమెను నా అంతఃపురంలో అట్టే పెట్టుకున్నాను కొంతకాలం. ముమ్మడాంబా, నేనూ అన్నాంబికా ప్రాణస్నేహితులమైపోయినాం.

*మధురవాణి :* సరే, అన్నాంబిక ప్రేమ సంగతి చెప్పావుగానీ, నీ ప్రేమసంగతి చెప్పవేం.. చాళుక్య వీరభద్రుడిని ప్రాణాధికంగా ప్రేమించావుకదా. అప్పటికి నువ్వు స్త్రీవని ప్రజలుకు తెలిసిపోయిందిగా.

*రుద్రమదేవి :* నిజానికి రాజ్యమేలే స్త్రీకి ప్రేమ ఉండగూడదు. కానీ మహామాత్యులు కూడా మా ప్రేమకు దోహదం చేశారు. నా పట్టాభిషేకంవేళ నేను చాళుక్య వీరభద్రున్ని వరిస్తున్నట్టు ప్రకటించాను. చాళుక్యమహాదేవరాజును ముమ్మడమ్మ వరించింది. యాదవమహాదేవరాజును నేను జయించడంలో గన్నారెడ్డి మిక్కిలి సాయం చేశాడు. అందుకే మా దంపతులం ఆదవోని వెళ్ళి అన్నాంబిక

తండ్రిని ఒప్పించి గన్నారెడ్డి, అన్నాంబికల వివాహం జరిపించాము.

*కిన్నెరసాని :* బావుందమ్మా – చారిత్రిక వ్యక్తివైన నీ జీవితాన్ని అడవి బాపిరాజుగారు చిత్రించినతీరు చక్కగావుంది. మేమందరం కవుల మదిలో మెదిలే భావనలమైతే నువ్వు నిజంగానే జన్మించి యావదాంధ్రదేశాన్నీ అవక్రపరాక్రమంతో పరిపాలించిదానివి. అటువంటి నీ చరిత్ర ఎంతమంది కవులు ఎన్నివిధాలుగా మలచినా మనోహరమేగదా, వీరనారీమణీ!

*రాజేశ్వరి :* ఆడవాళ్ళు అబలలుకాదు. కాళికాస్వరూపిణులుకూడా కాగలరని నిరూపించావు. అహో! రుద్రమాంబికా! జయహో!

*కాంతం :* ఏదీ! ఎంకి ఇంకా అచ్చతెనుగు అందాలతో చెవుల తుప్పువదలగొట్ట దేం!

*రాజేశ్వరి :* ఎంకిపాటలు కావాలా కాంతం? నేను పాడనా?

*అరుంధతి :* అవి ఎంకినోటను విననవే రమ్యముగా నుండును.

(రాజేశ్వరి మూతి తిప్పుతుంది.)

*ఎంకి :* నేనే పాడుతాలెండి.

నన్నిడిసిపెట్టెల్లినాడే నారాజు
మల్ల తిరిగొస్తనన్నాడే
అద్దములో సూత్తుంటె అది ఏటో సిగ్గమ్మి
నా యెనుక యెవురో నవ్వినట్టుంటాది

*శారద :* (ప్రవేశించి) ఎంకిది కృత్రిమ నాగరికతకాదు. సుకుమార ముగ్ధప్రణయభావన. నండూరి సుబ్బారావు బాబయ్యగారు అద్భుతంగా రాశారు. ఇంకా ఇంకా వినాలనిప్పిస్తుంది నాకు.

*కాంతం :* అందరికీ అంతేగానీ, ఎవరమ్మా నీవు, నిన్ను ఎక్కడో చూసినట్టుందే...

*కమల :* నేను చెప్పనా?

*రుక్మిణి :* అమ్మో! కమలకి చాలావిషయాలు తెలిసినట్టున్నాయే!

*కాంతం :* మరి కమల అంటే మజాకానా? పురుషోత్తమరావుపంతులుగారు ఎంత క్రమశిక్షణతో పెంచారు.

*పార్వతి :* (అనుకరిస్తూ) కాళ్ళకూరి నారాయణరావుగారు వరవిక్రయం నాటకం ఎంత బాగా రాశారు!

*రాజేశ్వరి :* ఇంతకీ ఈ వచ్చినావిడ ఎవరుట?

*కమల :* అడవి బాపిరాజుగారి నారాయణరావు నవలలో నాయిక శారద. నాయకుడైన నారాయణరావు గొప్పతనం గ్రహించలేకపోయింది. మొదట్లో . పుట్టింట్లో తండ్రి ఒక్కడే నారాయణరావు ప్రతిభను గుర్తుపట్టింది. మిగిలినవాళ్ళకి చాలా చిన్నచూపుకావడంతో బాలిక అయిన శారద అత్తవారింటికి వెళ్ళినా భర్తకి దూరంగానేవుంది. నవల చిట్టచివరకి అతను సద్గుణాలని గుర్తించి మనసారా ఆరాధించి అతనికి చేరువైంది.

*కాంతం :* ఏదో సామెత చెప్పినట్టు, ఇప్పుడుకూడా చిట్టచివరే వచ్చిందే! లేపాక్షి బసవయ్యా లేచిరావయ్యా! ఉప్పొంగి పోయింది గోదావరీ! తాను తెప్పున్న ఎగసింది గోదావరీ! పాడవా శారదా!

*రుక్మిణి :* వాళ్ళ ఆయన ఏ త్యాగరాజకీర్తనో తనచేత పాడించుకుని తన్మయులౌతూ వుండివుంటారు. ఆ సంరంభంలో వుండి రావడం ఆలస్యమైనట్టుందిలే శారదకి.

*శారద :* నీ సాహసకృత్యాలు వినే వెళ్ళి వచ్చేశాగా! కానీ మరి...

*రాజేశ్వరి :* మగవాడికో నీతీ ఆడదానికోనీతి ఉండకూడదమ్మా! చెప్పు రుక్మిణీ!

*మధురవాణి :* ఎంత సంఘక్షేమనికైనా అధిక పురుషపక్షపాతం తగదు.

*రుక్మిణి :* మా నాన్నగారు రాజశేఖరుడుగారు. మాకుటుంబం కష్టాల్లో చిక్కుకుంది. కాశీకిపోదామని అందరం బయల్దేరాం. రాజానగరంనించీ వేదిమంగలంమీదుగా అర్ధరాత్రిపూట నడిచివెళ్తున్నాం. ఇంతలో దొంగలు మమ్మల్ని అడ్డగించారు. నా తలమీదొకడు కొట్టగా స్పృహతప్పి పడిపోయాను. తిరిగి నాకు తెలివి వచ్చేసరికి అర్ధరాత్రయింది. పుచ్చపువ్వులా వెన్నెల కాస్తోంది. ఒక దొంగవచ్చిపడున్నాడు. మావాళ్ళెవరూ కనపడలేదు. గుండె దిటవుచేసుకున్నాను. ఒంటరిగా బతకాలంటే ఆడపిల్లకి మగవేషం మంచిదనిపించింది. ఆ దొంగతాలూకు బట్టలు వేసుకుని జగ్గంపేట కరణంగారింటికి చేరుకుని అక్కడ ఆశ్రయం పొందాను. అక్కడే దొంగలెత్తుకొచ్చిన మా చెల్లెల్ని చూశాను. తర్వాత కష్టాలుపడి మావాళ్ళంతా ఎక్కడున్నారో కనుక్కుని వాళ్ళని కలుసుకున్నాను. నా అదృష్టంవల్ల మరణించాడనుకున్న నా భర్త బతికి మా ఇంటికొచ్చాడు.

*రాజేశ్వరి :* ఎంత సాహసం చేశావు?

*అరుంధతి :* సాహసములు రకరకములు..

*పార్వతి :* ఒహో! రాజేశ్వరి సాహసాన్ని గుర్తుచేస్తున్నావు కదూ అరుంధతీ!

*ఎంకి :* కమలమ్మ మాటాడ్డల్లా. ఎంతో తెలివైనపిల్ల, తన సంగతి చెప్పదేమిటి?

*శారద :* వరకట్న నిర్మూలనానికేకాదు మాతోకూడా అప్పుడప్పుడూ మాటలాడవచ్చుకదా!

*కమల :* ఆధునికకాలంలో మహిళల అపారసాహసం ముందు నా సాహసం ఎంత? అయినా అడిగారు కనుక చెప్తున్నా. మా అక్క కాళిందీ నేనూ భ్రమరాంబా పురుషోత్తమరావు దంపతుల పిల్లలం. వరకట్నం ఇవ్వటం ఇష్టంలేక మా అక్క కాళింది పెళ్ళికుదిరాక ఆత్మహత్యచేసుకుంది. పెళ్ళికి ముందే మా నాన్నదగ్గర డబ్బుతీసుకున్న పరమపిసినారి సింగరాజు లింగరాజు తిరిగి ఇవ్వనన్నాడు. కాళిందిలాగా పిరికితనం చూపటంవల్ల ప్రయోజనం ఏముంటుంది? నేను ఆ వరుణ్ణే పెళ్ళిచేసుకున్నాను. తర్వాత ముప్పతిప్పలు పెట్టి మూడుచెరువులనీళ్ళను తాగించాను నాభర్తనీ, లింగరాజునీ. చివరకు వరకట్ననిర్మూలనోద్యమంలో పాలుపంచుకునేటట్లు చేశాను.

*మధురవాణి :* నిన్నూ, రుక్మిణినీ చూస్తుంటే ముచ్చటేస్తుంది. పరిస్థితులకు లొంగిబెంబేలు పడలేదు. ధైర్యంగా పరిస్థితినెదుర్కొన్నారు. స్త్రీశక్తిని నిరూపించారు. మీరు భావితరాల స్త్రీలకి ఒజ్జబంతులన్నా ఆశ్చర్యం లేదు.

*శారద :* వీళ్ళని చూస్తే నాకు ఆనందం – కానీ పుష్పశీలనీ, కాళిందినీ, బుచ్చమ్మనీ, మీనాక్షినీ తలుచుకుంటే బాధగా వుంటుంది.

*అరుంధతి :* వేయిపడగలు మంగమ్మనీ మాలపల్లి కమలనీ తల్చుకున్ననూ బాధయే కలుగుతుంది. చెలియలికట్టలో రత్నావళియు నంతియే గదా...

*మధురవాణి :* (నిట్టూర్చి) ఏం చేస్తాం. సంస్కరణ పెరిగితే బాధితులస్థితి మెరుగవుతుంది. నిదానంగా ప్రారంభమైన సంస్కరణ వేళ్ళుదన్నుకుంటూ విస్తరించుకుంటూ వస్తుంది. ఈకాలంలో వితంతువులు బొట్టూకాటుకా పెట్టుకుని మామూలుగా ఉండగలుగుతున్నారంటే ఎందరో మహానుభావుల తీవ్రకృషి ఫలితమో! ఆ పుణ్యాత్ములకి త్రికరణశుద్ధిగా ప్రణామాలు సమర్పించుకుందాం.

*పార్వతి :* నిజమే! వందేళ్ళ క్రిందటి స్త్రీకి నేటిస్త్రీకి చాలా తేడావుంది.

*అరుంధతి :* వాపో బలుపో తెల్పుకోవలయును. కొన్ని రంగములలో కొన్ని విషయములలో అమిత పురోభివృద్ధి సాధించిన స్త్రీలు కొన్ని

సందర్భములలో మరింత వెనుకబడుట తటస్థించుచున్నదనుట అసంబద్ధముకాదు కదా!

**రాజేశ్వరి :** మేం మొత్తుకోవటం అదేగదా! ఇదంతా పురుషాధిక్యత దురహంకారం. కట్నం చాల్లేదని భార్యలమీద ఆసిడ్ పొయ్యటం, తగులబెట్టడంలాంటి దుష్కృత్యాలన్నిటికీ ఈ పురుషాహంకారమే కారణం.

**కిన్నెరసాని :** సరే, ఒప్పుకుందాం గానీ, అత్తగారిమాటో. ఆడబిడ్డ మాటో! వాళ్ళు స్త్రీలేకదా. స్త్రీకి స్త్రీయే శత్రువు కాకూడదు.

**పార్వతి :** మంచిమాట చెప్పావు కిన్నెరసానీ! అత్తగారు తల్లిలాంటిదే అని కోడలూ, కోడలూ కూతురిలాంటిదే అని అత్తగారూ ఆలోచిస్తే ఈ పురుషాధిక్యం ఉఫ్‌న కొట్టుకపోతుంది. అ జ్యోతీ! నీ కుటుంబం ఎంత గొప్పది. నీ పెద్దన్న వెంకటదాసు కార్యసాధనమే ప్రధానమనియెంచు స్వభావము గలవాడు. ధర్మశాస్త్రాలన్నీ భాగ్యవంతులు పేనిన పురులు, బీదల కంఠాలకు పురులు అని తలచినవాడు. ఉభయుల చట్టాలకూ అతీతుడు. దారంతెగిన గాలిపటంలా మారాడు. అడవిలో మృగమై గాలిలో గండభేరుండమై నీళ్ళలో తెప్పయై సంచరించగల ధైర్యశాలి. అసాధారణ దేహధారుఢ్యం గలవాడు.

**అరుంధతి :** తక్కెళ్ళ జగ్గని ధర్మబోధనలు తరువాతికాలం అన్నలకు మార్గదర్శకములు కాబోలును.

**శారద :** జ్యోతి చిన్నన్న సంగదాసు శుకయోగే. ఆయన పుట్టడంవల్ల మాలపల్లె పవిత్రమైపోయింది. మాలపల్లెంతా చుట్ట, సారాయి మానుకున్నది. ఇంట్లో ఏమూలజూచినా పుస్తకాలే. మాలగూడెంలోకి రామాయణ భారతాలు జొరబడ్డవి. 'నాయనా! బావులు త్రవ్విస్తానంటివి, దేవాలయాలు కట్టిస్తానంటివి. బళ్ళు బెట్టిస్తానంటివి. మాలపల్లెలు మునిపల్లెలు చేయవలెనంటివి' అని సంగదాసు పోయినప్పుడు తల్లి మాలక్ష్మి ఏడుస్తుంది.

**రుక్మిణి :** జ్యోతిబావ అప్పాదాసు మటుకు ఎంత ఉత్తముడు. జరిగిన సంఘటనలకి నిర్లిప్తభావం ఏర్పరుచుకుని ఎన్ని గ్రంథాలు చదివాడు. ఎంతగా ఎదిగాడు. జ్యోతీ! నువ్వూ అప్పాదాసు పాఠశాలలో పనిచేసేవాళ్ళు కదూ! అప్పాదాసు దగ్గర ప్రబంధాలు చదువుకున్నావు గదూ నువ్వు.

**జ్యోతి :** ఏది ఏమైనాగానీ, నేనుమాత్రం జీవితపోరాటంలో ఓడిపోయాను. ప్రేమపాత్రులైన నా కుటుంబసభ్యులందరూ నన్నువదిలిపెట్టేసే భయంకర పరిస్థితి వచ్చింది. వెన్నెలరాత్రిలాంటి అందమైన కలలాంటి మా కుటుంబం విచ్ఛిన్నమైపోయింది. చివరికి నా ప్రాణమైన అప్పాదాసుకూడా దూరమైపోయినాడు. స్టువర్ట్‌పురంలో నా వెంటపడి వేధించడం సహించలేకపోయాను. వేరేగతి లేకపోయింది. చివరికి ఆత్మార్పణ చేసుకోక తప్పలేదు నాకు.

**పార్వతి :** నేను మటుకు ఎందుకూ కాకుండాపోయినాను. మాటపట్టింపుకోసం దేవదాసుకు దూరమైనాను. దేవదా నాకోసం క్రుంగి, కృశించి తాగటం అలవాటు చేసుకున్నాడు. చనిపోబోయేముందు మావూరు వచ్చాడు. అయ్యో! అని నేను పరుగెత్తుకుంటూ వెళ్ళబోయాను. నా భర్త వీధితలుపులు వేయించారు. ప్చ్.

**అరుంధతి :** నేను మాత్రమేమి సాధించితిని. కేవలము భర్తపాలిటి అనురాగదేవతను. అయన భయంకర దారిద్ర్యముతో అల్లాడునప్పుడు ఆర్థికముగా అండగా నిలుచుభాగ్యమునకు నేను నోచుకొనలేదు నవీన స్త్రీలవలె. అప్పుడు చదువు మాత్రమేమున్నది మాకు. (మధ్యలో రాజేశ్వరి కలుగజేసుకుని అందుకే స్త్రీవిద్య అవసరమంటుంది) చిట్టచివరికి ముప్పదియేండ్లకే పేదరికము, అనారోగ్యము కలిసి నన్ను తినివేసినవి. సర్వమును కర్మాధీనమని సరిపెట్టుకొనుట తప్పు చేయునదేమున్నది. ఎంత సరిపెట్టుకొన్నను బాధపడుట మానవసహజము. అది యొక జీవలక్షణము. దానిని దాటుటకు ఋషులు చాలరు. మరల చిన్న యరుంధతి నావేశించితిని. నా భర్తను వదలుట నా వశ్యముకాలేదు. చివరకు నేను మిగిలితిని. భారతదేశపు వేయిపడగలలో దాంపత్యభావము ఒక్కటే మిగిలినది.

**కమల :** ధర్మారావు వచ్చెను.

**పార్వతి :** ఏది? ఎక్కడ?

**కమల :** అయ్యో పార్వతీ! విశ్వనాథవారి భాష యిదని జరుక్‌శాస్త్రిగారు చెప్పార్లే.

**శారద :** విశ్వనాథవారు అడవి బాపిరాజుగారిని బాపిబావ అనేవారుట అరుంధతీ! నీ భర్తమాటల్లాగా మాట్లాడావు. గొప్ప చమత్కారివే!

**అరుంధతి :** ఆ.. నా గొప్పతనమేమిటిలే. ఇంట్లో పనీపాటా లేకపోతేసరి. విద్యలూ వేర్చుకోవచ్చు. అందమూ నిలుపుకోవచ్చు.

**కాంతం :** పనిలేదేమోగానీ నీకు పాటవుందిగదమ్మా.

**జ్యోతి :** రాజేశ్వరి తనకిష్టమైనరీతిలో జీవితాన్ని మలుచుకుంటే అదృష్టవంతురాలే.

**మధురవాణి :** ఇష్టానికి అంతెక్కడ జ్యోతీ! కన్యాశుల్క నాటకకాలంలో యాంటీనాచ్ ఉద్యమం వుండేది. సౌజన్యారావుగారు ఎంత ఉత్తములు. ఆయనకూడా మొదట నన్ను అర్థం చేసుకోలేదు. గొప్ప యాంటీనాచ్‌ట ఆయన. మరి నేనేమో ఇలాంటిదాన్నాయె. చివరికి తప్పనిసరి పరిస్థితులలో ఆయన్ని ఇరికించి...

**ఎంకి :** ఊ.. ఇరికించి....

**శారద :** ఇహ అడక్కు ఎంకీ! మధురవాణి సిగ్గుపడుతోంది.

**ఎంకి :** ఇవాళ గురజాడవారి పుట్టినరోజుట. ఆయన స్మరణతో మనమంతా ధన్యులమౌతాము.

**శారద :** అలాగే ఎంకీ!

**మధురవాణి :** ఆయన స్మరణతో నాకు ఏదో దైవభావనతో మది నిండుతోంది.

**కిన్నెరసాని :** అయితే ఇకనేం ఈ భగవద్గీత అందుకో.

**కాంతం :** తీసుకో మధురవాణి. సందేహించకు.

**ఎంకి :** ఎవరు పంపించారు కిన్నెరసానమ్మా, సౌజన్యారావుపంతులుగోరా!

**మధురవాణి :** కాదమ్మా, నాయుడుబావ

**ఎంకి :** ఆ...

**మధురవాణి :** ఔను. నువ్వేదో గిల్లికజ్జా పెట్టుకొని వచ్చినట్లున్నావు. ఎంకివంటి పిల్ల లేదోయి లేదోయి, ఎంకి నా వంకింక రాదోయి రాదోయి అని పాడుతున్నాడు.పద పద.....

(అందరూ నవ్వుతూంటారు)

సమాప్తం



**INDO-AMERICAN CULTURAL & RELIGIOUS FOUNDATION, (IACRF), INC.**
15 Lenox Street, Edison, NJ 08817
( A tax-exempt nonprofit organization registered in New Jersey -Tax ID: 22-3296764 )

proudly presents a **GRAND CARNATIC MUSIC CONCERT** by

# M.S. SHEELA - Vocal

with **Nalina Mohan** on violin and **A. V. Anand** on mridangam

## At Sri Venkateswara Temple, Bridgewater, New Jersey on SATURDAY, MAY 9, 1998 AT 5 P.M.



**M.S. Sheela**, the prime disciple of Sangeetha Kalanidhi R. K. Srikantan, is a most popular vocalist in Carnatic music. She holds a post-graduate degree in music from Bangalore University, having secured first rank and a gold medal. Her scintillating voice and fluid style keep the audience spellbound. "Here is another MSS!", is a comment from the press, comparing her to the legendary M.S. Subbalakshmi. She has many titles and honors, with over 20 cassettes to her credit. Her successful tour of North America in 1995 received rave reviews and great acclaim from ardent fans.



**Mrs. Nalina Mohan**, hailing from Karnataka, is a popular violinist. A disciple of R. K. Kesavamurthy and SriAnoor Ramakrishna, she was awarded a Govt. Of India Cultural Scholarship to continue her training. She has an M.A. in music and a gold medal from Bangalore University. She has won many awards and prizes including the prestigious "Parur Sundaram Iyer Endowment Award for Best Violinist' at Sri Krishna Ghana Sabha. She has accompanied all the top artistes of South India. She toured North America in 1995 as the violin accompanist for Smt. Sheela and shared in the credits for the fine concert tour.

# ADMISSION: $12

**TKTS & INFORMATION:**

| | |
|---|---|
| Bargavi Sundararajan | (732) 985-7499 |
| Rajam Ramanathan | (201) 666 6811 |
| Sujatha Rau | (609) 890-2182 |
| Shyamala Shankar | (914) 359-6795 |

**NOTE:**
**CD's and tapes of all programs organized by IACRF are available. Please call: (732) 985-7499**



**A. V. Anand** is one of the senior most mridangam artistes of Karnataka. He trained under the famous Ghatam Maestro K. S. Manjunathan at age six and gave his first public performance at age nine. From age 12, he started accompanying the legendary violinist Mysore T. Chowdiah. He has accompanied stalwarts like Chembai Vaidyanatha Bhagavathar, T.R. Mahalingam (Mali) and all other leading artistes of South India. He is an 'A' grade ariste of AIR and a regular performer on Doordharsan, He has also toured North America before and in 1985 was honored with the Honorary Citizenship of the City of Baltimore for his contributions to cultural promotion and understanding.

**DIRECTIONS:**

**From NJ Tpike South**: Exit 14 to 78 W. Take exit 29 to I-287 N, On 287-N take exit 22A (202/206S). Pass 4 lights (about 3 miles) and make 1st right onto Old Farm Rd. Temple on left.

**From Rte 80:** Take 287 South to Exit 22 (Pluckemin); at stop sign, keep right and immediately follow jug handle U turn to 202/206S and pass 5 lights and turn right on Old Farm Road. Temple on left.

**From PA & South Jersey** Take US IN (or NJTpk North to Exit 10) to 287N Take 22 W. After 3 mi. Take 202/206N (Morristown). Pass Hoechst Celanese on left and turn left on Old Farm Road. Temple on left.

Sat. June 13, 5 pm
**Thodur M. Krishna - Vocal**
Sangeetha Siva Kumar - Vocal support
Gayathri Balasubramanian - Violin
K. Arun Prakash - Mridangam

**INDO-AMERICAN CULTURAL & RELIGIOUS FOUNDATION, (IACRF), INC.**
15 Lenox Street, Edison, NJ 08817
(A tax-exempt nonprofit organization registered in New Jersey -Tax ID: 22-3296764 )

proudly presents a **GRAND CARNATIC MUSIC CONCERT** by

# MADURAI T. N. SESHAGOPALAN - Vocal

with **Anantha Krishnan** on the violin and **Master Anand** on the mridangam

## on SUNDAY, APRIL 19, 1998, AT 3 P.M.

At Sri Venkateswara Temple, Bridgewater, New Jersey



Madurai T.N. Seshagopalan, a/k/a TNS, is a prodigy born in Nagapattinam. At age six he caught the eye of music lovers with his tuneful rendering of devotional songs learned from his mother. Later, he trained under Ramanathapuram C.S. Sankarasivam, a disciple of Harikesavanallur Muthiah Bhagavathar. Under his careful grooming, TNS blossomed into an accomplished classical singer. Whether it is the Thyagaraja Festival in the south or the Tansen Music Festival in the north of India, he has been much sought after at major festivals of India for his virtuosity in exploring the carnatic and Hindustani systems of Indian music.

He has served as Asst. Professor of Music in the College of Music, Madras University between 1972 to 1978 and has also given national programs over All India Radio and Doordarshan.

His many concert tours have included the USA, Canada, Russia, and the Middle East. He has also earned the prestige of being the first Indian vocalist invited by the Adelaide, Perth and New Zealand international festivals in 1986.



Anantha Krishnan belongs to the Sishya parampara of the Music Trinity - Muthuswami Dikshitar. He learnt from his father Sri Anantha Rama Iyer and gave his first solo concert at age eleven. Since then he has been accompanying all senior musicians like D. K. Pattammal, D.K. Jayaraman, Dr. Viswanathan, N. Ramani, K.V. Narayanaswamy, TV Sankaranarayanan, TN Seshagopalan, among others and the present generation musicians. He has also learnt Hindustani violin from Maestro Pandit VG Jog. He has toured several countries - UK, Switzerland, Canada, France, Germany, etc. At present, he is settled in New Jersey, USA and heads a software corporation.



Master Anand (Anantha Raman Krishnan), is a disciple of Padmashri Palghat R. Raghu and was initially trained by his uncle Sri R. Ramkumar.
Anand, aged 14 years, gave his first concert at age 8, at Thyagaraja Festival in New Jersey. His accompaniment to kritis are full of nuances of artistic beauty and technical precision. Anand has participated in the music festivals in India and USA and has accompanied senior vidwans such as Prof., T.N. Krishnan, Palghat Sri K.V. Narayanaswami, flute Dr. N. Ramani, Sri M.S. Gopalakrishnan, Mandolin Maestro U. Srinivas, Chitravina Sri N. Ravikiran, among many others. He is a recipient of several awards, notable among them being Viswapriya Sponsorship award for young talent, Best Junior Artist from Narada Gana Sabha, and Best Junior Mridangist Award from Music Academy, Madras.

## ADMISSION: $12

### TKTS & INFORMATION:

| | |
|---|---|
| Bargavi Sundararajan | (732) 985-7499 |
| Rajam Ramanathan | (201) 666 6811 |
| Sujatha Rau | (609) 890-2182 |
| Shyamala Shankar | (914) 359-6795 |

**NOTE:**
**CD's and tapes of all programs organized by IACRF are available. Please call: (732) 985-7499**

### DIRECTIONS:

**From NJ Tpike South**: Exit 14 to 78 W. Take exit 29 to I-287 N. On 287-N take exit 22A (202/206S). Pass 4 lights (about 3 miles) and make 1st right onto Old Farm Rd. Temple on left.

**From Rte 80:** Take 287 South to Exit 22 (Pluckemin); at stop sign, keep right and immediately follow jug handle U turn to 202/206S and pass 5 lights and turn right on Old Farm Road. Temple on left.

**From PA & South Jersey** Take US IN (or NJTpk North to Exit 10) to 287N Take 22 W. After 3 mi. Take 202/206N (Morristown). Pass Hoechst Celanese on left and turn left on Old Farm Road. Temple on left.

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE 90's

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
☎ (732) 396- 4860
fax- (732) 396-9569

1129 BROAD ST.
SHREWSBURY, NJ 07702
☎ (732) 460-1335
fax- (732) 460-9779

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings Plan
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Visitor's Medical Insurance

**RETIREMENT PLANS**

* IRA and Keogh Plans
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan
* Funding Options: Securities and CDs

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds Zero Coupon Bonds

**ANNUITIES**

* Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# పుస్తకాలు

పుస్తకాలు.
ఆల్మైరాల వల్మీకాల్లో
మౌనంగా తపస్సుచేసుకుంటున్న మహర్షులు
తమను తామే ఎగరేసుకుంటూ
అక్షరాల జెండాలై నిలిచిన మహాకవుల మస్తిష్కాలు

పుస్తకాలు
అనంత కాలవాహినీ తీరంలో
జాతి నిర్మించుకున్న సమున్నతమైన లైట్‌హౌసులు.

పుస్తకాలు
నిరంతర విజ్ఞాన క్షీరధారల్ని
గంగా గోదావరులుగా ప్రవహించే మాతృదేవతలు.

చిరిగిన చొక్కా ఐనా తొడుక్కో
మంచి పుస్తకం కొనడం మానకు.
ఇది ఆర్యోక్తి.
ఎంతమంచిపుస్తకమైనా
సెకండ్‌హ్యాండ్ బుక్‌స్టాల్‌కి అమ్మేసి
మొదటి ఆట సినిమాకి టికెట్ కొను.
ఇది నేటి సూక్తి.

మా ఊళ్ళో గోడలు సినిమావాళ్ళ వాడలు
అన్నీ సర్వోత్తమ గ్రంథాలయాలే!
అక్కడరోజూ నిత్యనూత్న నగ్నదృశ్య కావ్యావిష్కరణమే
పెద్దనగారు ఊహించలేని
బాహుమూల సౌందర్యాలూ, పాలిండ్ల అందాలు
మాచేత చదివించే ప్రబంధాలే! రసగ్రంథాలే!

పుస్తకం.
చేయిపట్టి సన్మార్గంలో నడిపించే ఇల్లాలు.
మరి బెడ్‌రూమ్‌లో నేరుగా తిష్టవేసిన
కామినీ పిశాచం?
అది వేయిచానెళ్ళ జడలభూతం.
కోటికోటి హొయళ్ళతో మీదపడే
పద్మినీజాతి దయ్యం.

అది
ఏ ఆచ్ఛాదనాలేని హృదయాంజలి సౌందర్యం.
వెర్రెక్కించే 'వీ' పిచ్చిగాంధర్వం.
సినీపాటల కులాసా, మిడ్‌నైట్ మసాలా
సెక్స్, హింస, మాఫియా, మార్ఫియా.
అది మూఢనమ్మకాల రహస్యం.
కళంకిత సమాజానికి పెద్ద చేతబడి.
రాక్షసనాట్యానికి
నట్టింట్లోనే నట్టువాంగం చేసే
మహమ్మారి. అది మహంకాళి.

చూసినంతమాత్రంలోనే సద్యోవిజ్ఞానం
విన్నంతమాత్రంలోనే మహా జ్ఞానం.
దాన్ని ఇంట్లోనే వదలి
గ్రంథాలయం దాకా వెళ్ళాలా?
పేజీలు తిప్పి, చదివి
బుర్రపాడుచేసుకుని శ్రమపడాలా?
హే పుస్తకమా! నీకో నమస్కారం!

ఇప్పుడు పుస్తకాలు
బీరువాల్లో బారులుగా నిలిచి
పాఠకరాముళ్ళకోసం ఎదురుచూస్తున్న అహల్యలు.

ఇప్పుడు పుస్తకాలు
శిథిల గృహాంతరంగాల్లో
తలకిందులుగా వేలాడే గబ్బిలాల ఎదురుచూపులు.

కొన్ని పుస్తకాలు
దుశ్శాసన వస్త్రాపహరణానికి గురై
చిరిగి జీర్ణించిన ఏకైక వస్త్రకలు.
అవి పంచభర్తృకలు కావు. ప్రపంచ భర్తృకలు.

మరికొన్ని పుస్తకాలు
ఎపుడూ రాని శ్రీరాముడికోసం
ఎత్తుకుపోయిన ఏ రావణాసురుడి చెత్తబుట్టలోనో
ఎదురుచూస్తున్న సీతా పతివ్రతామతల్లులు.

ఈ కూడలిలో నిలిచి
ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుందాం
అగమ్యగోచరమైన తుఫానులో చిక్కుకున్న
నావలో కూర్చొని లైటుహౌసులు వెతుక్కుందాం

గ్రంథాలయాలే
జాతిదేవాలయాలుగా మారాలి
ఊరూరా కాంతిగోపురాలై నింగికి లేవాలి.
అవి అక్షరాల కాగడాలై
చీకటిని చీల్చి చెండాడాలి.

అనవసర వ్యామోహాల్లో కొట్టుకుపోతున్న ఆధునికత
తనకు పాలిచ్చి పెంచిన గ్రంథాలయం తల్లిని
రోజూవెళ్ళి చూడాలి. పలకరించాలి.
అందుకోసమే ఆమె కన్నీళ్ళ మసకచూపులతో
ఎదురుచూస్తున్నది.
ఆమెను మరిచిపోతున్న అజ్ఞానానికి
జాలిపడుతున్నది.

మళ్ళీ విజ్ఞానం గంగలై కావేరులై
గ్రంథాలయాలనుండి ప్రవహించాలి.
రీడింగ్‌రూమ్ రిజర్వాయరునుండి
రీజనింగ్ అన్నివైపులా ప్రసరించాలి.

మరో వివేకానంద, వీరేశలింగం
ఒక గిడుగు, మరో గరిమెళ్ళ
ఒక శ్రీ శ్రీ, మరో రాచకొండ, మరో గురజాడ
మరో మరో మరో మానవశిఖరం ఇక్కడే పుట్టాలి.

నాకల నిజం అయేవరకూ
ఈ కలవరింత ఫలించేవరకూ
ఈ కాగడా చెయ్యిమీదకెత్తి
గ్రంథాలయంవైపు దారి చూపెడుతూ
ఇలాగే నిలబడతాను.
ఇక్కడే నిలబడతాను.

–దూసి ధర్మారావు
Srikakulam, AP

# VENKAIAH DAMA MS. CLU. ChFC

## INSURANCE, PENSION & ESTATE PLANNING

143-02 45TH AVENUE (**HINDU TEMPLE BLOCK**) FLUSHING, NY 11355
Phone: (718) 762 7173 & 886 4077 Fax: (718) 359 7384

LOW COST LEVEL PREMIUM TERM
NO COST PERMANENT INSURANCE
SHORT PAY LIFE
SECOND TO DIE INSURANCES
DISABILITY INCOME
EDUCATIONAL PLANS

OVERHEAD EXP. PLANS
FIXED ANNUITIES
VARIABLE ANNUITIES
PENSION PLANS
IRA & KEOGH PLANS
PROFIT SHARING & 401 K PLANS



**500,000 Level Premium Term Insurance**

| | 10 yr. Level | | 20 yr. Level | |
|---|---|---|---|---|
| | **Male** | **Female** | **Male** | **Female** |
| 20 | 339 | 264 | 374 | 299 |
| 30 | 349 | 269 | 399 | 319 |
| 40 | 574 | 499 | 744 | 649 |
| 50 | 1064 | 839 | 1429 | 1164 |

**Low Premium Permanent Insurance**

**200,000 Insurance**

| | Yrly. Prem. | | Yrs. Payable | | 20 yrs. | | Cash Value Age 65 | |
|---|---|---|---|---|---|---|---|---|
| | **Male-Female** | | **Male-Female** | | **Male-Female** | | **Male-Female** | |
| 20 | 1656 | 1410 | 13 | 12 | 40880 | 34460 | 277000 | 245700 |
| 30 | 2218 | 1870 | 12 | 12 | 58550 | 49290 | 180600 | 150690 |
| 40 | 3282 | 2684 | 10 | 11 | 71370 | 62800 | 101900 | 89750 |
| 50 | 4848 | 3798 | 10 | 11 | 96340 | 85270 | *96340 | *85270 |

*@ 70

Premiums and results are for those in good health & Non-smokers.

**Northwestern Mutual Life®**

The Quiet Company®

# మెఱుపులు : మనము, మన మునిమనుమలు

– వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ.

మన శరీర స్వస్థత, మన ఆర్థికసౌభాగ్యం మన ధ్యేయాలలో నిరంతరం ఉంటాయి. మనపిల్లల మంచికూడ మనదృష్టిలో ఉంటుంది; మన వారసత్వం సవ్యంగా అధికంగా వారికి దక్కే అదృష్టంకోసం మనం పాటుపడతాము, ఒక్కొక్కప్పుడు మన తక్షణానందం తృణీకరించి కూడ. మన మనుమలు మనుమరాండ్ర విషయం వచ్చేసరికి, ఇలాగే కొంత తపన ఉన్నా, మన పిల్లలు మధ్య ఉన్నారు గదా ఒక వంతెనగా. వారు ఎక్కువ ఆసక్తితో ఈ విషయం సమీక్షించుకుంటారు అన్న భావం కొంతగానైనా మనకు కలుగుతుంది. ఇక మునిమనుమల తలంపు రాగానే, "సరే అప్పటికి వారే చూసుకోగలరులే" అన్న దృష్టి చెలరేగుతుంది. మునిమనుమలను గూర్చిన ఆలోచన ఒకటి మనస్సుకు తట్టితే, "ఆ, ఎంతవఱకు మనం తాపత్రయం పడగలం. భగవద్గీత ఏం చెప్పింది?" అనుకుంటూ ఉంటాము. ఇది సాధారణంగా లోకంలో మనం చూస్తున్న వైఖరి.

అయితే మన మునిమనుమలు కూడ ఒకనాడు ఈ నేలమీద నడుస్తారు. నిక్కమే. మనం ఎలా నడుస్తున్నామో, భరతుని పంక్తికి ఎన్ని వందల, వేల తరాల ఇవతలగానో. ఈ నీతి యేమంటే, భావిని, దీర్ఘభావిని గూర్చిన ఆలోచనలు అవసరాలుకావు. ముందుతరాలవారి శ్రేయస్సు, సౌభాగ్యం మన దృష్టిలో ఉంచుకొనక తప్పదు. ఈ జీవితరథం తరాల మజిలీలలో అనవరతం సాగుతూనే ఉంటుంది.

ఒక విచిత్రమేమంటే, మన ముందుతరాల వారి సౌభాగ్యం మనకు ఆనందదాయకమే కాని, అకారణంగా మనకేదైనా ఆర్థిక-ఆటంకం కలిగితే, "అదా యిదా" అన్న తూకం, తొలిలో అదృశ్యంగాను, క్రమంగా బహిరంగంగాను రేకెత్తుతుంది. మన ప్రస్తుత-ఆర్థిక సౌభాగ్యంకోసం ఎన్నో ప్రయత్నాలను చేస్తున్నాం, వాటి సౌభాగ్యపు వారసత్వమే కాక కాలుష్య వారసత్వం కూడ మన మునిమనుమలకు సమర్పిస్తున్నాం-ముఖ్యంగా పర్యావరణ (ఎన్విరాన్‌మెంటు) రంగంలో.

తేలికపదాలలో చెప్పవలెనంటే దీని తాత్పర్యం ఈ విధంగా ఉంటుంది. మన రోడ్లమీద పరుగెత్తే వాహనాలు ఆకాశంలోకి వదలే విషవాయువులు, పొగలు, ఇప్పటికే దుర్భరంగా ఉన్నాయి, ఎన్నో నగరాలలో. ఈ మధ్య ఒకరు "మన భాగ్యనగరంలో ఎలా ఉన్నదనుకున్నారు, ఒక గంటసేపు బైటకు వెడితే చాలు, ముక్కులు దిబ్బిడలు పడతాయి, కనులు ఎఱ్ఱపడి నీరుకారుతుంది, గొంతుకలో గురకలు పుట్టుకువస్తాయి, మన అదృష్టం బాగుండకపోతే దగ్గు, జ్వరం అన్నీ వస్తాయి" అన్నారు. ప్రక్కనున్న ఒక బెంగళూరాయన యిది విని "మీరీమధ్య మా ఊరు రాలేదేమో, అది యింకా గొప్పగా ఉన్నది" అనగానే, ఒక ఢిల్లీవాలా నవ్వుతూ అన్నాడు "ఎందుకలా గింజుకుంటారు, మీ ఒపిక నదీజలాల పోట్లాటలకు దాచుకొనండి. కురువంశం నుంచి కీర్తిగడించి, మొగలాయి చక్రవర్తుల మెప్పుకు నోచుకొని, రవి అస్తమించని విశాల ఆంగ్లేయ సామ్రాజ్యానికి భూషణంగా నిల్చి ఉన్న ఢిల్లీ ఈనాడు ఎలా కారుపొగలతో -రాజకీయాలు కాదండోయి- నిండి ఉన్నదో గమనించండి.

నిజమే, ఒక్క భారతదేశంలో ఏమి కర్మ, దాదాపు అన్ని దేశాలలోను వివిధశ్రేణులలో ఇలాంటి దౌర్భాగ్యం క్రమక్రమేణా పెనుభూతంగా ఆకృతి దాల్చుతున్నది. బ్రెజిలులోని సావాలో నగరంలో - ఆర్థికాభివృద్ధిలో మేటియైన నగరం-రోజుకు వెయ్యి క్రొత్తకార్లు రోడ్లమీద ప్రవేశిస్తాయట. పదునాలుగు మిలియన్ ప్రజలున్న కైరో నగరంలో-ఒక పురాతన నాగరికతకు తలమానికమైన ప్రాంతంలో-మిలియన్ కార్లు ఉన్నవట. టోకియోలోనూ ఇంతే. మెక్సికో నగరం ఈ దౌర్భాగ్యంలో ఎంత ఔన్నత్యం అందుకొన్నదో చెప్పనక్కఱలేదు. లండన్‌లో రవాణాకాలుష్యానికి, గుండెజబ్బులకు ఎంతో సన్నిహిత నిష్పత్తి ఉన్నదని యీ మధ్యనే శాస్త్రజ్ఞులు ప్రకటించారు.

ఈ ప్రముఖ ఉదాహరణలన్నీ ఒకటే ఉపసంహారానికి త్రోవచూపుతాయి. ఆర్థిక కారణాలవలన అమిత విస్తరణ చెందుతున్న ప్రధాన నగరాలలో ప్రజల ఆరోగ్యం క్షీణిస్తున్నది, ఇప్పటికే. మన మునిమనుమలు, మునిముని మనుమలదాకా మన ఆలోచనాపరిధిని పెంచుకోనక్కఱలేదు. రోడ్లమీద ప్రమాదాలు విరివిగా సంభవిస్తున్నాయి.

ఇదంతా పర్యావరణగ్రంథంలో ప్రథమాధ్యాయం మాత్రమే. మిగతవి గమనించండి. మన నదులు కలుషితం అవుతున్నాయి. మనము త్రాగే నీటి వనరులు చెడిపోతున్నాయి. మన జల ప్రవాహాలలో చేపలు మొదలయిన జీవసంతతికి తీరని ముప్పు వాటిల్లుతున్నది. మన సముద్రజలాలు కలుషపూరితములై అందులో మనకు ప్రకృతిసిద్ధంగా అందుతున్న వస్తుజాలానికి అంతరాయం కలుగుతున్నది. యంత్రాగారాలు ఆకాశంలో స్వేచ్ఛగా వదలే పొగలు, రసాయనిక వాయువులవల్ల తాజ్‌మహల్, పిరమిడ్సు వంటి విఖ్యాత సౌందర్యాలు క్రమంగా నీరసిస్తున్నాయి. ప్రకృతి మనకిచ్చిన జంతువైశిష్ట్యాలలో ప్రముఖమైనవి-ఏనుగు, రైనాసెరస్ మొదలయినవి-అదృశ్యమయ్యే రోజు సమీపిస్తున్నది. చెట్లు కొట్టివేయబడుతున్నాయి, అరణ్యాలు అల్పమైన దుబ్బులుగా మారుతున్నాయి, అవికూడ క్రొత్తక్రొత్త గృహసముదాయాలకు దారినిస్తున్నాయి.

ఈ విధాలుగా మానవులు, పక్షులు, జలచరములు, జంతువులు, అరణ్యాలు శ్రేయస్సులో తగ్గుముఖంగా ఉండటం నేటి పర్యావరణ యొక్క బృహత్-సంకటం.

ఇంతేకాదు ప్రపంచపు శీతోష్ణస్థితికే తీరని ద్రోహం జరుగుతున్నది. ఇది నీకు-నాకు-మనకు ఈ దినమే కలిగే అనర్థం, అపాయం కాదు; ఇది మన మునిమనుమలకు, భావిలో ప్రపంచమంతకు కలుగనున్న ఘోరానికి నాంది. క్రిందటి 200,000 ఏళ్ళలో కన్న మిక్కుటంగా ప్రపంచపు ఉష్ణోగ్రత ప్రస్తుతం పెరుగుతున్నది. విషవాయువులను పర్యావరణ లోనికి ప్రబలంగా వదులుతూ ఉండటం దీనికి ముఖ్య కారణం. ప్రపంచజనాభాలో నాలుగు శాతమైన అమెరికా వారు ప్రపంచపు విషవాయువులను ఇరువది శాతంగా వెదచిమ్ముతున్నారు. ఈ రకమైన గోళోష్ణతను అరికట్టక పోతే, వచ్చే శతాబ్దంలో ఉష్ణోగ్రత పెరగటమే కాక, సముద్రం కనీసం రెండు అడుగులు పైకి లేస్తుందని శాస్త్రజ్ఞులు లెక్కవేస్తున్నారు. దాని పర్యవసానం తేలికగా అర్థం చేసుకోవలెనంటే, ఎన్నో తీరప్రదేశాలు వఱదలలో కొట్టుకుపోతాయి. అమెరికాలో ఫ్లారిడా, లూసియానా మొదలగు రాష్ట్రాలలో 9,000 చదరపు మైళ్ళు వఱదలపాలవుతాయి; బంగ్లాదేశ్‌లో 17 శాతం నివాసయోగ్య స్థలం నీట కలుస్తుంది, ఆరు మిలియను ప్రజలు బాధననుభవిస్తారు; కొన్ని ద్వీపాలు-మాల్ దెవిస్ వంటివి-కేవలం అంతర్ధానం కావచ్చును.

ఈ దుర్భర పరిస్థితులను సాంకేతికంగా గుర్తించి, తగురీతిని ప్రతిదేశం తన విధానాలను దిద్దవలసి ఉంటుందన్న ఆవశ్యకత తెలిసికొని, అయిదు ఏళ్ళ క్రింద రియోడిజనీరోలో ఒక ప్రపంచ మహాసభ జరిగింది. ఎంతవఱకు ప్రపంచం అభివృద్ధిమార్గంలో ఉన్నది అని విచారించటానికోసం, ఇటీవల (1997జూన్‌లో) తిరిగి ఒక ప్రపంచ సభ జరిగింది న్యూయార్కులో, యునైటెడ్ నేషన్సు ఆధ్వర్యంలో. ఈ విషయానికి గల ప్రాముఖ్యం వలన, 199 దేశాలు అందులో పాల్గొన్నాయి; క్లింటన్ వంటి ప్రపంచనాయకులు ఉపన్యాసాలిచ్చి తమకు గల ఉద్దేశ్యాలను వెల్లడిచేశారు. ఈ సభకు అధ్యక్షత వహించిన రజానీ ఇస్మాయిల్ తన ఉపసంహార వాక్యాలలో ఈ క్రిందివిధంగా పలికాడు: "ఈ సభ సాధించిన ఫలితాలు చాల స్వల్పమైనవి; మంచినీళ్ళ సదుపాయం, అడవుల ఉపయోగం, వంటి అంశాల మీద చిన్నచిన్న ముందడుగులు వేశారు. పర్యావరణ సంరక్షణ మీద ఒక ప్రభావవంతమైన ప్రణాళిక కోసం ప్రయత్నించారు గాని, సభ్యుల పరస్పర-అనంగీకారాలతో దానిపైన ఒక సమగ్ర సూచన కూడ చేయలేకపోయినారు."

ఎందుకిలా జరిగింది? ప్రభుత్వాలకు పర్యావరణకు జరుగుతున్న అపాయం తెలియదా? బాగా తెలుసు. మఱి?

కొంత వివరంగా ఆలోచించుదాం. ఈ సమస్య ఈనాటితో గాని, మఱొక అయిదు సంవత్సరాల తరువాతి ప్రపంచ మహాసభతో గాని తీరదు. ఈ సభాధ్యక్షుడు చెప్పినట్లు వెనుకటి (రియో) సభలో గోచరమయిన ఆతురత చల్లారింది, అన్ని తరగతులకు చెందిన దేశాలలోను. కారణం: ఇందులో ఎన్నో క్లిష్టాంశాలు ఉన్నవి, అతి శక్తిమంతమయినవి.

పర్యావరణను సంరక్షించవలెనంటే ప్రభుత్వాలు చేపట్టవలసిన విధానాలు ఎంతో వ్యయకారకములు. విషవాయువులను ఆకాశంలోకి ఊదే వాహనాలను నియంత్రించవలెనంటే వాటిమీద తగురీతిని పన్నులు వేయవలసి ఉంటుంది. అవి ప్రజలు భరించలేమని ఆందోళన చేస్తారు, ఇది క్రమంగా రాజకీయ పరిణామాలకు దారితీస్తుంది. ఎప్పుడో ముందు తరాల వారి కోసం మనం ఇంత కఠినమైన పన్నుల విధానానికి లోనుకావలెనా అని చాలమంది గోలపెడతారు.

విషవాయువుల విసురుడును తప్పించునట్లుగా చట్టాలను చేయవచ్చును గాని, అవి ఆచరణలో పెట్టటం అంత సులభం కాదు. పైగా ఈ నిబంధనలకు కట్టుబడవలెనంటే వాహనాలే కాదు, అంతకన్న ముఖ్యంగా పారిశ్రామిక యంత్రాగారాలు ఎక్కువ పెట్టుబడులను పెట్టవలసి ఉంటుంది, పర్యావరణకు అనుకూలమయిన యంత్రాలను, ఉత్పాదనమార్గాలను ప్రవేశపెట్టటానికై. ఈ విధంగా ఆర్థికంగా దేశానికి ప్రస్తుతకాలంలో కొంత ఇబ్బంది ఏర్పడుతుంది. భావిలో, దగ్గఱలోగాని దూరంగాగాని, ప్రయోజనం ఉన్నమాట నిజమే కాని, మనము మన మునిమనమలు అన్న భేద శ్రేయస్సులు - బహిరంగంగా ఉద్ఘాటించబడకపోయినా - తప్పక పైకి వస్తాయి. రియో సభలో అంగీకరించబడినట్లు విషవాయువు-ఉచ్ఛ్వాసము తగ్గకపోగా, అమెరికాలో, సుమారు 13 శాతంగా పెరిగింది. మీకు జ్ఞప్తి ఉంటుంది అనుకుంటాను ఆ మధ్య తాజ్‌మహల్ సంరక్షణార్థం కొన్ని సమీపయంత్రాగారాలను మూసివేయవలెనన్న ఆందోళన చెలరేగగానే, పారిశ్రామికాధిపతులందఱు బారులు తీర్చి గోల చేశారు, మేము కదలము, అని.

ఒక విధంగా అమెరికాలో కన్న యూరప్‌లో - ముఖ్యంగా ఇంగ్లండు, జర్మనీలలో- పర్యావరణ హితమైన ప్రభుత్వచర్యలు ఎక్కువగా తీసికొనబడినాయి, కాని యివి చాలవు.

అభివృద్ధి చెందుతున్న దేశాలు (డెవెలపింగ్ కంట్రీస్) ఇలాంటి సదుద్దేశాలకు సుముఖతరంగా ఉంటాయని అనుకుంటారేమో, కాదు. వారు ఆర్థికాభివృద్ధి ఎంతగానో సాధించవలసి ఉంది కనుక, మిగత దేశాలతో వ్యాపార స్పర్ధతో గెల్వవలసిన ఆవశ్యకత ఎంతో నిశితంగా ఉన్నది కనుక, ఖర్చులను ఇనుమడించే విధానాలకు పారిశ్రామిక వేత్తలు ఎదురు అవుతున్నారు. "ముందు మనం వృద్ధి చెందనీయండి, తరువాత ఈ ధ్యేయాలు సాధించుదాం" అన్న దృష్టి వారిలోను, ప్రభుత్వంలోను చెలరేగుతున్నది. ప్రభుత్వాల రాజకీయ దౌర్బల్యం వల్ల ఈ సరణి యింకా స్ఫుటమవుతోంది. కొందఱు పైకి మృదువుగా సభలలో మాట్లాడుతారు, కొందఱు అదీ చేయలేరు; ఫలితం ఒకటే. ప్రభుత్వాల రాజకీయ దౌర్బల్యం వల్ల ఈ సరణి యింకా స్ఫుటమవుతోంది.

కొందఱు శాస్త్రజ్ఞుల పరిశోధక వ్యాసంగాలమూలంగా ఇండియా, చైనా వంటి దేశాలు-ఎక్కువ అభివృద్ధిలో ఉన్నవి- గ్రీనేమేస్ గాసులు, మెథేన్ మొదలయినవి అధికంగా వదలి పర్యావరణను కలుషితం చేస్తాయి, రాబోయే సంవత్సరాలలో. ఇవి అరికట్టటానికి వారికి సిద్ధాంతికంగా ఆటంకం ఏమీ లేదు, కాని కావలసిన పథకాలను పన్ని వాటిని విజయవంతం చేయవలెనంటే వారి దగ్గఱ ఉన్న ధనసంపత్తికి అది సాధ్యంకాదు. అంగీకారం ఉంది, ఉత్సాహం ఉంది, కాని నిర్వాహక శక్తి వలసిన ధనం వారియొద్ద లేదు. ఏం చేయగలరు?

అయితే ప్రపంచం అవిభక్తమైనది గదా. వారు కాని మఱెవ్వరు కాని ఆచరణలో పెట్టలేని విధానాలను ఆచరణలోకి తీసుకురావటానికి ధనవంతమైన దేశాలు సాయం చేయాలి, అని వెనుకబడ్డ దేశాల వారి అభిప్రాయం. ఇలాంటి పరస్పర-ఆర్థిక వ్యవహారాలకు మిగత ఎన్నో రంగాలలో ఇప్పటికే ఆచరణయోగ్యమయిన అంగీకృతి ఉన్నది. అది మఱింతగా పొడిగించవలెనని, వెనుకబడ్డ దేశాల వాదం-పర్యావరణరంగానికి కూడ.

లేదా, తమ అనారోగ్య దుష్ఫలితాలెలాగో ఉంటాయి, కాని తమకు ఉత్పాదన పెట్టుబడులు తగ్గుతాయి. సాంవత్సారిక వ్యయాలు కూడ తగ్గుతాయి. ఆవిధంగా అభివృద్ధి చెందిన దేశాలతో తమ పోటీబలం ఎక్కువవుతుంది. ఇది నైతికంగాను, దీర్ఘకాలదృష్టిలోను సమంజసమయిన ప్రవర్తన కాదు, అయినా ప్రస్తుతమన్నది భావికన్న వాస్తవతరమైనది గదా!

ఈ విషయాలన్నీ అలా ఉండగా, ప్రస్తుతకాలంలో మఱొక ఆర్థిక పరిణామం పర్యావరణాంశాలను క్లిష్టతరం చేస్తున్నది, అన్ని తరగతులకు చెందిన దేశాలలోను. ఈ క్లిష్టత అభివృద్ధి చెందుతున్న దేశాలలో మఱింత ప్రత్యేకంగా ఉన్నదని, పరిశీలన వలన, తెలుతుంది. ప్రైవేటీకరణము అన్న నూతన విధానం ప్రపంచమంతా వ్యాప్తి చెందుతున్నది-అనగా ప్రభుత్వానికి చెందిన పరిశ్రమలను, సంస్థలను, ప్రైవేటు రంగానికి మార్చటం. ఈ చర్య చాలవిధాల శ్రేయస్కరమే కావచ్చును. కాని నూతన యజమానులు తమ లాభాలకోసం తాపత్రయపడుతూ పర్యావరణ సంరక్షకమైన వ్యయాలను తగ్గించుకుంటారు. ఉన్న చట్టనిబంధనలు ఏదోరకంగా అతిక్రమిస్తారు, చివరకు ఉద్యోగులకు-సాన్నిహిత్యంతోనైనా. యజమాని ప్రభుత్వమయితే వలసిన విధానాలు అవలంబించి, వలసిన ఖర్చులు, పెట్టుబడులను పెట్టగలదని మనం సాధారణంగా తలచవచ్చును. అప్పుడు మాత్రం నికరాదాయాలు తగ్గవా అంటే తప్పక తగ్గుతాయి, కాని ప్రభుత్వానికి అదొక నిరవరోధకమైన సమస్య కాదు.

ప్రైవేటీకరణ జరుగుతున్నప్పుడే ఉత్తరోత్ర అవలంబించ వలసిన పర్యావరణ రక్షణలను సమగ్రంగా సూత్రీకరించవలెనన్న సూక్తి సైద్ధాంతికంగా

నిరాక్షేపణీయం. కాని ఆచరణలో దానిపైన మెల్లకన్ను వేయటం జరుగుతుంది. సంస్థలను కొనుక్కునే వారు–ముఖ్యంగా విదేశీయులు–ఉత్సాహంతో ముందుకు రావలెనంటే, యిలాంటి వ్యయకారక నిబంధనలు అవరోధాలవుతాయి. ఎన్నో దేశాలకు విదేశద్రవ్యాల రాక చాల ఆనందకరమే కాక, అత్యవసరం కూడ. ఈ విధమైన చిక్కులలో పడ్డ దేశాలలో చివరకు పర్యావరణ ముఖప్రీతి–ఆదర్శంగా పరిణమిస్తుంది. కన్నుమూయరాని–లేని–ఇక్కట్టు మాత్రం ఒకటి ఉంది: కార్మికుల అనారోగ్యం. దీనికి ఏదో విరుగుడు కనిపెడతారు; అది యెంత ఫలవంతమో, దేవునికెఱుక.

స్వయంగా ఆరోగ్యం క్షీణిస్తే తప్ప, పర్యావరణ అన్నది "మన" సమస్య కాదు, వాళ్ళది మన మునిముని మనుమలది. ఇలా అని నేను నిర్ధారించడం లేదు, మనం ప్రభుత్వాలు సాధారణంగా నిద్రపోతున్నట్లు గమనిస్తున్నాం.

ముగింపులో "మన–ముని మనుమల" వైరుధ్యానికి ఒక ఇటీవలి స్థానిక–ఉదాహరణ ఇస్తాను. అమెరికాలో ప్రసిద్ధమైన లేక్ టాహో(Lake Tahoe) విశ్రాంతి, వినోదాలకు చక్కని స్థలం, సుందరమైన నీటి జలశయ్యతో. పడవ వినోదాలనేకం సంతోషంతో చేయటానికి ఈ సరస్సు అతి ఆకర్షవంతంగా ఉంటుంది. అయితే పర్యావరణ దృష్ట్యా జరుగుతున్నదేమంటే, కొన్ని యేళ్ళ క్రింద 200 అడుగుల లోతు వఱకు స్వచ్ఛంగా కనపడే జలాలలో ఈవేళ 40– 50 అడుగులకు మించి స్వచ్ఛత గాని శయ్యాగుణంగాని లేదు. పడవల గ్యాసులను గట్టిగా నియంత్రణ క్రిందకు తీసికొని రాకపోతే ఈ స్వచ్ఛత క్రమంగా బాగా తగ్గుతుంది, జలశయ్య ఆకుపచ్చగాను, అనాకర్షవంతం గాను తయారవుతుంది. అప్పుడు లేక్ టాహో ప్రాంతం కెసీనోలకు మాత్రం ప్రసిద్ధంగా మిగులుతుంది. అది మన మునిమనుమల గతి, కారణం ఈనాటి మన క్రీడారతి....... ✿✿

*(ఈ సారి శ్రీ రామనాథం గారు నాకు అత్యంత ప్రియమైన, ఆర్థికంగా లాభదాయకమైనవాటిని గూర్చి వ్రాశారు. 20 సంవత్సరాలనుండి సౌరశక్తినుపయోగించి ఇంటికి, వేడినీటిని, ఆవిరిని తయారుచేసే ప్రక్రియను పరిశోధించి దానికి వలసిన పరికరాలను తయారుచేస్తున్నాను. మొదట్లో అమెరికా దేశంలో హీటింగ్ ఆయిల్ ఖరీదు ఎక్కువగా ఉన్నందువల్ల, మిడిల్ యీస్ట్‌నుండి తక్కువ ఉత్పాదన జరుగుతున్నందువల్ల, ఈ పరికరాలకు బాగా గిరాకీ ఉండినది. అయితే 1985 లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలఫలితంగా ఈ పరిశ్రమ బాగా దెబ్బతినింది. అయితే ఐరోపాదేశాలలో వీటిని విరివిగా ఉపయోగిస్తున్నారు. ఆర్థికంగా వారికి ఈ పరికరాలు అందుబాటులోకి లేకపోయినా రామనాథంగారు చెప్పినట్లు తమ మునిమనుమలకు ఉపయోగపడుతుందనీ, వాతావరణ కాలుష్యం కొంత తగ్గడానికి సహాయంచేస్తున్నాం అనే భావనలతో వారు విరివిగా వీటిని వాడుతున్నారు. రెండువారాల్కకితం టర్కీ దేశం వెళ్ళినప్పుడు ప్రతి యింటిలో వేడినీటికని సౌరశక్తినే వాడుతున్నారు. ప్రభుత్వంకూడా ఇందుకు సహాయపడుతుంది. టర్కీ దేశ వాతావరణం మన హిందూదేశవాతావరణానికి సమీపంలో ఉంటుంది. కాబట్టి హిందూదేశంలో వీటిని విరివిగా ఉపయోగించవచ్చును. అయితే ప్రజలకు ఈ విషయం తెలియకపోవడం వల్ల, ప్రభుత్వం అశ్రద్ధవల్ల జాప్యం జరుగుతున్నది. మాజీ ప్రధానమంత్రి పి.వి నరసింహారావుగారు ఇందుకై అత్యంత కృషి జరిపారు. కానీ, సంభవిస్తున్న రాజకీయపరిణామాలవల్ల ఈ ప్రణాళికలను అమలు పెట్టడం జరగడం లేదు.*

*పై విషయమే గాక, మనదేశంలో ఈ వాతావరణ కాలుష్యనివారణకు మనం చేయవలసినవి, మనకు అందుబాటులో ఉన్నవి ఎన్నో ఉన్నాయి. ఆంధ్రదేశం వెళ్ళివచ్చిన అందరూ హైదరాబాదువంటి నగరాలు 'డర్టీ' గా ఉన్నాయని ఛీదరించుకోవటం మనం వింటూనే ఉన్నాం. అయితే మనవారుంటున్న వీధిలోని వారందరూ కలిసి ఇంటిలోనే కాకుండా, బయటకూడా పరిసరాలను పరిశుద్ధంగా ఉంచవలసిన అవసరం ఉందని గ్రహించి, తగు ప్రణాళికలను ప్రభుత్వ ప్రమేయం లేకుండా రచించవచ్చునుగదా. అందుకై మనం దోహదం చేయవచ్చుగదా. ఇంటిలోనివారికి ఖరీదైన బహుమతులను తీసుకవెళ్ళినా, అందులో ఇరవై శాతం ఇంటి బయటి కలుషితవాతావరణ నివారణకు కేటాయిస్తే మన (మనవారి) మునిమనుమలకు శుభ్రమైన పర్యావరణమును అందించినవాళ్ళమవుతాము. మరి మీరేమంటారు?..........*

*.కి.ర.)*

## NEW YEAR GLOW

No matter the distance
even thousand miles away.
A day like New Year
brings us closer than today.

Life is rich with
new hopes and aspirations.
To add to this
the New year resolutions.

Welcomes, greetings, good-wishes -
Their chorus is the melody of the day.
Life is vibrant to the full,
we call it a day.

Big Apple in New York
is the apple of the eye.
To the thronged crowd
a moment for a big sigh !

Like tender leaves of green
that envelop the new-born flower,
New Year gets wrapped up
with promises that shower.

A new-born joy lights up
our hearts, shines in our way,
Like the beauty of the Rose
that blossoms in the morn of May.

The whole world too
jests at the midnight hour
Leaving behind sparks
that glow a full NEW YEAR.

--- Bulusu Lakshman,
Edison, NJ.

# The Advantages of Professional Money Management

*Investment Consulting Services*

Now, individual and small retirement plan investors with assets of $100,000 or more can take advantage of Dean Witter's **Investment Consulting Services**. Our programs offer you professional money management with the same benefits afforded to institutional investors.

Whether you are an individual investor or the administrator of a trust or employee benefit plan, contact us to find out more.

*ViJAY GAVINI*
*Account Executive, Investments*
*(800) 347-5018* DEAN WITTER

© 1997 Dean Witter Reynolds Inc. Member SIPC 0198/1298

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**




Open House:
May 31 & June 1
10.00 AM to 6.00 PM

Next Program
Begins
June 14

# Logistic Computer Training

***A Computer Training School With a Difference***

***Guaranteed job for the Top 10% students****

*Placement Assistance is available for all students through our consulting division*

***Logistic Solutions, Inc. (LSI)***
120 Centennial Avenue
Piscataway, NJ 08854
Minutes Away from Route 287, Exit 5
**Visit us at : www.logistic-solutions.com**

* Subject to compliance with LSI's criteria

***With over 7 years experience in consulting, LSI is now offering training programs for Beginners, which will train you in***

- *Fundamentals of computing*
- *Operating Systems : Windows, Unix and DOS*
- *Programming in "C*
- *RDBMS : Oracle with PL/SQL, Pro*C, Forms 4.5, Report 2.*
- *GUI : Visual Basic / Powerbuilder*

*Each of these modules can also be taken as a separate certificate course*

*Learn from the basics and become a Computer Pro in 160 hours*

***1-888-LSI TRAIN***

# Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments

# డిసిప్లిన్

రాధికా నోరి

''డిసిప్లిన్!''

ఇది నాకు చాలా పరిచయమున్న మాట. ఈ మాటని నేను ఏభై ఏళ్ళుగా నిర్విరామంగా వింటున్నాను. చిన్నప్పుడు మా నాన్న, పెళ్ళయిన తర్వాత తార, వీళ్ళిద్దరూ ఈ ''డిసిప్లిన్'' ని సర్వాధికాకాలతో స్వంతం చేసుకున్నారనుకుంటాను. వినీవని ఈ ''డిసిప్లిన్'' అంటే నాకు ఒకరకమైన విముఖత్వం లాంటిది ఏర్పడింది. అలా అని నేను మరీ విచ్చల విడిగా వుండటాన్ని సమర్ధిస్తానని కాదు. కానీ ఏదైనా సరే, ఒక హద్దులో వున్నంత వరకే రాణిస్తుందని నా గట్టి నమ్మకం.

మా ఇంట్లో మా నాన్న మిలిటరి డిసిప్లిన్ maintain చేసేవారు. మా అమ్మ అంత చదువుకున్నది కాదు. ఆవిడకి తగని భయం కూడా! దానికి తోడు విపరీతమైన చాదస్తం. నాన్న మాట వింటే చాలు, ఆవిడ గడగడ వణికిపోయేది. నాన్న మాటిమాటికీ అందరి మీదా తన ఆధిక్యతను చూపించుకోవాలని ప్రయత్నించేవారు. నేను ఒక్కడినే సంతానం అవటం వలన ఇంకా over protective గా వుండేవారు. చీటికీ మాటికీ, అవసరం వున్నా లేకపోయినా నా మీదా, అమ్మ మీదా పెద్దగా అరుస్తూ మమ్మల్ని భయపెట్టేవారు. నేను మొదట్లో చాలా భయపడేవాడిని. కానీ నాకు జ్ఞానం వస్తున్న కొద్దీ ఆయన మనస్తత్వానికి బాగా అలవాటు పడిపోయాను. కానీ మా అమ్మ మాత్రం అలాగే వణికిపోతూ వండేది. ఆవిడ అర్ధంలేని భయానికి, నోరెత్తి జవాబివ్వలేని అశక్తతకీ ఈ ఆకారణ ఆత్మన్యూనతకీ మూల కారణం కేవలం ఆవిడకి చదువు లేకపోవడమే అని నేనుచాలా గట్టిగా నమ్మేవాడిని. అందుకే, అంత చిన్న వయసులో నేను బాగా చదువుకున్న అమ్మాయిని కానీ పెళ్ళి చేసుకూడదని చాలా గట్టి నిర్ణయం చేసుకున్నాను. అందుకే Home Science లో M.S చేసిన తారని పెళ్ళి చేసుకోవడానికి మనస్ఫూర్తిగా గర్వంగా ఒప్పుకున్నాను.

తార మా అమ్మవైపు దూరపు చుట్టాలమ్మాయి. కానీ చిన్నప్పటి నుండీ రాకపోకలేవీ లేకపోవడం వలన పెళ్ళి చూపుల సమయం వరకు ఆమె గురించి నాకేమీ తెలియదు. కానీ నా చదువైపోయి, వుద్యోగం చేస్తున్నపుడు ఆమెకి వరసకి మామయ్యట, ఆయన ఈ సంబంధం తీసుకొచ్చాడు. తారకి తండ్రి లేడుట. చిన్నప్పటి నుండీ ఎంతో కష్టపడి తల్లే ఆమెను ఏ లోటూ లేకుండా పెంచిందిట. ఈ వివరాలన్నీ వింటున్న మా అమ్మ జాలి గుండె కరిగి నీరైంది. వెంటనే నేను తప్పకుండా తారనే చేసుకోవాలని తన కోరికను వెలిబుచ్చింది. మొదటి నుండీ నాన్నగారి నిరంకుశత్వంలో జీవతం గడిపిన ఆమె నోరు విప్పి స్వతంత్రముగా అడిగిన మొదటి కోరిక అది. అది కూడా నాన్నగారు లేరు. కాబట్టి ఒక్కసారి నా మాతృభక్తి పైకి లేచింది. పైగా వంక పెట్టడానికి ఈ సంబంధంలో ఏ కారణమూ కన్పించలేదునాకు. తెలివి కలది, పోష్టుగ్రాడ్యుయేటు చిన్నప్పటినుండీ పనిపాటల్లో ఆరితేరింది. నా భార్య సరిగ్గా ఇలాగే వుండాలని, అందమూ, చందమూ, తెలివీ, సమర్ధతా కలగలిపిన వ్యక్తి అయివుండాలని నేనెప్పుడో నిర్ణయించుకున్నాను కదా! నేనెంతో గర్వంగా తార పక్కన పెళ్ళి పీటల మీద కూర్చున్నాను.

చదువు పూర్తిచేసుకొని, మంచి వుద్యోగం చేస్తూ, వివాహం చేసుకున్న తర్వాత ఆ స్వతంత్ర జీవనానికి నేనెంతో సంతోషించాను. ఎందుకంటే ఇప్పుడు నేనెవ్వరి డిసిప్లిన్ లోనూ వుండక్కరలేదు. నా ఇంటికి నేనే రాజుని. నా భార్య, రేపు పుట్టబోయే నా పిల్లలు నేను చెప్పినట్లు వింటారు. ఇలా ఆలోచించి నా మనసు ఎంతో సంతృప్తిపడింది. అలా అని నేను నాన్నగారిలాగా ఇంట్లో ఒక tense atmosphere create చెయ్యాలనుకోవడం లేదు. దేనికోసమైతే నేను తపించానో దేన్ని పొందాలని తహతహలాడానో, అది నా భార్యా బిడ్డలకి ఇవ్వటానికి నేను మనస్ఫూర్తిగా సిద్ధపడ్డాను. కానీ తారతో నా సహజీవనం నా నిర్ణయానికి అపశృతి పాడేసింది. ఈ డిసిప్లిన్ బంధాలలో నుండి విముక్తడనయ్యానని సంతోషపడ్డ నేను వాటి కబంధహస్తాల్లో ఇంకా గాఢంగా చిక్కుకుపోయానని అప్పుడు గ్రహించలేకపోయాను.

తార చాలా outspoken గా వుండేది. దాంట్లో తప్పేమిలేకపోయినా అప్పుడప్పుడు అది హద్దులు దాటి, చూసేవారికి పొగరుగా అనిపించేది. ఆడవారిలో అందరూ కోరుకునే సౌకుమార్యం లోపించిందా అని నేను భయపడేవాడిని. నేను చిన్నప్పటి నుండీ భయపడుతూ వస్తున్న ''డిసిప్లిన్'' ఆమెలో కొంచెం ఎక్కువ పాళ్ళలో వుందని, దాని మాటున ఆమె తన 'delicacy' ని పూర్తిగా చంపేసుకుందని తర్వాత క్రమంగా నాకర్ధమయింది. కానీ అప్పటికే బాగా ఆలస్యమైపోయింది.

మా పెళ్ళయిన కొత్తలో అందరిలాగానే నాకు కూడా చాలా 'కొత్తమోజు' గా వుండేది. కానీ తార నా వుత్సాహం మీద పూర్తిగా నీళ్ళు చల్లేసేది. ఆఫీసు నుండి రాగానే నేను ఎంతో Romantic mood తో చనువుగా రెండు చేతులూ భుజం మీద వెయ్యబోతే అబ్బ! ముందులోపలికెళ్ళి కాళ్ళూ, చేతులూ కడుక్కోండి అని

కసురుకొనేది. భోజన కాగానే సరదాగా చేతులు ఆమె కొంగుకి రాయబోతే అక్కడ [illegible]కిన్ కనిపించటంలా? అది అక్కడ పెట్టినదెందుకు? అని గదమాయించేది. వక్కపొడి అందిస్తున్నపుడు సరదాగా వేలు కొరికితే నా ముఖం మీద కొట్టినట్లు చటుక్కున చెయ్యంతా శుభ్రంగా కడుక్కునేది. ఎప్పుడన్నా నేను చిలిపిగా తన చేయి పట్టుకోబోతే మనం ఏమన్నా టీనేజ్‌లో వున్నామనుకుంటున్నారా? ఇలాంటి open romance అంటే నాకు చికాకు అని నా ముఖాన్నే తెగేసి చెప్పేసేది. పొద్దున్నే నన్ను నిద్ర లేపుతూ ఇలా దుప్పటి అంతా చిందరవందర చేస్తారెందుకు? సరిగ్గా పడుకోలేరు? అసలు ఇంతగా పక్క చెదరాల్సిన అవసరం ఏమొస్తుంది? అంటూ కసురుకునేది. పొద్దున్న నిద్ర లేవగానే ఇలాంటి సుప్రభాతానికి నేను చాలా బాధపడేవాడిని. కానీ, ముందే చెప్పానుగా, అలవి కాని క్రమశిక్షణ అంటూ ఆమె తన సౌకుమార్యాన్ని పూర్తిగా చంపేసుకుందని-తార శాఖాహారి. భోజనం విషయంలో ఆమె చాలా strict గా వుండేది. నాకు మాంసాహారమంటే ప్రత్యేకమైన మక్కువ ఏమీ లేకపోయినా ఎప్పుడన్నా తినాలనిపిస్తే మాత్రం బయట తిని వచ్చేవాడని. ఇంక ఆ రోజు తార చేసే గొడవ అంతా ఇంతా కాదు. ఆ తిండి ఎలా తినగలిగారండీ? చని పోయే ముందు ఆ ప్రాణి చేసిన ఆర్తనాదాలు, అనుభవించిన బాధ వూహించలేక పోయారా ? ఇంత inhuman గా ఎలా ప్రవర్తిస్తారు?'' అనేది ఇదేదో లోక విడ్డూరమైన విషయంలాగా. ఆరోగ్యానికి మంచిదంటూ ప్రతి రోజూ ఏదో ఒక ఆకుకూర వండేది. నాకు ముందు నుండీ ఆకుకూరలంటే అస్సలు ఇష్టంలేదు. అసలు మనవంటలకి పనికి వచ్చే ఇన్ని ఆకుకూరలు వున్నాయని అంతదాకా నాకు తెలియనే తెలియదు దానికి తోడు లివరుకి మంచిది కాదంటూ కారం, blood pressure కి మంచిది కాదంటూ ఉప్పు బాగా తగ్గించి వండేది. ఉప్పు, కారం, ఏ రుచీలేని ఆకుకూరలు, అందులోనూ నాకిష్టంలేని ఆ ఆకుకూరలు తినాలంటే నాకు రోజూ ప్రాణాంతకంగా వుండేది. ''తారా! ఈ ఆకుకూరలు తిని తినీ కొన్ని రోజులకి నా ఒళ్ళంతా ఆకుపచ్చగా అయిపోతుందేమో! అనే వాడిని భయంగా! జోక్ చేయకండి, అలా ఏమీ కాదు అంటూ తమాషాగా నవ్వేసేది. నాకెప్పుడున్నా బంగాళాదుంప వేపుడుతినాలనిపించి చేయమని అడిగితే''మొన్ననే కదండీ చేసాను? ఆ వెధవ potato పది రోజులకి ఒకసారికి మించి ఎక్కువగా తినటం మంచిది కాదండీ. దాంట్లో వుత్త starch తప్ప ఇంకేమీ లేదు ''అనేది.నూనె, నెయ్యి ఎక్కువ తింటే fat అనీ, sweets తింటే వళ్ళుకి మంచిదికాదని, ice cream, చాక్లెట్లు తింటే లావు అవుతామని, spicy food తింటే క్యాన్సరు లాంటి వ్యాధులు వచ్చే అవకాశం వుందని – ఇలా ప్రతీదానికీ ఏదో ఒకటి చెప్పేది, ఎందుకు దాచటం అని ఇప్పుడు చెప్పేస్తున్నాను. ''ఈ Home Science అమ్మాయిని చేసుకోవటం తప్పయిపోయిందే'' అని నేను అని నేను చాలాసార్లు అనుకునేవాడిని, ప్రాణం విసిగి ''ఇలా అన్నింటికీ అన్నీ చెప్తుంటే ఇంక ఏం తినాలి తారా? అని నేను విసుక్కుంటే ''మీ కెందుకండీ బెంగ? మీకు మంచి nutritious food చేసి పెట్టే బాధ్యత నాది, సరే నా[illegible]మంచి Food habits లేకుంటే helath పాడవుతుంది'' అనేది డాక్టరులాగా. కానీ ఆమె చేసే సలాడ్‌లు, సూప్‌లు, కిచిడీలు నాకు అస్సలు సయించేవికావు. నాకు ఆదివారాలు, సెలవు రోజుల్లో రోజూ కంటే భిన్నంగా కొంచెం

సోమరితనంతో ప్రతీపనీ తాపీగా చేస్తూ relax అవ్వాలని వుండేది. కానీ ఆరోజుల్లో కూడా ఉదయం 9.30 కల్లా భోజనం తయారు. రాత్రి మళ్ళీ తొమ్మిదింటికే డిన్నరు రెడీగా వుండేది.

'Irregular food habits మన digestive system ని పాడు చేస్తాయి. అల్సర్లు అవీ ఎందుకు వస్తాయంటారు? వేళాపాళా లేకుండా తింటేనే అని ప్రశ్నించేది. ఆమె ప్రశ్నలకి జవాబిచ్చేంత సమయస్ఫూర్తి నాలో లేదు. ఈ conditions అన్నింటికీ మొదట్లో నేను మనిషిని అన్న విషయం మర్చిపోయి ఒక machine ని అనుకోనే స్థితికి తేసుకొచ్చావు తారా! అనేవాడిని helpless గా తార నవ్వేసేది. అంతే!

మాకు కనీసం పిల్లలన్నా పుడితే తన ఈ పిడివాదాన్ని తార కాస్తయినా మార్చుకుంటుందేమోనని నాకు ఆశగా వుండేది. నేను ఒక్కడినే అవటం వలన చిన్నప్పటి నుండీ మా తల్లిదండ్రులు నేనంటే ఎంత over protective గా వుండేవారో, మా నాన్నగారు డిసిప్లిన్ అంటూ చీటికిమాటికీ నా ప్రాణాన్ని ఎలా విసిగించేవారో, చెప్పుకుని కొంచెం ఉపశమనం పొందటానికి తోబుట్టువులన్నా లేక నేను ఎంత ఒంటరితనాన్ని అనుభవించేవాడినో ఇవన్ని నాకు బాగా తెలుసు కాబట్టి నా పిల్లలకి అలాంటి పరిస్థితి కల్పించకూడదని నేనెప్పుడో నిర్ణయించుకున్నాను. మరీ ఎక్కువ మంది కాకపోయినా, ఏదో ఈ రోజులకి తగ్గట్లు కనీసం ఇద్దరు లేక ముగ్గురు పిల్లలన్నా వుండాలని నాకు కోరికగా వుండేది.

కానీ మా పెళ్ళయిన చాలా రోజుల వరకు తార తల్లి కాలేకపోయింది. డాక్టర్ల చేత పరీక్షలు అవీ చేయిస్తే తెలిసినదేమిటంటే ఆమెకి ఏదో గైనిక్ problem వుందని. ''ఆరోగ్యం అంటే ఎంతో జాగ్రత్తగా వుంటూ, ఆరోగ్య సూత్రాలన్నింటినీ చాలా శ్రద్ధగా అమలు జరిపే నాకు ఇలా అయిందేమిటండీ? అంటూ తార బాధపడుతూ వుంటే నాకు ఆమె మీద ఎంతో జాలి కలిగింది. నా మనస్సులో కూడా దిగులుగానే వున్నా బయటికి మాత్రం తారకి ధైర్యం చెప్పేవాడ్ని. చివరికి డాక్టర్ల కృషి, దేవుడి దయ వలన తార తల్లి కాగలిగింది. కానీ ఆమె కానుపు చాలా కష్టమై, ఇంచుమించు ప్రాణాపాయం స్థితి కలిగినపుడు డాక్టరు సలహాపై ఇంక భవిష్యత్తులో తారకి పిల్లలు కలుగకుండా సర్జరీ చేయించడానికి వెనుకాడలేదు నేను. పిల్లల కోసం భార్యని పోగొట్టుకునే అవివేకం లేదు నాలో.

అలా నేను ఏదైతే వద్దనుకున్నానో, తప్పనిసరి పరిస్థితుల్లో అదే జరిగింది. only Child వుండకూడదని నేను ఎంతగా అనుకున్నా, ఆనందు మా only child గానే మిగిలాడు. నాకు తెలీకుండానే నేను ఆనందు అంటే చాలా protective గా వుండేవాడిని. తార అయితే ఇంక చెప్పనే అక్కరలేదు. మాటిమాటికీ ''వీడొక్కడే సంతానం. ఇంక పిల్లలు పుట్టే అవకాశం లేదు సుమా!'' అని ఎవరో నన్ను హెచ్చరిస్తున్నట్లు ఫీలయేవాడిని.

కానీ తార మాత్రం అంత ముద్దు మురిపాలలోనూ తన డిసిప్లిన్‌ని ఏమాత్రం మరిచిపోలేదు. ఆనందు చిన్నతనంలో ఏదన్నా పుస్తకాలు చింపేసినా, చేతికి అందిన వస్తువులు విసిరేసి విరగ్గొట్టినా, పప్పులు, పంచదార వంటివి ఒలకపోసినా ఆమె ఒక మహాపరాధం జరిగిపోయినట్లు విలవిల లాడేది! వీడికి కొంచెం కూడా డిసిప్లిను లేదండీ అంటూ నాతో చెప్పి తెగ దిగులు పడుతూంటే నాకు తెలిసిన విషయాలని నా చేతనైనంత సున్నితంగా విడమర్చి చెప్పటానికి ప్రయత్నించేవాడిని. ''తారా! పసిపిల్లలు అలా ప్రవర్తించటం చాలా సహజం. అందుకు భిన్నంగా, మన్ను తిన్న పాములా కదలకుండా వుంటే భయపడాలి కానీ చలాకీగా వుంటే దిగులు ఎందుకు? నువ్వు భయపడుతున్నట్లు అది indiscipline కాదు, చిన్నపిల్లల instinct మాత్రమే! ఇప్పుడు నువ్వు అనే ఆ destructive mind లోంచే అనేక Constructive ideas పుట్టుకొస్తాయి. మేధస్సు పెరుగుతుంది. అంచేత నువ్వేమీ దిగులుపడకు. చిన్నపిల్లలు ఆమాత్రం అల్లరి చేయటం సహజమే!'' – ఇలా విపుల్గా నేను explain చేసేవాడిని. కానీ ఇప్పుడు చిన్న అల్లరే అనుకుని అశ్రద్ధ చేస్తే తర్వాత పూర్తిగా చెడిపోతారు అని ఆమె అభిప్రాయం. అశ్రద్ధచేయమని ఎవరన్నారు? పిల్లల సహజమైన అల్లరికి ఇంకేవో రంగులు పులిమి దిగులు పడద్దని మాత్రమే నేను అన్నాను.

తారవి చాలా ఖచ్చితమైన అభిప్రాయాలు, వాటిని తప్పు అని ఒప్పుకోవటానికి, అవసరమైతే మార్చుకోవటానికి ఆమె ఎట్టి పరిస్థితిలో నూ సిద్ధపడేది కాదు. అయితే ఆమె ఈ అర్థంలేని పిడివాదానికి ఆమె పై నేనెప్పుడూ కోపం తెచ్చుకునేవాడిని కాదు. ఎప్పుడైనా మానవ సహజంగా విసుగు, కోపం కలిగినా అది చాలా తాత్కాలికమే! ఎందుకుటే basical గా తార చాలా మంచిది. నేనన్నా, ఆనందు అన్నా ఆమెకి అలవి మాలిన ప్రేమ, ఒక భార్యగా, తల్లిగా ఆమె మా యిద్దరి సంతోషం కోసం ఎంతో శ్రమపడేది. మాకు ఎంతో నిస్వార్థసేవ చేసేది. తన M.Sc Home Science తెలివినంతా వుపయోగించి ఇంటిని అద్దంలా తీర్చిదిద్దేది. కొంచెం డబ్బుతోనే ఘనంగా కనిపించే అలంకార సామాగ్రిలు, కార్పెట్, ఫ్రిజ్, కలరు టి.వి. ఎయిర్ కూలరు– ఇలా ఇవన్నీ మేము మామూలుగా మధ్యతరగతి వాళ్ళుపడే adjustments ఏమీ చేసుకోకుండానే, అతి తేలికగా కొనుక్కోగలిగాము అంటే అదంతా కేవలం తార సమర్థత, planning వల్లనే అని నా అభిప్రాయం. అందులో ఆమెది చాలా artistic mind. ఆమె చేసే ప్రతి అలంకారంలోనూ ఎన్నో aesthetic values స్పష్టంగా కనిపించేవి. కాకపోతే ఏ వస్తువునన్నా దూరం నుండి చూసి ఆనందించాలే తప్ప తాకకూడదని, ఒకవేళ తీసినా దాన్ని మళ్ళీ జాగ్రత్తగా దాని స్థానంలోనే పెట్టాలని, ఏదీ అసలు వగులగొట్టకూడదని – ఇలా ఆమె పెట్టే disciplinary conditions బోలెడున్ని. నేనంటే పెద్ద వాడిని కాబట్టి ఇవన్నీ ఎలాగో తట్టుకోగలిగేవాడని, కానీ మా ఆనందు, పాపం, చిన్న పిల్లాడిగా వున్నపుడు ఈ షరతులను వుల్లంఘించి చిక్కుల పాలయ్యేవాడు. చిన్న పిల్లలు కాఫీ టేబులు మీదున్న పేపర్లు చించెయ్యకుండా, కార్నరు టేబిల్సు మీదుంచిన ఫోటోలని కింద పడెయ్యకుండా, కర్టెన్ల అడుగున కుట్టిన మువ్వల్ని లాగెయ్యకుండా ఎలా వుంటారు?

ఆనందు ఈ conditioned life లోంచి ఎలా బయటపడదా మా అని బహుశా చిన్నప్పటి నుండే ఆలోచంచేవాడేమో! Engineering College లో చేరటానికి పైవూరికి వెళ్తున్నపుడు రిలీఫ్‌గా ఫీలయివుంటాడు. వాడు సిగరెట్లు తాగుతున్నాడని మొదటిసారి తెలిసినపుడు తార చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. వాడితో రెండు రోజులుమాట్లాడడం మానేసింది. వాడు పూర్తిగా చెడిపోయినట్లు నానా రభసా చేసింది. ఇంక నేను కల్పించుకోక తప్పదని ఒకరోజు వాడిని ఒంటరిగా బైటికి తీసికెళ్ళి అన్ని విషయాలు విపులంగా వాడికి Explain చేసాను. సంతానం కోసం మేమిద్దరం ఎంతగా తాపత్రయం చెందామో, డిసిప్లిన్ అంటూ తారవాడి వెనక ఎంత పడినా దాని వెనుక తన బిడ్డ వున్నతిని చూడాలనే ఒక తల్లి ఆరాటం ఎంత వుందో, వాడిని సక్రమంగా పెంచి పెద్దచేసే బాధ్యతలో ఆమె ఎన్ని కష్టనష్టాలకు గురి కావలిసి వచ్చిందో – ఇవన్నీ నాకు తెలిసిన రీతిలో, నాకు వచ్చిన సున్నితమై పదాలను ఏర్చి, కూర్చి, సాధ్యమైనంత శాంతంగా చెప్పాను.

శ్రద్ధగా విన్నాడు ఆనందు వాడి దగ్గర నుండి ఏ సమాధానము ఆశించలేదు నేను, మౌనంగా ఇద్దరం ఇంటికి వెళ్ళిపోయాము. అతర్వాత ఆనందు ప్రవర్తన గురించి ఆందోళన చెందాల్సిన అవసరం నాకు, తారకీ ఎప్పుడూ కలగలేదు, ''చూసారా, అర్థంలేని డిసిప్లిను అంటు నన్ను ఎక్కిరించేవారు. ఆ డిసిప్లినే ఆనందుని ఎలా దారిలోకి తెచ్చిందో'' అంటూ గర్వంగా నావైపు చూసిన తారతో నేనేమీ వాదించలేదు. ఆనందు మొదటినుండీ చదువులో ఫస్టే! ఇక ఇప్పుడు వాడి ప్రవర్తనలో వచ్చిన మంచి మార్పుకి తన డిసిప్లినే కారణమని తార అనుకున్నా, నా నీతిబోధలే కారణమని నేననుకున్నా ఆనందు బాగుపడి వృద్ధిలోనికి రావటం నాకు ముఖ్యం కాబట్టి జరిగిన దానికి నేను సంతోషించాను. అయితే తార అనుకున్నట్లు ఆమె డిసిప్లిను కాకుండా, ఆనందులో సహజంగావున్న Discretion మాత్రమే దీనికి కారణమని నాకు తెలుసు.

అయితే ఈ సంఘటన ఆనందుని నాకు చాలా దగ్గరయ్యేట్లు చేసింది. ఆనందు ప్రతి విషయం ముందు నాతో చెప్పుకునేవాడు. ఇంజనీరింగు అయినతర్వాత MBA కోసం ఆనందు అహమదాబాదు వెళ్తుంటే మళ్ళీ దూరం వెళ్తున్నాడని తార చాలా బాధపడింది. ఇంజనీరింగు అయిన తర్వాత ఇంక మళ్ళీపై చదువులనకుండా మావూళ్ళోనే వుద్యోగంలో స్థిరపడతాడని, కొడుకుని కళ్ళెదురుగా చూడవచ్చని ఆమె చాలా ఆశపడింది. కానీ ఆమె డిసిప్లినునే బంధాలలో బందీ అవటం ఆనందుకి ఇష్టంలేదు. రెక్కలొచ్చిన తర్వాత ఏ పక్షి పంజరంలో వుండటానికి ఇష్టపడదు. పైకి ఎప్పుడూ అనలేదు కానీ ఆనందు ఇంక ఎప్పటికీ మాదగ్గర వుండటానికి సుముఖంగా వుండడని నాకు ఒక అనుమానం. అనుమానం కాదు, గట్టి నమ్మకమే! ఎందుకంటే మా నాన్నగారి

దగ్గర అచ్చు అలాగే నేను ఫీలయ్యేవాడిని. History repeats itself అంటారు కదూ!

ఒకసారి ఆనందు సెలవులలో ఇంటికి వచ్చినపుడు నాతోమాట సందర్భంలో 'ఐనన్' అనే ఒక Chinese అమ్మాయిని గురించి చెప్తున్నప్పుడు నేనంతగా పట్టించుకోలేదు. ఆ అమ్మాయి వాడి Classmate అట కానీ వాడి ప్రతి వుత్తరంలో ఆ అమ్మాయి ప్రసక్తి వుండటం, విషయాన్ని వాడు magnify చేయటానికి ప్రయత్నిస్తున్నట్లు నాకనిపించటం – ఇవన్నీ నాలో ఏవో అనుమానాలను రేపాయి. కానీ నేను ముందుగా బయటపడదల్చుకోలేదు. ఇంతలో ఆనందు చదువయిపోవటం, వాడికి executive assistant గా పూనాలో ఒక పెద్ద కంపెనీలో వుద్యోగం దొరకటంతో నేను తాత్కాలికంగా ఈ విషయాన్ని మరిచిపోయాననే చెప్పాలి. కానీ కొన్నాళ్ళు తర్వాత ఆనందు ఐనన్ తన దగ్గరే పనిచేస్తోందని, ఆ అమ్మాయికి కూడా కంపెనీ వాళ్ళే క్వార్టర్సు ఇచ్చారని, తమిద్దరి blocks చాలా దగ్గరని రాయటంతో నేను మళ్ళీ ఆలోచనలు, అనుమానాలలోపడి పోయాను.

తను నమ్మే డిసిప్లినుని అక్షరాలా అమలులోపెట్టే తార నా వుత్తరాలని చదువదు. నేను కూడా ఈ విషయాలేవీ ఆమెకి చెప్పలేదు, ముందు ముందు పరిస్థితులు ఎలా మారతాయో వూహించగలను నేను. కానీ దానికి తార తట్టుకోగలదా? నేను కూడా కాస్త మాంసాహారం తింటేనే భరించలేని తార ఆ మాంసాహారం స్వహస్తాలతో వండి, తినే కోడల్ని భరించి, సహించగలదా? డిసిప్లిను కోసం తన సుఖాల్ని కూడా త్యాగంచేయటానికి సిద్ధపడే తార, తన స్వంత బిడ్డే ఆ డిసిప్లినుని మర్చిపోయి తన స్వార్థం తను చూసుకుంటే ఓర్చుకోగలదా? ఒక విదేశీయురాలిని కోడలిగా స్వీకరించగల వుదారత తార నమ్మే డిసిప్లిను ఆమెకి నేర్పిందా?

శాఖాంతరమే కాదు, కులాంతరమేకాదు, మతాంతరమే కాదు, దేశాంతరం కూడా! ఈ విషయానికి తార ఎలా react అవుతుంది?

ఇది నా ఊహకి అందని చిక్కుప్రశ్న. అందుకే ఈ ప్రశ్నకు జవాబు వెదికే ప్రయత్నం నేనేమి చేయదల్చుకోలేదు. మన చేతిలోలేని పరిష్కారాలను కాలానికి వదిలివేయటం తెలివైన పని. సరిగ్గా ఆపనే నేనూ చేయాలని నిర్ణయించుకున్నాను. కానీ పూనా నుండి ఒకవారం క్రిందట తెలిసిన స్నేహితుడొకడు ఇక్కడకు వచ్చినపుడు అటుఇటు కాకుండా వూగిసలాడుతున్న నా మనసుని, తన డిసిప్లిను మీద గట్టి నమ్మకం వున్న తార ఆత్మ విశ్వాసాన్ని గట్టిదెబ్బ తీసే విషయం ఒకటి చెప్పాడు. ఆనందు గురించి వాళ్ళ ఆఫీసుకి వెళితే ఆనందు గురించి, ఐనన్‌ల గూర్చి వాళ్ళ ఆఫీసువాళ్ళు రకరకాలుగా అనుకోగా విన్నాడుట. అంతే కాకుండా ఆఫీసు అయిన తర్వాత వాళ్ళిద్దరినీ ఆయన అతి సన్నిహితంగా చూసాడుట. ఇంక ఇంతకు మించి ఏమీ పొడిగించలేదు. తను చెప్పదల్చుకున్న విషయాలు చెప్పటం, ఇవ్వదల్చుకున్న సలహాలు ఇవ్వటం అయిన తర్వాత ఆయన వెళ్ళిపోయాడు. ఆరోజు రాత్రే తారకి గుండెనొప్పి వచ్చింది. డాక్టరు పూర్తి విశ్రాంతి కావాలంటే ఒక వారం నుండీ ఆమె మంచం దిగటం లేదు. ''నా డిసిప్లిను ఫలితం ఇంతేనా?'' అని అడుగక అడుగుతున్న ఆమె చూపులను నేను మౌనంగా ఎదుర్కొంటున్నాను. నా భావాలను వెలిబుచ్చటానికి నాకు భాష చాలటం లేదు.

చిత్రం ఏమిటంటే తార చెప్పే విషయాలలో బొత్తిగా నిజం లేకపోలేదు. కానీ ఆ నిజాలన్నీ హద్దులు దాటటంతో చాదస్తాలుగా, హాస్యాస్పదాలుగా మారిపోయాయి. డిసిప్లిను హద్దులు మీరితే సత్ఫలితాలను ఇవ్వకపోగా దుష్ఫలితాలను ఎలా ఇస్తుందో చెప్పటానికి తానే ఒక ఉదాహరణ. ఆమె దృష్టిలో అంతరూ తప్పుల పోగులు, తనొక్కతే ఒప్పుల కుప్ప. మొదటినుండీ డిసిప్లిను – డిసిప్లిను అంటూ అంత అతిగా కట్టడి చేయకపోతే ఆనందు ఈనాడిలా ఈ కట్టుబాట్లు బంధాలను తెంచుకోవటానికి బహుశా ఇంత తహతహలాడేవాడు కాదేమో. తనకు తెలియకుండానే ఈ డిసిప్లిను కారణం వలన తార అంటే వాడి మనసులో విముఖత్వం పేరుకుపోయిందేమో! ఏమైనా ఇప్పుడివన్నీ ఆలోచించటం అనవసరం. జరిగిపోయిన కాలం తిరిగిరాదు.

అసలు పిల్లలు తమ ఇష్టప్రకారమే పెళ్ళిళ్ళు చేసుకోవాలని తల్లిదండ్రులు ఎందుకు ఆశపడతారు? వారి మాట వినకపోతే ఇంక వారి మీద ప్రేమ లేనట్లేనా? ఎవరి జీవిత నిర్ణయాలు వారు తీసుకోవటంలో తప్పేమిటి? ముసలి వయసులో వున్నమనకే అంత పట్టుగా వుంటే వుడుకు రక్తం చిందులేస్తున్న వారికంత పంతం వుండటంలో ఆశ్చర్యమేముంది? వయసుపైబడి ఓపిక నశించినపుడు పిల్లలు తమ బాగోగులు చూసి, ఆసరా అవ్వాలని తల్లిదండ్రులు ఎందుకు ఆశిస్తారు? అసలు ఎవరు ఎవరిని చూడాలి? మనందరినీ చూసే ఆపైవాడికి మనమీద దయ వుండాలే కానీ ఈ పిల్లలు మనల్ని చూస్తే ఎంత? చూడకపోతే ఎంత? అమాటకొస్తే మనదేముంది? ఎంతమంది పిల్లలు కృతఘ్నతతో తల్లిదండ్రులను ముసలి వయసులో నిర్లక్ష్యం చేయటంలేదు? అసలు అశాశ్వతమైన ఈ ప్రాపంచిక బంధాలకి ఇంత విలువ ఇవ్వటం దేనికి? భగవద్గీతలో కృష్ణుడు కూడా నీ కర్తవ్యం నువ్వు చేసి ఫలితం నా మీద వదిలేయి అన్నాడు కదా! పిల్లల్ని సరిగ్గా పెంచటం వరకే మన వంతు. వాళ్ళెలామారినా మనకంతే ప్రాప్తం అనుకుంటే ఎంతో మనశ్శాంతి కదూ! ఈ జీవిత చరమాంకంలో ఇలాంటి ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసుకుంటే మనకే ఎంతో మంచిది.

తను ఐననేని పెళ్ళిచేసుకున్నానని, ముందుగా చెప్పనందుకు ఏమి అనుకోవద్దని ఆనందు ఇచ్చిన టెలిగ్రామును గుండెల దగ్గర జేబులో భద్రంగా దాచి, తారతో ఈ విషయాలన్నీ మళ్ళీ విడమర్చి చెప్పటానికి ఆమె గదిలోనికి అడుగుపెట్టాను. ఆమె డిసిప్లినుకి ఇది నిజమైన పరీక్ష.

★ ★★

తానాసభల ప్రత్యేక సంచిక 'తెలుగు పలుకు' నుండి రచయిత్రి అనుమతితో, ఆమె కోరికపై ధన్యవాదములతో పునర్ముద్రితం.

## ఇల్లాలు

*రాలు వరాల రాశి! పతిరమ్యగుణంబులనోలలాడు, స*
*చ్ఛీల పరాత్పరాంబుధి! సుశేముషి! ధీయుతురాలు! గేహమున్*
*వ్రాలు మరందగంగ! మధువాసిని! మంజుల మంజుదీపికా*
*బాల! కళాధినేత! గృహభామిని గైకొనుమీ నమస్సులన్.*

*గురుదేవతవు నీవు చిరుపాపలకు నింట*
*చదువుసంధ్యలు నేర్పు శారదాంబ!*
*మలిదేవతవు నీవు కలికి వెన్నెల జిల్కు*
*మంచిమాటలు నేర్పు మంగళాంగి!*
*గృహదేవతవు నీవు యిహమందు యింటిని*
*చల్లగా జూచెడు చంద్రరేఖ!*
*సతిదేవతవు నీవు పతిని ప్రేమమ్ముతో*
*అమ్మవె పాలించు నాత్మబంధు!*

*నువ్వు నవ్వగా బ్రతుకులో పువ్వులెసగు!*
*నీవు పల్కగా ప్రేమలో నిశి దొలంగు!*
*మరచి యెరుగము నీ దివ్యమానసమును*
*అందుకోవమ్మ అభివాద కందళములు!*

*నీవులేనట్టి ప్రతియిల్లు నిష్ఫలమ్ము!*
*నిన్ను బాధించు గేహమ్ము నిర్ధనమ్ము!*
*నీదు దుఃఖమ్ము మాయింటి నిప్పు కణిక!*
*నీదు కన్నీరు మాపాలి నీరసమ్ము!*

–శేషం సుప్రసన్నాచార్యులు
*Choppadandi, AP*

# "బహుధాన్య" సంవత్సర ఉగాది సందర్భంగా

గ్రేటర్ డెలవేర్ వేలీ తెలుగు సమితి

TELUGU ASSOCIATION OF GREATER DELAWARE VALLEY

•తెలుగు వెలుగు•

## The Telugu Association of Greater Delaware Valley

సగర్వముగా సమర్పించు

**Last date for ENTRIES**
**Wednesday 15 April 1998**

**Sixth North America Telugu Cultural Competitions**

ఆరవ ఉత్తర అమెరికా తెలుగు సాంస్కృతిక పోటీలు

**Light Songs, Folk Dances & Playlets**

**on**
**May 9, 1998**
**at**
**12.00 Noon ( sharp )**
**to**
**9.00 PM**

at
**William Tennent High School**
**Warminster, PA**

*

<u>Please contact the following for further info..</u>

| | |
|---|---|
| Patri Prasad | (215)-672-4365 |
| Ramamurthy Naidu Gedala | (609)-782-8274 |
| Harnath Doddapaneni | (215)-442-1499 |
| Janardhana Rao Allada | (215)-362-9182 |
| Durga Prasad Chalikonda | (610)-867-8236 |
| Sunanda Gandham | (610)-321-0487 |
| Ramana Kanumalla | (610)-277-8955 |
| Damodara Rao Gedala | (609)-782-8274 |
| Seshamamba Chittineni | (302)-234-0550 |
| Venkat Kilambi | (610)-279-3143 |
| Yashodhar Punati | (215)-361-2688 |
| Akkaraju Sarma | (215)-914-0236 |
| Ravi Pattissam | (610)-837-1026 |

**COME ONE COME ALL**
**WITH**
**FAMILY AND FRIENDS**
**make it**
**a GRAND SUCCESS !!!**



# ఈ శతాబ్దపు సంగీత సామ్రాజ్ఞి

– దూసి ధర్మారావు, **Srikakulam,AP.India.**

ఆమె స్వర సామ్రాజ్యానికి మకుటంలేని మహారాణి. విశ్వమానవాళిని తన సంగీతప్రతిభతో సమ్మోహనం చేసిన విదుషీమణి. భారతదేశంలోని కర్ణాటక సంగీతానికి గల ఆధ్యాత్మికతను ప్రశాంతంగా ప్రపంచం నలుమూలలా ప్రతిధ్వనించిన ఆమెస్వరం ఈ తరానికి అపురూపమైన వరం. ఎడిన్‌బరో మహోత్సవంలో పాడినా, ఐక్యరాజ్యసమితిలో గొంతు సవరించినా, ప్రాశ్చిమ దేశాలలో ఎక్కడ ఆ గళం వినిపించినా ఆమె భారత జాతీయ సంస్కృతికి నిజమైన రాయబారి. ఆమె తన సంగీతయాత్రలో తూర్పుపడమరలొకటి చేసిన సమైక్యతా సేతువు.

82 సంవత్సరాల వయస్సుగల ఆ సంగీత సామ్రాజ్ఞి పేరు ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మి. ఆ సంగీత కళానిధికి ఈ సంవత్సరం భారతజాతి, తను అందించగల అత్యుత్తమ పురస్కారం 'భారత రత్న' తో సత్కరించనున్నది. తనను తాను సత్కరించుకుంటున్నది. ఈ బిరుదు సంగీతరంగాన్ని వరించడం ఇదే ప్రథమం.

'ఇసైవాణి', 'సంగీత కళానిధి', 'పద్మ భూషణ', 'పద్మ విభూషణ', 'రామన్ మాగ్సేసే', 'స్పిరిట్ ఆఫ్ ఫ్రీడమ్' అవార్డు వంటి ఎన్నో భూషణాలతో అలంకృతమైన ఆ కోయిలను 'భారత రత్న'ను చేసి భారతదేశం గర్విస్తున్నది.

'వైష్ణవ జనతో తేరే కహియే' ఆమె ఆలపిస్తే మహోత్ముని హృదయం ద్రవించి కళ్ళలో తొణికిసలాడిన ఘడియలు పునీతమైనవి. రామకృష్ణ మిషన్ వారి నిధి సేకరణకు ఢిల్లీలో కచేరీచేసిన తరువాత నెహ్రూ మాటాడుతూ 'సభలలో మాట్లాడటం నాకు అలవాటైన పనే. కాని ఈ సందర్భంగా మాటాడడానికి నాకు మాటలు చాలడంలేదు. సుబ్బులక్ష్మి సంగీతానికి కదిలించే గుణం ఉంది. ఆమె ఢిల్లీ వచ్చినప్పుడల్లా ఢిల్లీ వాసులను తన స్వరాల రెక్కలపై ఏవో లోకాలకు తీసికొని పోతారు. నేనెంత? ఉత్త ప్రధానమంత్రిని. ఆమె సంగీత సామ్రాజ్యానికి మహారాణి'. అన్నారు.

మధురై అనే చిన్న ఊర్లో మీనాక్షి గుడి నాదస్వరంలో గొంతు కలిపి ఆమె సంగీతాభ్యాసం ప్రారంభించారు. తల్లి వీణ వాయిస్తూంటే ప్రక్కనే కూర్చుని శ్రుతి కలిపారు. అప్పుడు ఆమెకు పదేళ్లు. ఆమె పేరు 'కుంజమ్మ'.

స్వాతంత్ర్యోద్యమం సంఘ సంస్కరణల ప్రేరణతో 1938లో 'సేవా సదనం' సినిమా లో సుబ్బులక్ష్మి నటించారు. ఆ సినిమాలో ప్రధానాంశం 'స్త్రీజాతి సముద్ధరణ'. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు చిత్ర నిర్మాత త్యాగరాజన్ సదాశివం గారితో వివాహమైన తరువాత ఒకటి రెండు సినిమాలలో ఆమె నటించారు. ఆమె స్వభావానికీ గాత్ర మాధుర్యానికి అనువైన సినిమా 'మీర' ద్వారా ఆమెకు ఆసేతుహిమాచల ప్రాచుర్యం లభించింది. ఆ సినిమా శాశ్వతమైన ' సెల్యులాయిడ్ సంగీత కావ్యం'.

ఆమె సంగీతకచేరీలు ప్రశాంతమైన ఆధ్యాత్మిక భావప్రబోధాలుగా అనిపిస్తాయి. ఏదో అతిలోకోత్తరమైన శక్తి రసజ్ఞులను తన్మయులను చేసి తనలో లీనం చేసుకుంటుంది. ఇప్పటికీ రోజుకు మూడుగంటల పాటు సంగీతసాధన చేసే ఆమె త్యాగరాజు, ముత్తుస్వామి, శ్యామశాస్త్రి, పురందరదాసు ఇలా ఎవరి కీర్తన పాడినా సభనిండా భక్తిమాధుర్యమే. ఆమె నిరంతరాన్వేషి నిత్యవిద్యార్థి. కళ్ళుమూసి, తెరచి, అరమోడ్చి వివిధముఖభంగిమలలో భావవ్యక్తీకరణ చేస్తూ తన్మయత్వంలో ఆమె గానం చేస్తున్నప్పుడు, తాదాత్మ్యంతో వినేవారి దివ్యానుభూతి అనిర్వచనీయమైనది.

ఆ నాదోపాసన కేవలం కర్ణాటకసంగీతంతోనే గిరిగీసుకుని ఆగిపోలేదు. హిందూస్థానీ సంప్రదాయంలో మీరా, కబీర్, సూరదాస్, గురునానక్ వంటి మహా వాగ్గేయకారుల గీతాలు ఆమెకు అలవోకలు. ఇంతటి పేరు ప్రఖ్యాతులున్న సుబ్బులక్ష్మికి ఆస్తులేమీ మిగలలేదు. కోట్లాదిమంది అభిమానులే ఆమె ఆస్తులు. ఆ కుటుంబం అద్దె ఇంట్లోకి మారిన తరువాత, అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ కోరిక ప్రకారం తమిళనాడు ప్రభుత్వం ఆమెకు ఒక ప్రభుత్వభవనం ఇవ్వాలని నిశ్చయించుకుంది, ఆమె సమ్మతించలేదు. ఈ సంగతి తెలిసిన కంచి పరమాచార్యులు "ఎం.ఎస్. లాంటి సంగీత విదుషీమణికి ప్రభుత్వం తలుచుకుంటే ఎంత సహాయమైనా చెయ్యవచ్చు." అని ప్రకటించారు. ఆ ప్రకటనకు ఎం.ఎస్. స్పందిస్తూ "ఈ జన్మకు ఇంతకు మించిన గౌరవ పురస్కారం ఉండదు." అన్నారు. " డబ్బు విషంలాంటిది. ఎప్పటికప్పుడు దాన్ని కక్కేయాలి." అని ఈ దంపతుల అభిప్రాయం. 300 కచేరీలద్వారా వచ్చిన 3 కోట్ల రూపాయలు ఎన్నో ధార్మికసంస్థలకిచ్చి తమకేమీ వీరు మిగుల్చుకోలేదు.

రెండునెలల క్రితం సదాశివంగారి మృతి కారణంగా ఆమె విషాదం నుండి కోలుకోలేదు. భారతరత్న ప్రకటన తరువాత ఆమె ప్రతిస్పందన ఎలా ఉందో పత్రికల వారు తెలుసుకోవడానికి చేసిన ప్రయత్నాలకు ఆమె కార్యదర్శి సమాధానమే బదులయింది.

సూర్యోదయ్‌తో పాటు ఇంటింటినీ పలకరించే ఆమె వేంకటేశ్వర సుప్రభాతం, విష్ణు సహస్రనామం, వేగంతో తొక్కిసలాడే జాతికి ప్రశాంతతను ప్రసాదిస్తూనే ఉంటాయి.

భారతదేశం నలుమూలలా పర్యటిస్తూ ఆమె చేసిన కచేరీలు సమైక్యతావారధులు. ఆ సంగీతం మానవాళినొకటి చేసే మానవతాబంధం. భక్తి సంగీతసాధన ద్వారా సాయుజ్యం పొందిన మన వాగ్గేయకారుల వారసురాలిగా, ఆమె సంగీతంలోని ఆధ్యాత్మికతను, దివ్య ప్రభావాన్నీ మానవీయ విలువలను ప్రతి మనసులోను ప్రతిష్ఠించిన సంగీత తపస్వి. ఆమె 20వ శతాబ్దపు సంగీత సామ్రాజ్ఞి. వయసెరుగని అద్భుతం. భారత జాతీయ సంపద. ఆ సంగీతమాధుర్యం మానవాంతరంగాలను హిమశృంగాలుగా మార్చగల మహత్తరశక్తి. మనిషిని మమతలశృంగంమీద ప్రతిష్ఠించగల అనిర్వచనీయమైన భక్తి. అనురక్తి. అందుకే ఈ 'భారత రత్న'.

"Music is well said to be the Speech Of Angels."

–Thomas Carlyle.✿✿



**Matrimonials.................................. April 1998**

**F98011004**: Telugu Brahmin parents, Koundinyasa Gotram, seek a groom for their daughter, 26 yrs., height 5'4½", MS (Biology), F-1 Visa. Send biodata with photo to the address given below.

**F98011014**: Correspondence invited from professionals, non-smokers, non-alcoholics, vegetarians, US Educated, for Telugu Brahmin Attorney, Educated here, 28 yrs, 5'3", US Citizen, employed in Manhattan. Family from Mid-Atlantic Area, P.O.Box 2319, Jenkintown, PA 19046.

**F98021023:** Alliance invited for Telugu Brahmin girl, MA, age 32, 5'3", fair, beautiful with a pleasant nature from people settled in USA or India. Please send photo, biodata and horoscope if available to the address given below.

**F98041031:** Kamma parents are inviting suitable match for their USA raised, medican graduate daughter, 26 yrs old, 5'6", tall and fair complexion. Please call (732) 297-1960 or reply to the address below.

**M97110816** Well-settled Telugu Speaking Brahmin Physician parents in U.S.A. seek alliance for their 5'11 1/2" smart, handsome son, M.B.A., from beautiful, tall, accomplished, talented professional girls between ages 25 -29 with similar background in U.S.A./India/UK/Canada. Please respond with photo and biodata to the address below.

**M98010824:** Correspondence invited from Brahmin girls with H1 visa/US Citizens/Green card holders getting citizenship shotly, for handsome Telugu Brahmin Doctor, 31, 5'6"/120 lb/excellent USMLE scores. Pl. respond with returnable photograph for early marriage.

**M9802833:** Sister invites correspondence for a good looking brother - 29 yrs, 5'8", M.S. Comp(U.S.), Kapu, H-1, owns a consulting firm- from engineer/MCA/ or any professional brides, below 28 yrs. Please call (732) 605- 0377.

**M9804841:** Parents seek alliance for a US raised MD/MBA handsome son, 25, 5'11" fromUS raised South Indian professional girls only. Please respond with a photo and biodata to the address given below.

**M9804851:** Correspondence is invited for a South Indian Vysyadental surgeon working in Madras. 23 yrs, 5'7" from girls with H1 Visa/US citizens/Green card holders getting citizenship shortly. Please contact: (732) 264-7422.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: Serial number; Next digit: Number of times it appeared.**

# YAKSHA

( A Quiz on Hindu Mythology Awareness)
(April, 1998)

by **Sai Sivanand Tunuguntla**, Parlin, NJ

10. Name the incarnation of Lord Vishnu who is expected to be present in the present yuga.
9. Name the incarnation of Lord Vishnu Who is worshiped in Tirumala, Andhra Pradesh.
8. Who was the enemy of Parasurama who had one thousand arms?
7. What is the name of weapon of Lord Vishnu?
6. To which yuga did Lord Rama belong to?
5. What is the name of the serpent on which Lord Vishnu rests?
4. Name the God who was born to Mohini (feminine form of Lord Vishnu) and Shiva and is worshiped at Sabarimalai.
3. Name the incarnation of Lord Vishnu in which He owed money to Lord Kubera.
2. Name the demon who was killed by Lord Vishnu in Matsya incarnation.
1. Name the incarnation of Lord Vishnu who is the founder of a famous religion followed in the Southeast Asian countries.



Answers to the questions:

10. Kalki, 9. Srinivasa, 8. Karthyaveera Arjuna, 7. Sudarshna Chakra, 6. Threthayuga, 5. Adiseshu, 4. Lord Ayyappa, 3. Srinivasa 2. Hayagreeva, 1. Gautama Buddha

# అమెరికాలో తెలుగుభాష నేర్పాలంటే?

గవరసాన సత్యనారాయణ, నార్‌వుడ్, మేసాచుసెట్స్

ఇంటిలోనూ, బయటా తెలుగులో మాట్లాడే అవకాశం త్రిలింగదేశంలో ఉందేమో కాని ఉత్తర అమెరికాలో ఉన్న పిల్లలకు మాత్రం ఆ అవకాశం లేదు. అమెరికాలో పుట్టి పెరిగిన పిల్లలకు తెలుగు నేర్పాలని తల్లిదండ్రులు ఎంత ప్రయత్నించినా, ఇంటిలో తెలుగు మాట్లాడినా, బయట ప్రపంచంలో ఇంగ్లీషు భాషనే వాడవలసిన అవసరం ఉంది. అందువలన, కాలక్రమేణా, పిల్లల తెలుగుభాషాజ్ఞానం క్షీణించి పోతున్నది. " అమెరికాలో తెలుగు భాషకు భవిష్యత్తు ఉందా" అన్న అంశంపై 1997 లో సర్వే జరిపినప్పుడు తెలిసిన విషయమిది. పనియే పూజగా భావించే అమెరికన్ సాంఘిక వాతావరణంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలుగుభాష నేర్పే అవకాశం తక్కువ. తల్లిదండ్రుల సాయం ఉన్నా, లేకపోయినా, పిల్లలు తెలుగు నేర్చుకోవటానికి ఏయే సాధనాలు కావాలి? పుస్తకాలు, విడియోలు, కంప్యూటరు పాఠాలు అమెరికాలో తెలుగు భాష నేర్పుటకు అవసరమని చాలామంది అభిప్రాయపడ్డారు.

అమెరికానుండి అంధ్రా వెళ్లి తెలుగు నేర్చుకోవాలనే పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు సరియైనవి లేవు అంటే మీరు ఆశ్చర్యపోతారు. విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో ఆచార్య వెలిచేరు నారాయణరావు గారి ఆధ్వర్యంలో, ఆస్టిన్-టెక్సాసు విశ్వవిద్యాలయంలో ఆచార్య షోబెర్గు తెలుగును విదేశీభాషగా నేర్పుతున్నారు. ఒకప్పుడు కార్నెల్ విశ్వవిద్యాలయంలో తెలుగును నేర్పేవారు. ప్రొఫెసరు యస్. శివరామమూర్తిగారు మారిషస్ లో ప్రథమ తెలుగు పాఠశాలను స్థాపించినట్లు వార్త. అమెరికా దేశంలో తెలుగుభాషను విదేశీ భాషగా నేర్పుటకు నిర్దిష్టమైన ప్రణాలిక గాని, పుస్తకాలు లేవు.

## ఇతర భాషల వాళ్లు ఏంచేస్తున్నారు?

మిత్రులు డాక్టరు కిడాంబి రఘునాథ్‌గారు ఇతర భాషల వాళ్లు ఏమి చేస్తున్నారో తెలియచేసారు. గుజరాతీ, తమిళ్, బెంగాలీ, మలయాళం భాషలవారి పిల్లలు, ఈదేశంలో పుట్టినా, వారివారి భాషలను నేర్చుకుంటున్నారు. చైనా, కొరియా, జపాన్ దేశీయులు ఎన్నో సంవత్సరాల నుండి అమెరికాలో నివాసం ఉంటున్నా, తరాలు మారినా, వారి వారి భాషలలోనే మాట్లాడుకుంటారు. పిల్లలకు భాషపై పట్టు రావాలంటే విధిగా ఇంటిలో మాతృభాషయే మాట్లాడాలి. పాఠశాలాంశాలు ముగిసిన తరువాత స్వభాషా తరగతులకు పిల్లలను పంపాలి. చైనీస్, కొరియన్ సంఘాలవారు ఆయా భాషా పాఠశాలలను నడుపుతున్నారు. యూదులు హిబ్రూ భాషను విధిగా పిల్లలకు నేర్పుతున్నారు. పెద్దలకు వారివారి భాషల మీద గౌరవం ఉన్నప్పుడే వారి పిల్లలకు ఆయాభాషలు వస్తాయి. "వెరీ గుడ్, వెరీ గుడ్ " అని పిల్లల్ని మనం మెచ్చుకుంటే, వారికి తెలుగు ఎలా వస్తుంది చెప్పండి? " బాగా చేసావు, బాగా చేసావు " అని మనం మెచ్చుకుంటే పిల్లలు కాదంటారా?

## తెలుగు విదేశీ భాషగా

ఆంధ్ర దేశం మీద మనకు ఎంత అభిమానం ఉన్నా, తెలుగుభాష ఎంత తియ్యనిది అయినా, అమెరికాలో పుట్టి పెరిగిన పిల్లలకు మాత్రం తెలుగు విదేశీభాషయే. అలా మనం అంగీకరించినప్పుడే, తగిన చర్య తీసుకోవటానికి వీలవుతుంది. స్పానిష్, జర్మన్, రష్యన్, ఫ్రెంచి భాషలను అమెరికన్ పాఠశాలల్లో విదేశీ భాషలుగా నేర్పుతున్నారు. ఆయాభాషలు నేర్పుటకు లింగ్వాఫోను పాఠాలు, సిరక్యూజ్ లేంగ్వేజి సిస్టమ్స్ వారు కంప్యూటరు పాఠాలను తయారుచేసి మార్కెటులో విడుదల చేసారు. కాని తెలుగు భాష నేర్పుటకు ఆడియో పాఠాలు గాని, కంప్యూటరు పాఠాలుగాని మార్కెట్‌లో లభ్యం కావటం లేదు. అందువలన మనం కృషి చేసి తెలుగును విదేశీ భాషగా నేర్పుటకు వీలుగా పాఠ్యప్రణాలికను ( Syllabus), బోధనా పరికరాలను, పుస్తకాలను తయారు చేసుకోవాలి.

తెలుగుభాషను విదేశీ భాషగా నేర్పాలి అన్న భావానికి రూపకల్పన చేసినది ఆనాటి ఆంధ్రప్రభుత్వ విద్యాశాఖా అమాత్యుడయిన శ్రీమండలి కృష్ణారావు. వారి ప్రోద్బలముతోనే ఇంటర్ నేషనల్ తెలుగు సెంటర్ ఏర్పడింది. అది ఈ నాడు తెలుగు విశ్వవిద్యాలయంలో ఒక భాగంగా ఉంది. భారతదేశంలో తెలుగు భాషను తృతీయభాషగా హర్యాణా రాష్ట్రంలో నేర్పుతున్నారు (మాతృభాష ప్రథమభాషగా, జాతీయభాష హిందీని ద్వితీయ భాషగా). విదేశాలు అయిన దక్షిణాఫ్రికాలో, మారిషస్‌లో తెలుగు భాషను విదేశీ భాషగా నేర్పుతున్నారు. విదేశీభాషగా తెలుగును అమెరికాలో ఉన్న మన పిల్లలకు నేర్పుటకు అవసరమైన పాఠ్యాంశాలను ఇంటర్‌నేషనల్ తెలుగు సెంటర్ వారి సహకారంతో తయారు చేయవచ్చును.

## గురువులేని బడి (Distance Learning)

దేవలోకంలో ఉన్న సరస్వతీదేవి భూలోకానికి వచ్చి అక్షరామృత బిందువును నాలికపై వేసి భాషా జ్ఞానాన్ని ప్రసాదించే అవకాశం ఉందో లేదో తెలియదు. దేవలోకం నుండి భూలోకానికి దారి తెలియక పోవచ్చును కాని, స.ర.దా. (సమాచార రహదారి లో) ప్రయాణం చేస్తే ఏగోళంపై ఉన్నా మరొక గోళంలో ఉన్న ప్రజలతో ఇంటర్‌నెట్ ద్వారా సంభాషించుకోవచ్చును. రోదసీలో ప్రయాణంచేస్తున్న కల్పన చావ్లా, భారత ప్రధాని గుజ్రాల్‌తో, చేసిన సంభాషణ మనం టెలివిజన్ ద్వారా చూడగలిగాము.

సాంకేతికాభివృద్ధి సాధించిన ఈ తరుణంలో తెలుగు ను విదేశీ భాషగా ఇంటర్‌నెట్ ద్వారా నేర్పవచ్చును. ఈనాడు తెలుగు పత్రికలను (ఆంధ్రభూమి www.deccan.com, తెలుగు వెలుగుwww. siticable. com, వార్త www.vaartha.com) ఇంటర్‌నెట్ ద్వారా చదువుకుంటున్నాము. రేపటి వార్తలు ఈరోజే చదువుకోవచ్చునంటే నమ్మగలరా? కెనడా నుండి ఇటీవల అమెరికాకు వలస వచ్చిన వారిని అడిగితే తెలిసిన విషయం: జనసాంద్రత తక్కువగాను, పట్టణాల మధ్య దూరం ఎక్కువగాను ఉండుట వలన అక్కడి పిల్లలకు తెలుగు నేర్పే అవకాశం ఏ మాత్రం లేదని. అమెరికా సంయుక్తరాష్ట్రాలలో తెలుగువారి జనాభా లక్షకు పైగా ఉన్నా, ఏకొద్ది పట్టణాల లోనో తప్పించి, పది మంది తెలుగువారి పిల్లలు ఒకచోట చేరి తెలుగుభాషను నేర్చుకునే అవకాశం లేదు. అందువలన ఇంటర్‌నెట్ ద్వారా, ప్రపంచంలో ఏమూల ఉన్నా, తెలుగు నేర్పుటకు వీలుగా తెలుగుబడిని (Cyber School for Telugu) ఏర్పరచుకోవచ్చును. దూర ప్రాంతాలలో ఉన్న పిల్లలకు తెలుగు భాషను విదేశీ భాషగా నేర్పవచ్చును. ఇరవై ఒకటవ శతాబ్దం ఆరంభం నాటికి అమెరికా లో ఉన్న అన్ని పాఠశాలలో కంప్యూటర్లు ఉండాలని ఫెడరల్ ప్రభుత్వం కోరుకుంటున్నది.

## టెలివిజన్ ద్వారా తెలుగు

భారతదేశంలో ఇన్‌టెల్సాట్ ఉపగ్రహం సాయంతో రోజూ ఉదయం పదిగంటల నుండి పదకొండు గంటల వరకు టెలివిజన్ ద్వారా తెలుగులో విజ్ఞానశాస్త్ర, సాంఘిక శాస్త్ర పాఠాలను ప్రసారం చేస్తున్నారు. దీన్ని టెలీస్కూల్ ప్రోగ్రాము అన్నారు.

## సినిమాలు, వీడియోలు, కంప్యూటరు పాఠాలు

చలనచిత్రాల ప్రభావం మన నిత్య జీవితంపై ఎంత ఉందో మనం గమనించాం. చలన చిత్రాలను రెండవ ప్రపంచ యుద్ధసమయంలో ప్రచార సాధనాలుగా వాడారు. నేషనల్ నేషనల్ జేగ్రాఫిక్ సొసైటీవారు ప్రకృతి రహస్యాలను చలన చిత్రాలుగా రూపొందించారు. డిస్కవరీ ఛేనల్, పబ్లిక్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ వారు సాంకేతిక, విజ్ఞాన శాస్త్ర విషయాలను టెలివిజన్‌లో చూపిస్తున్నారు. మన జానపద గీతాలను, త్యాగరాయ కీర్తలను ఆడియో కేసెట్‌ల రూపంలో తెలుగు భాష బోధనా పరికరాలుగా వాడుకోవచ్చును. కూచిపూడి నాట్యం, భామా కలాపం వంటి రూపకాలను తెలుగు భాష బోధనాంశాలుగా పరిగణించవచ్చును. ఇప్పుడిప్పుడే ఔత్సా హికులు తెలుగు కంప్యూటరు పాఠాలను రూపొందిస్తున్నారు.

## సినిమాల ద్వారా పిల్లలకు పాఠాలు

సినీనటుడు, ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సినిమాల ద్వారా పిల్లలకు పాఠాలు చెప్పాలని భావించి, శ్రీబాపు రమణను టెలీఫిల్ములు తయారు చెయ్యమని ఆదేశించారు. శ్రీ బాపు రమణ తయారు చేసిన ఫిల్ములనే టెలిస్కూల్ ప్రోగ్రాముల ద్వారా ఆంధ్రదేశంలో ఉన్న పాఠశాల లకు ప్రసారం చేస్తున్నారు. ఆంధ్రదేశంలో ఉన్న పాఠశాలలకు అన్నిటికి ప్రభుత్వం టెలివిజన్ సెట్లను ఇచ్చింది. ఈ సినిమా పాఠాలు మార్కెట్‌లో లభ్యం కావు. మనం వీటిని ఉపయో గించుకోవాలి అని భావిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి.

తెలుగు భాషా బోధనకు అవసరమయ్యే అంశాలను అమెరికాలోనే సృష్టించుకోవచ్చును. తానా సభలకు గాని, ఆటా సభలకు గాని వచ్చి, ప్రదర్శనలు ఇచ్చిన ప్రముఖ కవుల, కళాకారుల సాయంతో ఆడియో, విడియో పాఠాలు రికార్డు చేసుకోవచ్చును.

## తెలుగు పీఠం (Endowed Chair for Telugu)

మనం తయారు చేసుకోదలచిన పుస్తకాలు, సినిమాలు, విడియో చిత్రాలు ఒక నిర్దుష్టమైన ప్రణాళికతో రూపొందించాలి అంటే తెలుగు పీఠం అవసరం. ఆ పీఠాన్ని ఏదైనా ఒక విశ్వ విద్యాలయ పరిధిలో ఉంచాలి. ఆ విశ్వవిద్యాలయం అమెరికాలో గాని లేదా ఆంధ్రప్రదేశ్‌లో గాని ఉండవచ్చును. అమెరికాలో తెలుగు పీఠ స్థాపనకు సుమారు మిలియన్ డాలర్లు ఖర్చు అవుతుంది. అమెరికాలో నివాసం ఉంటున్న

ఆంధ్రులం, మనం, తెలుగు భాషా పోషణకు పది లక్షల డాలర్లను పోగు చెయ్యగలమా? తానా, ఆటా సభల నిర్వహణకు లక్షల మీద లక్షల డాలర్లు ఖర్చు పెడుతున్నాం. తెలుగు దేశంలో వరదలు, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు, భూరి విరాళాలు ఇచ్చి అమెరికా ఆంధ్రులు సానుభూతి చూపించారు. అమెరికా ఆంధ్రుల ఆర్థిక బలం వెల్లడి అయింది. తుఫాను, వరదలలో కొట్టుకొని పోతున్న వరిచేలు, పశువుల కళేబరాలు, కూలిన ఇళ్లకు ఫొటోలు తీసి, ఎంత నష్టం వచ్చిందో అంచనా వేయవచ్చును. కాని సంసార సాగరంలో చిక్కుకున్న అమెరికా తెలుగువారు కాలప్రవాహంలో తెలుగు భాష కొట్టుకొని పోతున్నదని గ్రహించలేక పోతున్నారు. కాలంతో కొట్టుకొని పోతున్న తెలుగుభాషకు ఫొటో తీయగలమా?

## ఇదీ మనం చెయ్యవలసినది:

తెలుగును విదేశీ భాషగా గుర్తించాలి. అమెరికాలో తెలుగుభాషా బోధనకు తగినప్రణాళికను తయారు చేసుకోవాలి. పుస్తకాలను, కంప్యూటర్ ప్రోగ్రాములను, విడియో చిత్రాలను, సినీమాలను రూపొందించుకోవాలి. మిత్రులు డాక్టరు భావరాజ మూర్తిగారు సూచించినట్లు తానా వారు గాని, ఆటా వారు గాని ఈ కార్యక్రమాన్ని చేపట్టాలి. తెలుగు భాష విదేశీభాషగా నేర్పుటకు అవసరమగు ప్రణాళికను, బోధనాంశాలను తయారుచేయుటకు ఒక కమిటీని వేసి, వారికి ఈకార్య భారాన్ని అప్పచెప్పాలి. ఆకమిటీవారు హైదరాబాదులో ఉన్న ఇంటర్ నేషనల్ తెలుగు సెంటర్ వారి సహకారంతో ప్రణాలికను, పాఠ్యాంశాలను తయారు చేయవచ్చును. ఈ కార్యక్రమాన్ని పదికాలాల పాటు సమర్థవంతంగా నడపాలి అని మనం కోరుకుంటే తెలుగు భాషా పీఠం అవసరం. తెలుగు పీఠాన్ని ఏదైనా ఒక విశ్వవిద్యాలయంలో నెలకొల్పాలి. ఆ తెలుగు పీఠం ఆంధ్రదేశంలో ఉంటే ఖర్చు తక్కువ అవుతుంది కాబట్టి ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గాని, లేదా తెలుగు విశ్వవిద్యాలయంలో గాని, ఇంటర్నేషనల్ తెలుగు సెంటరులో గాని నెలకొల్పుకోవచ్చును. లేదా అమెరికాలో ప్రస్తుతం తెలుగు నేర్పుతున్న విశ్వవిద్యాలయాల్లో ఏదో ఒక విశ్వవిద్యాలయానికి మిలియన్ డాలర్లు ఎండోమెంటు ఫండ్ ఇచ్చి తెలుగు భాషా పీఠాన్ని స్థాపిస్తే, తెలుగు భాష మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చెందుతుంది. అప్పుడు " అమెరికాలో తెలుగు భాషకు భవిష్యత్తు ఉందా" అనే ప్రశ్న ఉత్పన్నము కాదు!

## ఉత్త'రాలు'

శ్రీ రఘునాథ్‌గారికి,
తెలుగు జ్యోతి తెలుగు కళాసమితివారి సారస్వత పత్రికలన్నీ అందుతూనే ఉన్నాయి. 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రపంచంలోని ప్రతి తెలుగువారికి ఆదర్శవంతమైన సంస్థగా నిలిచిన తెలుగుకళాసమితికి ప్రప్రథమంగా ఒక మహిళ అధ్యక్షుపదవి స్వీకరించడం తెలుగు కళాసమితి సభ్యుల సంస్కారాన్ని తెలియజేస్తుంది. డా. శ్రీమతి జనని కృష్ణ గారికీ, ఉపాధ్యక్షులు డా. నర్రా రామ గారికి, కార్యదర్శి డా. కే. శ్రీనివాసరావుగారికి, కోశాధికారి పోతర్లంక రావు పి. గారికి, సభ్యులు డా. ఉపద్రష్ట సత్యం గారికి, శ్రీ కొల్లి మురళిగారికి, శ్రీ పోలేపలి ద్వారకనాథ్‌గారికి, శ్రీమతి అవటపల్లి సీతగారికి, డా.నందివాడ ప్రేమ్‌గారికి, శ్రీ దామా వెంకయ్యగారికి, డా. జొన్నాడ రామకృష్ణగారికి వంశీ ఆర్ట్స్ థియేటర్స్ తరఫున, వేగేశ్న పద్మావతి వికలాంగుల సేవాకేంద్రం తరఫున అభినందనలు తెలియజేస్తున్నాము.

ముఖ్యంగా తెలుగు కళా సమితి వంశీసంస్థకు, వేగేశ్న సంస్థకు ఎన్నో రకాలుగా చేయూతనిచ్చింది.

ఉత్తర అమెరికాదేశంలో ప్రతిష్ఠాకరమైన వర్త్ మాసపత్రికలో ప్రత్యేకంగా ఎన్నబడ్డ 250 ప్రణాళికాదారులలో శ్రీ కొల్లూరి రామ్‌గారు ఒకరు కావడం మన తెలుగుజాతికే గర్వకారణంగా భావిస్తున్నాము. వారికి మా అభినందనలు.

జనవరి మాసపత్రికలో 'అమెరికాలో నాకు స్ట్రోకు' అంటూ డా. పి.ఎస్. రావుగారు వ్రాసిన వ్యక్తిగతవ్యాసం మనసును కదిలించివేసింది. డా. పి.ఎస్.రావుగారికి స్ట్రోకు వచ్చిందని తెలిసి ఎంతో విచారించాము. మేము వికలాంగ కళాకారులతో అమెరికా వచ్చినప్పుడు డా. పి.ఎస్.రావుగారు చూపిన ఆదరణ మరువలేనిది. వారు వ్రాసిన వ్యాసం సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని మా అభిప్రాయం. వారికి కలిగిన అస్వస్థత త్వరలో స్వస్థతచేకూర్చగలదని, మరల తిరిగి డా. రావుగారు స్వస్థతపొందడం గురించి వ్యాసం వ్రాయగలరని ఆశిస్తున్నాము.

తెలుగుజ్యోతి మాసపత్రికలో అక్కడివారి అనుభవాలను ఎక్కువగా జోడించి మంచి, మంచి వ్యాసాలను, వ్యక్తులను పరిచయం చేయగలరని, భావితరాలకు, అమెరికా వెళ్ళిన భారతీయులు ఎంత కష్టపడి పైకి వచ్చిందీ, ఎట్లా అభివృద్ధిచెందిందీ వ్యక్తిగత పరిచయాలు, వ్యాసాల వల్ల ప్రస్ఫుటంగా తెలిసే అవకాశం కలగడమేగాకుండా ఒక మంచి సంకలనం రూపొందే అవకాశానికి తెలుగుజ్యోతి బాట వేస్తుందనీ, మీ సంపాదకీయంలో మరియు అసోషియేట్ ఎడిటర్ డా. భావరాజుగారి నేతృత్వంలో రూపుదిద్దుకోవాలని ఆశిస్తూ.....

**– వంశీ రామరాజు**, అధ్యక్షులు, వంశీ ఆర్ట్ థియేటర్స్ ఇంటర్నేషనల్
**– డా. తెన్నేటి సుధ**.. రచయిత్రి.
Hyderabad, AP

---

అనేక నమస్కారాలు.
ఇక్కడి పత్రికలకన్నా తెలుగుజ్యోతి చాలా బాగుంటున్నది. అశ్లీలం, అసహ్యం లేవు. మీరు అభినందనీయులు. అనుకోకుండా మా తమ్ముడు అమెరికావస్తున్న సందర్భంలో గబగబా వెతికి నా రచనలు కొన్ని పంపిస్తున్నాను. పనికివస్తే ప్రచురించమని మనవి.

మీరిచ్చిన ప్రోత్సాహానికి ఆదరణకి జన్మజన్మలకి ఋణపడివుంటాను. 1997 జనవరినుంచీ భయంకర కీళ్ళనెప్పుల్తో బాధపడుతున్నాను. అందుకే ఈ రచనలు ఫెయిర్ చెయ్యలేకపోయినా హఠాత్తుగా వెతకాల్సివచ్చింది. రాయటమంటే ప్రాణంగనుక ప్రస్తుతం అమృతవర్షిణి అనే చారిత్రకనవల రాస్తున్నాను. పదకొండువందల యేళ్ళనాటి కథ. ఆనందధారకి వచ్చినంతపేరు దీనికీ వస్తుందనుకొంటున్నాను. మీరు హైదరాబాదు వస్తే కలుస్తారుగా... వుంటాను.

–ఒగేటి ఇందిరాదేవి
Hyderabad, AP

## ప్రస్తుతం వస్తున్న

# సినిమాల్లో స్త్రీ పాత్రలు

– దంతాలపెల్లి ఉమాలక్ష్మి

కార్యేషు ధాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత, శయనేషు రంభ' అనే ఈ నాలుగు మాటలలోనే తన ఉనికిని, వ్యక్తిత్వాన్ని స్పష్టం చేసుకుంది స్త్రీ. తల్లిగా, చెల్లిగా, భార్యగా, బిడ్డగా బహువిధ పాత్రలను నిర్వర్తిస్తూ మగవాడి వెంట నీడగా అతని విజయపథానికి సోపానం అవుతుంది స్త్రీ. తనలాంటి మరొక జీవికి జన్మనిచ్చే అద్భుతమైన వరం స్త్రీకి మాత్రమే స్వంతం. ఆదిమ మానవుడి నుంచి పరిణామ క్రమంలో ఆధునిక మానవుడిగా మారిన ఈ మనిషి ఆలోచనా విధానం మాత్రం స్త్రీ పట్ల ఇంకా ఆటవికంగానే వుంది. 'ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారు' అన్న ఆర్యోక్తిని మన పూర్వులు ఎంత గౌరవించేవారో నేడు అంత అగౌరవపరుస్తున్నారు. ఇందుకు తిరుగులేని తార్కాణం మన ప్రస్తుత సినిమాలు. నేడు స్త్రీ అటు వాణిజ్య, విద్యా రంగాలలోను, ఇటు వృత్తి, ఉద్యోగ, రాజకీయ రంగాల్లోను బహుముఖ ప్రజ్ఞను కనబరుస్తుంది. ఇంతటి ప్రజ్ఞామూర్తిని మన చిత్రాల్లో చిత్రీకరిస్తున్న తీరు మాత్రం విచిత్రం అనిపిస్తుంది.

నేటి సినిమాల్లో స్త్రీని కేవలం ఆటబొమ్మగా, విలాసవస్తువుగానే చూపిస్తున్నారు. నాటి సినిమాలోని నాయికకు సౌందర్యం, ఆంగిక, వాచక నైపుణ్యం, నటనా సామర్థ్యం తప్పనిసరి లక్షణాలుగా వుండేవి. కాని నేడు కేవలం శారీరక సౌష్టవం, దానిని నిర్లజ్జగా ప్రదర్శించడానికి అంగీకారం కలిగివుండడమే నాయిక కావడానికి తిరుగులేని లక్షణంగా పరిగణించబడుతుంది. ప్రేమ, స్నేహం, త్యాగం, సహనం వీటన్నింటి కలబోతే స్త్రీ. ఇంతటి అపురూప వ్యక్తిని కేవలం శృంగారం అన్న ఒకేఒక్క కోణం నుంచి చూస్తూ, ఆమె సంపూర్ణ వ్యక్తిత్వాన్ని మరుగుపరుస్తున్నాయి ప్రస్తుత సినిమాలు. దానిలో భాగంగానే స్త్రీలను కేవలం పాటలకు, నృత్యం పేరుతో చేసే పిచ్చిగంతులకు, అంగాంగ ప్రదర్శనలకు పరిమితం చేస్తున్నారు. శృంగారం పేరుతో పచ్చి బూతును సినిమాల్లో గుప్పిస్తున్నారు. ఒడలు పులకరింపజేసి, మనసు పరవశింపచేసేది శృంగారం అయితే, జుగుప్సను, అసహ్యాన్ని కలిగించేదే బూతు. స్త్రీ పాత్రల చేత అర్ధనగ్న దుస్తులను ధరింపజేసి మన సంస్కృతీ, సాంప్రదాయాలను మంటగలుపుతున్నారు. మన భారతీయతకు చిహ్నామైన చీరకట్టు, బొట్టు వంటి సంప్రదాయాలకు నేటి సినీ స్త్రీ పాత్రలు క్రమక్రమంగా దూరమౌతున్నాయి. అసభ్యమైన, అశ్లీలమైన పదాల తో కూడిన ద్వంద్వార్థపు సంభాషణలతో, వెకిలి హాస్యంతో స్త్రీ పాత్రలను దిగజారుస్తున్నారు.

మన భారతీయ సమాజానికి ప్రపంచంలో ఒక సమున్నత స్థానం వుంది. అందుకు కారణం మన సంస్కృతీ, సంప్రదాయాలు స్త్రీకి యిచ్చే గౌరవమే. భారతీయ వనిత అంటేనే నిండైన చీరకట్టుతో, నుదుట మెరిసే బొట్టుతో, సౌశీల్యము, సౌకుమార్యము మూర్తీభవించిన ఒక రూపం ప్రపంచానికి సాక్షాత్కరిస్తుంది. ఈ అభిప్రాయాన్ని కూడా తలక్రిందులు చేసేట్టుగా విదేశాల్లో చిత్రించే పాటల సన్నివేశాల్లో నటించే నాయికల చేత అసహ్యకరమైన వస్త్రధారణ చేయించి, అసభ్యకరమైన భంగిమలను ప్రదర్శింపజేస్తూ విదేశీయులు కూడా సిగ్గుపడేట్టు చేస్తున్నారు. తద్వారా వారికి మనపై వున్న గౌరవం, వినమ్రభావం తగ్గిపోతున్నాయి.

నాడు స్త్రీ పాత్రలు నాయికగానైతేనేమి, ప్రతినాయికగా నైతేనేమి, మరే యితర పాత్రగా నైతేనేమి విలక్షణంగా, హుందాగా, పాత్రోచితంగా వుండేవి. కాని నేటి సినిమాల్లో కనిపించే స్త్రీ పాత్రలను తరతరాల మన సంస్కృతిని వెక్కిరించేట్టుగా చిత్రీకరిస్తున్నారు. ప్రస్తుత సినిమాల్లో మన సంప్రదాయానికి భిన్నంగా విపరీత పోకడలు పోతున్న 'అత్త' పాత్ర ఇందుకు చక్కటి నిదర్శనం. ఇంకొన్ని సినిమాల్లో స్త్రీ పాత్రలను తాము ఎన్ని కష్టాలు పడుతున్నా, భర్త ఎంత కఠినుడైనా, తమ 'భర్త పాదాలే సర్వపాపహరణం' అన్న రీతిలో చిత్రిస్తున్నారు. పైగా అలా చిత్రీకరించిన సినిమాలోని నాయిక పాత్ర సీత, సావిత్రి పాత్రలంతటి ఉదాత్తమైనది అని ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ధోరణి కూడా మన సంస్కృతికి చిహ్నం కాదు. మన సంస్కృతి ఎప్పుడూ స్త్రీని అణిగిమణిగి, భర్త పెట్టే బాధలను భరించమని చెప్పలేదు. 'సీత' ఆత్మాభిమానానికి ప్రతీక అయితే, 'సావిత్రి' సమయస్ఫూర్తికి దర్పణం.

నేటి సినిమాల్లో కనిపిస్తున్న మరొక విచిత్రధోరణి 'బహుభార్యాత్వ సమర్ధన'. ఇది కూడా కేవలం అశ్లీల దృశ్యాల నిడివి పెంచడంకోసం ఉపయోగించే చిట్కాయే. ఏవో కొన్ని సినిమాల్లో స్త్రీ పాత్రను విప్లవాత్మకంగా, వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం కలిగినదిగా చూపించినా, ముగింపులో ఆ పాత్ర నాయక పాత్రకు దాసోహం అయ్యేట్టు చిత్రీకరిస్తున్నారు. సినిమా ప్రచారం కోసం ఉపయోగించే వాల్‌పోస్టర్లలో సైతం స్త్రీని అశ్లీలంగా చూపిస్తున్నారు. కథానాయికా ప్రాధాన్యత కల్గిన సినిమాల చిత్రీకరణ నానాటికీ తగ్గిపోతుంది.

మరికొన్ని చిత్రాల్లో ఉద్యోగినుల పాత్రలతో అసభ్యంగా ప్రవర్తింపజేసి సమాజంలో ఉద్యోగినులపై చులకన భావం ఏర్పడేట్టు చేస్తున్నారు. కాలేజీ అమ్మాయిలను కేవలం ప్రేమపక్షులుగా చిత్రీకరిస్తున్నారు. ఇలాంటి సినిమాలు చూసి, తమ కూతుళ్ళను చదువు మాన్పించి వివాహం చేసిన వారెందరో ఇందుకు తార్కాణం.

'గంజాయి వనంలో తులసి మొక్కల్లా' అప్పుడప్పుడూ కొన్ని స్త్రీ ప్రాధాన్యత కలిగిన చిత్రాలు కూడా వస్తున్నాయి. పూర్వంలో కాకుండా ఇప్పుడు స్త్రీ పాత్రలను విద్యాధికురాలిగా, సంఘ వ్యతిరేక శక్తులను ధైర్యంగా ఎదుర్కొనే పోలీసాఫీసరుగా, ఆధునిక భావాలు కలిగి, మూఢనమ్మకాలను వ్యతిరేకించే యువతిగా చిత్రీకరిస్తున్నారు. స్త్రీ సమస్యలకు దర్పణం పడుతూ నిర్మించే సందేశాత్మక చిత్రాల సంఖ్య కూడా పెరిగింది. కాని యిటువంటి చిత్రాల సంఖ్య 'సూర్యుని ముందు దివిటీల్లా' అత్యల్పం. మంచి అతినెమ్మదిగా వ్యాప్తిచెందితే, చెడు నిమిషాల్లో ప్రపంచాన్ని చుట్టివస్తుంది.

అందుకే సినిమాల్లోంచి చెడుని గ్రహించినంత సులభంగా మంచిని మనం గ్రహించలేము. కాబట్టి మొదట స్త్రీని కించపరిచే విధంగా చిత్రించే చిత్రాలకు మనుగడ లేకుండా చేయాలి.

ఇటువంటి దురదృష్టకరమైన పరిణామాలన్నింటికి – ముగింపునివ్వాలంటే ముందు ప్రేక్షకుల్లో మార్పు రావాలి.

సెన్సారు బోర్డులోని స్త్రీల సంఖ్యను పెంచి, వారి నియమ, నిబంధనలను కఠినతరం చేయాలి. ఎవరి ఒత్తిడికి వారు లొంగకుండా స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించాలి. దర్శకులు, నిర్మాతలు, నటీనటులు స్త్రీని అగౌరవపరిచే చిత్రాలను నిర్మించకూడదు, టించకూడదు. అదేవిధంగా సినీ రచయితలు తాము రాసే సంభాషణలు, పాటలు అశ్లీలంగా వుండకుండా జాగ్రత్తపడాలి. మహిళా సంఘాలు ఇందుకు శాయశక్తులా కృషిచేయాలి. విదేశాల్లో స్త్రీని కించపరుస్తూ, మన సంస్కృతిని అవమానిస్తున్నట్టు చిత్రీకరించిన వారికి భారీ జరిమానాలు విధించాలి.

కత్తితో కుత్తుకలు కోయవచ్చు. కూరగాయలు తరగవచ్చు. అదేవిధంగా సినిమాల ద్వారా స్త్రీపై గౌరవాన్ని పెంచవచ్చు, త్రుంచవచ్చు. సినిమా అందరికీ అందుబాటులో వుండే అతి సులభతరమైన ప్రచార మాధ్యమం. దాని ప్రభావం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తప్పకుండా సమాజంపై పడుతుంది. అందుకే 'కలకంఠి కంట నీరొలకకుండా', 'అమ్మ' అనే పదానికి సార్థకత చేకూరుస్తూ సినీ చిత్రీకరణ జరిగినప్పుడే నైతిక విలువల – పురోగమనం, తద్వారా యువతలో సామాజిక చైతన్యం వెల్లివిరుస్తుంది.

●

ఆంధ్రజ్యోతి తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) రాజాలక్ష్మి ఫౌండేషన్ (మద్రాస్), 'కథలు, వ్యాసాల' పోటీలో 'సినిమాల్లో స్త్రీ పాత్రలు' అనే అంశంపై ఎంపికై 500/– రూపాయలు పొందిన ఉత్తమ వ్యాసం.

●

# పడతి– పలుకుల జెలి

(మానిని)

తమ్మిని యుండెడి తామరసాక్షిని తల్లిగ నెంచుచు ధారుణిలో
బొమ్మగ నేనిట బొట్టును పెట్టుచు పూజల చేయగ పూవులతో
అమ్మగ నామెయు ఆశిసు లీయగ అల్లుదు పద్యము ఆటలుగా
కమ్మగ యీధర కైతల నన్నియు గానము చేయుచు కచ్ఛపిలా

ఇమ్మని కోరగ యిమ్ముగ పద్యము యీమది వెల్గుచు యెల్లపుడున్
తమ్మినిజేయుచు తల్లికి యీయగ ధాత్రిని నామది ధన్యముగా
చిమ్ముచు కాంతులు చేడియ యిచ్చును చిన్నగ నవ్వుచు చిత్తములో
కొమ్మకు పద్యము కొల్లలుగానిట కూతురిపైనను కూరిమితో.

(కవిరాజవిరాజితము)

నమసము లీయగ నమ్రత తోడను నాతికి యచ్చట నాకములో
కమలము నుండెడి కల్కిని జేరితి కైతల పట్టుక కానుకగా
అమరులు అందరు అచ్చెరువొందగ అమ్మయు జూపగ ఆదరమున్
మనసున పొంగెను మాటలకందని మాధురి యేదియొ మానినికిన్.

తమకము గొల్పుచు తామర నవ్వగ తమ్మినిజేరుచు తాపముతో
భ్రమలను జెందిన భ్రామరి వోలెను భారతి మోమున భాసురమై
అమరగ అల్కలు అన్నియునచ్చట అంబుజనేత్రికి అందముగా
సుమమును బోలిన సుందరి మోమును చూడగ సాగితి చోద్యముగా.

– సుప్రభ

**Morristown, NJ**

## Spring!!



Such a nice ring!
Word full of zing!
So-----inspiring
for a poet aspiring

Heart starts singing
Bells keep ringing
I feel like flying!

Would I be lacking
for words of rhyming?
Just kidding!

Such a beautiful morning!
Sun coming up smiling
Sky above laughing
clouds of white floating
Rays of light filtering
All the while shining
No need for perspiring
for words of rhyming!

Cool breeze touching
Coo-coo birds singing
colors seven showing
grass green growing

Trees tall waving
Flowers small blooming
Geese start wandering
Clouds roll thundering

Nature calling
Waters falling
Brooks running
Rivers gurgling

Thoughts going
World glowing
Words flowing

Body tingling
with a nice feeling---

What else we need
for a poet aspiring
to be full of inspiring
and write a few
Words of rhyming
and a poem on Spring!

-Suprabha-





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

Answers to 20 questions of the month - April 1998

1. Forty, 2. Ten, 3. Triambuck, Maharashtra, near nasik, 4. Basara Village, Nizamabad, 5. 1500 Km, 6. Mahabaleswarm, Maharashtra, 7. 1200 Km, 8. Maharashtra, Karnataka and Andhra Pradesh, 9. Alampura in Mahaboobnagar Dt., 10. To give water to Madras City, 11. On the Krishna River, 12. It is by Krishna River, 13. Chikmagalur, Karnatka, it joins at Alampura, 14. On teh banks fo Tungabhadra River, during 14th and 15th centuries, 15. Nandi Hills, Karnataka, it joins at Anantapur, 16. At OOtuluru in Nellore, 17. Riverlets of the Penna River, 18. In Jeypore, Orissa, it is 224 Km, 19. At Patapatnam, 20. At Rayagad and joins in Srikakulam.


# MEL'S AUTO REPAIR

**(NORIN GAS STATION)**

*Affordable Prices, Quality Work & Guaranteed*

157 English Town Road, Old Bridge, NJ

**723-0095**

ASK FOR ANJAN OR JOHN

- Fuel Injection, diagnostics, head gaskets & motor work
- Tires - Pirelli, Cooper, General at wholesale prices
- Preventive maintenance on all vehicles foreign and domestic. 15K, 30K, 60K, at discount prices

**20% OFF**
Timing Belts Or Muffler/Exhaust Installation Or Shocks/Struts Installation
20% Off Discount Cannot Be Used In Conjunction With Other Services Shown
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

***OIL CHANGE FILTER & LUBE**
Up To 5 Qts. 10W30 Oil
Only $12.95*
*On Most Cars
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BRAKE SPECIAL FOR LIMITED TIME**
Two Wheel Disc/Drum Brakes*
$45.00*
Install new pads or shoes, inspect calipers and master cylinder, check lines, hoses, resurface drums or rotors. Warrantied up to two years or 24,000 miles. *Semi metallic pads extra, hub type rotors and rear disc extra.
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BASIC TUNE-UP**
Only 4 Cyl. $29.95
6 & 8 Cyl Slightly Higher
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

0297/0198

WE ACCEPT VISA/MC,AMEX,DISCOVER.

QUALITY WORK,AFFORDABLE PRICES &WARRANTY



Tel:(212) 888-3900

Fax: (212) 888-4783

# SVR SECURITIES, INC.

**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**Vaikunta Murty Gulivindala**
***President***

**(800) 469-5592**

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVR

SVR

*Investment Choices*

***STOCKS & BONDS**
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

***Accounts Insured up to $50 million***

***Clearing Agent***
***Pershing/DLJ Secutities***

***Traders and Broker Inquiries welcome!***

1296/1197

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*

**Sekhar Vemparala MBA, CFP**
**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**
**(800) 437-8526**

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

0198/1298